జగనన్న గృహ నిర్మాణ యజ్ఞం
30.75 లక్షల ఇళ్ల పట్టాలు ఉచితంగా అందజేత..
21.76 లక్షల ఇళ్ల నిర్మాణం..
7.43 లక్షల ఇళ్ల నిర్మాణం ఇప్పటికే పూర్తి చేసి..
..పేద అక్కచెల్లెమ్మలకు అందజేత
వివిధ దశల్లో శరవేగంగా జరుగుతున్న మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



జగనన్న గృహ నిర్మాణ యజ్ఞం
నేడు కాకినాడ జిల్లా సామర్లకోటలో పేద అక్కచెల్లెమ్మలకు లాంఛనంగా ఇళ్లను అందించనున్న
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 253, పేజీలు : 12 వెల : 6.50


రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలెవరూ ఉండకూడదన్న లక్ష్యంతో.. అక్కచెల్లెమ్మల సొంతింటి కలను నిజం చేస్తూ..

దేశంలో ఎక్కడా లేని విధంగా పేద అక్కచెల్లెమ్మలకు ఇప్పటికే ఏకంగా 30.75 లక్షల ఉచిత ఇళ్ల పట్టాల పంపిణీ..

"నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు" క్రింద శరవేగంగా 21.76 లక్షల ఇళ్ల నిర్మాణం..

# జగనన్న గృహ నిర్మాణ యజ్ఞం

**30.75 లక్షల** ఇళ్ల పట్టాలు ఉచితంగా అందజేత..

**21.76 లక్షల** ఇళ్ల నిర్మాణం..

**7.43 లక్షల** ఇళ్ల నిర్మాణం ఇప్పటికే పూర్తి చేసి..

..పేద అక్కచెల్లెమ్మలకు అందజేత

వివిధ దశల్లో శరవేగంగా జరుగుతున్న మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు

నేడు కాకినాడ జిల్లా సామర్లకోటలో పేద అక్కచెల్లెమ్మలకు లాంఛనంగా ఇళ్లను అందించనున్న
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..








వైఎస్సార్ జగనన్న కాలనీ : ఐటీఐ కాలనీ, బొబ్బిలి మున్సిపాలిటీ, విజయనగరం జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : సామర్లకోట, కాకినాడ జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : సజ్జలదిన్నె, తాడిపత్రి మండలం, అనంతపురం జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : సామర్లకోట, కాకినాడ జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : పెదతాడేపల్లి, తాడేపల్లిగూడెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : చింతలమడుగుపల్లె, వేంపల్లె మండలం, వైఎస్సార్ జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : పరవాడ-1, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : నందికొట్కూరు, నందికొట్కూరు మండలం, నంద్యాల జిల్లా

శ్రీ. జోగి రమేష్, గృహ నిర్మాణ శాఖామాత్యులు

**జగనన్న ప్రభుత్వం కడుతున్నవి ఇళ్లు కావు.. అవి ఊళ్లు**

శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 5 లక్షల మంది పేద అక్కచెల్లెమ్మల గృహ ప్రవేశ మహోత్సవ కార్యక్రమాన్ని 12 అక్టోబర్ 2023న ఉదయం 9.30 గం॥లకు కాకినాడ జిల్లా సామర్లకోటలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్‌లో వీక్షించవచ్చు..


మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి


జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# జగనన్న గృహ నిర్మాణ యజ్ఞం



**1**

పేద అక్కచెల్లెమ్మల సొంతింటి కలను నెరవేరుస్తూ రాష్ట్రవ్యాప్తంగా 17,005 వైఎస్సార్-జగనన్న కాలనీ లేఅవుట్లను అభివృద్ధి చేసి, 71,811 ఎకరాల విస్తీర్ణంలో 30.75 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ..
ఒక్కో ప్లాట్ విలువ ప్రాంతాన్ని బట్టి రూ. 2.5 లక్షల నుంచి రూ.15 లక్షల దాకా పలుకుతున్న నేపథ్యంలో ఆ కనీస విలువ రూ. 2.5 లక్షల చొప్పున లెక్కించినా ఇళ్ల పట్టాల విలువ రూ. 76,000 కోట్ల పైమాటే..
"నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు"లో భాగంగా 21.76 లక్షల మందికి ఇళ్లు కట్టడానికి ఒక్కో ఇంటికి రూ. 2.70 లక్షల చొప్పున చేస్తున్న ఖర్చు రూ. 56,700 కోట్లు..

**2**

ఇంటి స్థలం విలువ ప్రాంతాన్ని బట్టి రూ. 2.50 లక్షల నుండి రూ.15లక్షల వరకు ఉంటున్న నేపథ్యంలో ఆ ఇంటి స్థలాన్ని ఉచితంగా ఇవ్వడమే కాకుండా యూనిట్ కు రూ.1.80 లక్షల చొప్పున ఇంటి నిర్మాణానికి అందిస్తూ.. మరోవైపు పావలా వడ్డీకి రూ. 35 వేలు చొప్పున బ్యాంకు రుణం..
దీంతో పాటు ఉచితంగా ఇసుక ఇవ్వడం ద్వారా రూ.15 వేలు, సిమెంట్, స్టీల్, మెటల్ ఫ్రేమ్స్, ఇంకా ఇతర నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరకే అందించడంతో ఇంకో రూ. 40 వేల మేర లబ్ధి..
మొత్తం రూ. 2.70 లక్షలతో ఒక్కో ఇంటి నిర్మాణం..

**3**


వైఎస్సార్-జగనన్న కాలనీ లేఅవుట్లలో రూ. 32,909 కోట్ల వ్యయంతో నీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్, సీసీ రోడ్లు తదితర మౌలిక వసతులు కల్పించడంతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హెల్త్ సెంటర్లు వంటి సామాజిక మౌలిక వసతులను కూడా ఏర్పాటు చేసి మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

**4**

అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా అక్కచెల్లెమ్మల పేరు మీద ఇళ్ల పట్టాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్లు.. తద్వారా ప్రతి పేద అక్కచెల్లెమ్మకు కనీసం రూ. 5 లక్షల నుండి రూ. 20 లక్షల వరకు లబ్ధి..
రాష్ట్రవ్యాప్తంగా పేద అక్కచెల్లెమ్మల చేతుల్లో రూ. 2 లక్షల కోట్ల నుండి రూ. 3 లక్షల కోట్ల సంపద..

**5**

కేవలం1 రూపాయికే సర్వ హక్కులతో లబ్ధిదారులకు 300 చ॥ అ॥ల టిడ్కో ఇళ్లు అందజేత..
రాష్ట్రవ్యాప్తంగా 2.62 లక్షల టిడ్కో లబ్ధిదారులకు సబ్సిడీ రూపంలో రూ. 11,672 కోట్లు, ఉచిత రిజిస్ట్రేషన్ల రూపంలో రూ.1,200 కోట్లు, మౌలిక వసతులకు మరో రూ.3,247 కోట్లు, 365 చ॥ అ॥ల, 430 చ॥ అ॥ల ఇళ్లకు ముందస్తు వాటా చెల్లింపులో 50 శాతం రాయితీగా రూ. 482 కోట్లు కలిపి మొత్తంగా రూ.16,601 కోట్ల మేర లబ్ధి అందిస్తున్న జగనన్నప్రభుత్వం..




ఇళ్లు, ఇళ్ల పట్టాలకు సంబంధించి సమాచారం, ఫిర్యాదుల కొరకు
**జగనన్నకు చెబుదాం 1902**
టోల్ ఫ్రీ నంబర్

## గత ప్రభుత్వంలో అలా..

- ఇళ్లు లేని నిరుపేదలు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ పట్టాలు ఇవ్వాలన్న ధ్యాసే లేదు.. ఒక్క సెంటు పట్టా కూడా ఇచ్చిన దాఖలాలు లేవు..
- గతంలో టిడ్కో ఇళ్లపేరుతో లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేసినా ఇళ్లు కట్టించని వైనం.. టిడ్కో ఇళ్లు ప్రతిపాదించిన ప్రాంతాల్లో మంచి నీటి సదుపాయం, రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజి లాంటి మౌలిక వసతులకు కనీసం పైసా కూడా కేటాయించని దుస్థితి..
- ఎన్నికలకు 6 నెలల ముందు కంటి తుడుపుగా నామమాత్రంగా ఇళ్ల మంజూరు..
- ఇచ్చిన ఇళ్లు అరకొర.. గ్రామానికి ఇంతమందికే లబ్ధి అనే కోటాలు, కోతలు.. ఇళ్ల కోసం ఆత్మాభిమానాన్ని చంపుకుని జన్మభూమి కమిటీల ముందు లంచాలు ఇచ్చి మోకరిల్లాల్సిన దీనస్థితి..

## జగనన్న ప్రభుత్వంలో ఇలా..

- అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 17,005 లేఅవుట్లలో వైఎస్సార్- జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి అర్హులైన పేద అక్కచెల్లెమ్మలకు ఏకంగా 30.75 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ..
- రాష్ట్ర వ్యాప్తంగా 2.62 లక్షల మందికి టిడ్కో ఇళ్లను కట్టించి, మౌలిక వసతులు కల్పించి, రిజిస్ట్రేషన్లు సైతం ఉచితంగా చేసి లబ్ధిదారులకు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..
- కోవిడ్-19, వ్యతిరేకులు కోర్టుల్లో వేసిన కేసులు వంటి అడ్డంకులను సైతం అధిగమించి 2020 డిసెంబర్ నుండి ఇప్పటివరకు 30.75 లక్షల మందికి ఇళ్ల పట్టాలు, 21.76 లక్షల ఇళ్లు మంజూరు చేసిన జగనన్న ప్రభుత్వం..
- అవినీతికి, వివక్షకు తావులేకుండా గ్రామ/వార్డు సచివాలయాల్లో అర్హుల జాబితాలు ప్రదర్శించి మరీ, అత్యంత పారదర్శకంగా అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్ల కేటాయింపు.. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం కూడా కల్పించి ఇంటి స్థలాలు అందజేత..

శ్రీ. జోగి రమేష్, గృహ నిర్మాణ శాఖామాత్యులు | **జగనన్న ప్రభుత్వం కడుతున్నవి ఇళ్లు కావు.. అవి ఊళ్లు** | శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 5 లక్షల మంది పేద అక్కచెల్లెమ్మల గృహ ప్రవేశ మహోత్సవ కార్యక్రమాన్ని 12 అక్టోబర్ 2023న ఉదయం 9.30 గం॥లకు కాకినాడ జిల్లా సామర్లకోటలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 253, పేజీలు : 12 వెల : 6.50

రాజస్థాన్ ఎన్నికల తేదీని మార్చిన ఇసి
వ్యవసాయ పరిశోధన సంస్థకు స్వామినాథన్ పేరు 5లో

# 15కు 'ఇ-క్రాపింగ్' పూర్తి



### ● అవినీతి రహితంగా ధాన్యం కొనుగోళ్లు ● 422 మందికి కిసాన్ డ్రోన్‌లపై శిక్షణ ● 40% రాయితీపై శనగ విత్తనాలు ● రైతుకు అండగా ఉంటాం: సిఎం జగన్

**విజయవాడ.అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయం రంగం ద్వారా రైతు అత్యాధిక లాభాలను సాధించే దిశలో ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చిందన్నారు.వరిని ప్రోత్సహిస్తునే ప్రత్యామ్నయం పంటల విస్తృతిని పెంచుతుందన్నారు.పంటలన్నింటికి గిట్టుబాటు ధరలను కలిగించే రీతిలోచర్యలు తీసుకుంటుందన్నారు. అత్యధిక ఉత్పత్తులు సాధన లక్ష్యంగా నూతన యాజమాన్య పద్దతులు అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ధాన్యంకు మద్దతు ధరతో పాటు.జీఎల్టీ రూపంలో రూ.250పైన అదనంగా లభించేలా చర్యలు తీసుకున్నామన్నారు.రాష్ట్రంలో జూన్ నుంచి సెప్టెంబరు వరకు సాధారణ వర్షపాతం నమోదైంది.వ్యవసాయ అవసరాలకు తగినవర్షపాతం లేనందున ముందస్తు రబీకి సిద్దమవుతున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.పౌరసరఫరాల వ్యవస్థలోను విప్లవాత్మక మార్పులు అందిస్తున్నామన్నారు. రేషన్ సరఫరా విషయంలో రాజీలేని చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేసారు. వ్యవసాయ, పౌరసంబంధాల శాఖలపై తన వ్యక్తిగత కార్యాలయంలో బుధవారం సిఎం జగన్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో ధాన్యానికి సంబంధించి ఎలాంటి అవినీతికి లేకుండా ధాన్యానికి మద్దతు లభించే విధంగా చర్యలుతీసుకుంటున్నామన్నారు. అధికారుల నివేదికలను అనుసరించి ఈ నెల 15 నాటికి ఇ-క్రాపింగ్ పూర్తవుతుందని తెలిపారు.ఇప్పటికే 85శాతం పూర్తయిందని వివరించారు.

ఈ ఏడాది రైతు భరోసా రెండవ విడుత నిధుల పంపిణీ సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రేషన్‌గా ఫోర్టిఫైడ్ బియ్యంను అందిస్తామన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యంలో ఐరన్,ఫోలిక్‌యాసిడ్,బి12 ఉంటాయని తెలిపారు. వీటివలన ఐరన్ రక్తహీనతను నిరోధిస్తుందని వివరించారు. ఫోలిక్‌యాసిడ్ రక్తం ఏర్పడటానికి సహాయపడుతుందన్నారు.బి12 విటమిన్‌తో నాడీ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుందని వివరించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ సాధారణ బియ్యంలో 1:100 నిష్పత్తిలో కలపటం వలన పోషిక బియ్యం తయారవుతుందన్నారు. ఈ బియ్యం గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యం చేకూర్చటానికి ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

పైలెట్ ప్రాజెక్ట్‌గా ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పంపిణీ చేస్తుండగా ఇకపై రాష్ట్రవ్యాప్తంగా పీడీఎస్, ఎండీఎం, ఐసీడీఎస్ ద్వారా అందించనున్నట్లు చెప్పారు. దేశంలో ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రాల్లో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. ఐసీడీఎస్ ద్వారా ≫7



## హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జిలు

### సిఫారసు చేసిన సుప్రీంకోర్టు కొలీజియం

**విజయవాడ,అక్టోబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి హైకోర్టుకు కొత్తగా నలుగురు నూతన న్యాయమూర్తులను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలిజియం సిఫార్సు చేసింది.ఈ నలుగురు సీనియర్ న్యాయవాదులు కోలిజిమ్ సిఫార్సులకు కేంద్రన్యాయశాఖ, రాష్ట్రపతి ఆమోదం లభిస్తే, నూతన న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరిస్తారు.

హరినాథ్ నూనేపల్లి, కిరణ్మయి మండవ,సుమతి జగదం,న్యాయపతి విజయన్‌లు హైకోర్టు నూతన న్యాయమూర్తులు కానున్నారు. ఎపి హైకోర్టులో 37 మంది న్యాయమూర్తుల నియామక అవకాశం ఉండగా, ఇప్పటికి 27మంది జడ్జీలు ఉన్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి 2023న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తన ఇద్దరు సహచర సీనియర్ న్యాయమూర్తుల కలిసి నలుగురు న్యాయవాదులను న్యాయమూర్తులుగా నియమించేందుకు ప్రతిపాదన చేసారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్,ముఖ్యమంత్రులుసైతం ఈ ప్రతిపాదనను అంగీకరించారు.దాంతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నలుగురు ప్రతిపాదిత సీనియర్ న్యాయవాదుల పేర్లను న్యాయమూర్తులు నియామకం చేసేందు సుప్రీం కోర్టుకు పంపించారు.

ఈ న్యాయవాదుల గురించి క్షుణంగా పరిశీలించిన తరువాతనే సుప్రీంకోర్టు కొలిజియం వారిని న్యాయమూర్తులుగా నియామకానికి సిఫార్సు చేసింది.

వీరితో పాటుగా మరో ఇద్దరు జ్యూడిషియల్ అధికారులు శైలేందర్ కౌర్,రవీంద్ర దూదేజాలను ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తులు పదోన్నతి పొందనున్నారు.



సిఐడి విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతున్న నారాలోకేష్

# లోకేష్‌కు 50 ప్రశ్నలు

### ఐఆర్ఆర్ కేసులో రెండోరోజు నిశిత విచారణ జరిపిన సిఐడి

### ఎ-14గా ఉన్న లోకేష్

### లింగమనేనితో గల సంబంధాలపై ఆరా

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మాజీ మంత్రి నారా లోకేష్ బుధవారం రెండవ రోజున సిఐడి విచారణకు నిర్వహించింది.రెండవ రోజు విచారణలోను సిఐడి నారాలోకేష్‌ను దాదాపు 50 వరకు కీలక ప్రశ్నలు వేసింది.వీటిలో దాదాపు అన్ని నిన్నటి విచారణలోని అంశాలే!,లోకేష్‌నేడు కుడా సిఐడితో తమ కుటుంబానికి ఇన్నర్ రింగ్‌రోడ్డు వ్యవహారంలో ఎటువంటి సంబంధంలేదని స్పష్టం చేసారు.లోకేష్ న్యాయవాది సమక్షంలో జరిగిన ఈ విచారణలో ఆయన సిఐడి అధికారులతో నిన్నటితో పోల్చుకుంటే కొంచెం తడబడుతూ మాట్లాడారంటున్నారు, సిఐడి ఆయన ఎదుట ఉంచిన డాక్యుమెంట్లుకు సంబంధించి ఎటువంటి సమాధానం చెప్పకుండా దాట వేసారంటున్నారు.నేటి ఉదయం 10 గంటల నుంచి మధ్యలో లంచ్‌బ్రేక్‌తో సాయంత్రం ఆరుగంటల వరకు లోకేష్ సిఐడి కార్యాలయంలో లోకేష్‌ను అధికారులు విచారించారు. ఐఆర్ఆర్ కేసులో లోకేష్ ≫7

# 2 పిటిషన్లపై మధ్యంతర ఆదేశం

### రెండు కేసుల్లో బెయిలు మంజూరు చేయకపోయినా వెంటనే అరెస్టు చేయొద్దన్న హైకోర్టు

### అంగళ్లు కేసులో నేటివరకు, ఐఆర్ఆర్‌లో 16 దాకా చంద్రబాబుకు ఊరట



**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబుకు ఎపి హైకోర్టులో బుధవారం తాత్కలికంగా ఊరట లభించింది.ఇన్నర్‌రింగ్ రోడ్డు,అంగుళ్ల కేసులో ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయకున్నా ఈ కేసుల్లో అరెస్ట్ చేయవద్దని తాత్కాలికంగా ఆదేశించింది.అంగుళ్ల కేసులో 12వ తేది గురువారం వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది.ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులోను 16వ తేది వరకు అంటే వచ్చే సోమవారం వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది.ఈ రెండు కేసుల్లో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను ఇచ్చింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు,అంగుళ్ల కేసుల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు, అంగుళ్ల కేసులో తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబునాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది.ఈ రెండు కేసుల్లోను చంద్రబాబును అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టును ఆయన తరపు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు.ఈ కేసుల్లో విచారణకు సహకరిస్తామని న్యాయస్థానానికి శ్రీనివాస్ తెలిపారు.ఈ కేసులో అరెస్ట్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకుంటే చంద్రబాబును రాజకీయ దురుద్దేశంతో సిఐడి అదుపులోకి తీసుకుని ఇబ్బంది పెట్టే అవకాశం ఉందని వాదించారు.తాము అన్ని విధాలు విచారణకు సహకరిస్తామని తెలిపారు.

ఈ విషయంపై సిఐడి, హోంశాఖతో మాట్లాడి తమకు చెప్పాలని హైకోర్టు అడ్వోకేట్ జనరల్‌ను కోరింది. విచారణను లంచ్‌బ్రేక్ తరువాతకు వాయిదా వేసింది.అనంతరం సిఐడి తరపున ఏజీ శ్రీరామ్ మాట్లాడుతూ ఎసిబి కోర్టులో పిటి వారెంట్ పెండింగ్‌లో ఉందని హైకోర్టుకు తెలిపారు.ఈ దశలో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని కోరారు.ఉభయ పక్షాల న్యాయవాదుల వాదనలు విన్న తరువాత అంగుళ్లల కేసులో గురువారం వరకు, ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో ఈ నెల 16వ తేది వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది.ఇదే సందర్భంలో విజయవాడలోని ఎసిబి కోర్టులో చంద్రబాబుపై ఇన్నర్‌రింగ్‌రోడ్డు,సైబర్‌స్కామ్ అంశాలపై పిటి వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి,హైకోర్టు ఆదేశాల మేరకు ఈ వారెంట్లుపై బుధవారం ఎటువంటి విచారణ చేపట్టలేదు.

### ఎసిబి కోర్టులో పిటి వారెంట్‌పై విచారణ నేటికి వాయిదా 7లో



## యువతకు వెలుగులిచ్చే 'మేరా యువ భారత్'

### కేంద్ర కేబినెట్ ఆమోదం: మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** యువత నైపుణ్యాభివృద్ధి, వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యంగా కొత్త కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మేరా యువ భారత్ పేరిట ఒక స్వయంప్రతిపత్తి కలిగిన వేదిక ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. యువత నైపుణ్యాభివృద్ధికి ఒక డిజిటల్ వేదికను తీసుకురావడమే మై భారత్ ప్రాథమిక లక్ష్యమని అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు.

యువత తమకు కావాల్సిన అవకాశాలను పొందడంతో పాటు సుసంపన్న భారత్ ఏర్పాటుకు ప్రభుత్వానికి, పౌరులకు మధ్య వారధులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ వేదిక ద్వారా 15,29 మధ్య వయసు ఉన్నవారికి ప్రయోజనం చేకూరుతుందని మంత్రి తెలిపారు. సర్దార్ ≫7




## స్కిల్ స్కామ్‌లో బాబే సూత్రధారి

### - సజ్జల రామకృష్ణా రెడ్డి

**విజయవాడ, అక్టోబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్‌లో సూత్రధారి చంద్రబాబేనని అన్ని సాక్ష్యాధారాలున్నాయని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.ఈ కేసులో తాను నిర్దోషినని చంద్రబాబు ధైర్యంగా చెప్పగలరా? అని ప్రశ్నించారు.ఆయన బుధవారం వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ స్కిల్ స్కామ్‌లో నేరం జరుగలేదని చంద్రబాబు నిరూపించగలరా?, రూ.300కోట్లుకు పైగా ప్రజా ధనాన్ని చంద్రబాబు దుర్వినియోగం చేసారు. ఊరు,పేరు లేకుండా అగ్రిమెంట్ తయారు చేసుకున్నారన్నారు. సిమెన్స్ సైతం మాకు సంబంధం లేదని చెప్పిందన్నారు. ఫేక్ ఇన్వాయిస్‌లతో నిధులు పక్కదారి పట్టించారు. నిందితుల్లో ఇద్దరు విదేశాలకు పారిపోయారన్నారు.ఈ స్కామ్‌లో చంద్రబాబు ఇప్పుడు తన పాత్ర లేదంటే ఏలా అన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసి నెల దాటింది.రెండు పక్షాల వాదనలు విన్న తరువాత స్కాం ఆధారాలు ఉన్నాయని కోర్టు నమ్మి రిమాండ్ చేసింది. చంద్రబాబును ప్రోటోకాల్ ప్రకారం అరెస్ట్ చేయలేదనే ఆయన లాయర్లు,ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారన్నారు. అంతే తప్ప నేరం జరుగలేదని ≫7

## ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఆరని యుద్ధజ్వాలలు



**జెరూసలేం, అక్టోబరు 11:** ఇజ్రాయెల్, హమాస్ ఉగ్రవాదుల మధ్య యుద్ధం ఐదో రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్ గాజాపై వైమానిక దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ ఇజ్రాయెల్‌లో తన సభ్యులను సమీకరిస్తోంది. భారీ సైనిక సామగ్రితో పాటు రిజర్వ్ దళాలకు చెందిన మరింత మంది సభ్యులను కూడా పిలిపించారు. ఇజ్రాయెల్, హమాస్ ఉగ్రవాదుల యుద్ధంతో మరణించిన వారి సంఖ్య మూడు వేలు దాటినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. గాజా సరిహద్దుల్లో ఉన్న దక్షిణ ఇజ్రాయెల్‌ను తిరిగిస్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. ఇజ్రాయెల్ రాత్రిపూట వైమానిక దాడులు గాజాలోని కిజాన్-అన్-నజ్జర్ పరిసరాల్లోని హమాస్ మిలిటరీ కమాండర్ మొహమ్మద్ దీఫ్ తండ్రి ఇంటిని లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ సైన్యం ఈ ప్రాంతం లోని అనేక ప్రాంతాలు, రహదారులపై నియంత్రణను చేపట్టింది. ఇజ్రాయెల్‌కు యునైటెడ్ స్టేట్స్ నుంచి 'ఆధునాతన' మందుగుండు సామగ్రితో మొదటి విమానం ఇజ్రాయెల్ నెవాటిమ్ వైమానిక స్థావరంలో దిగినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ధృవీకరించింది. యుఎస్ ప్రభుత్వం ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తామని ఇప్పటికే స్పష్టం చేసింది.

బైడెన్ హమాస్ దాడులను 'పూర్తి దుర్మార్గపు చర్య' అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నాడు. అవసరమైన అదనపు ఆస్తులను తరలించడానికి మేము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. గోలన్ హైట్స్ ప్రాంతంలో రాకెట్లు పేల్చిన తర్వాత ఇజ్రాయెల్ సైన్యం సిరియాలో షెల్లింగ్ దాడి కూడా ప్రారంభించింది. సిరియా భూభాగం నుంచి పాలస్తీనా వర్గం రాకెట్ దాడిచేసిందని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ పేర్కొంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇజ్రాయెల్, గాజాలో పౌర మరణాలలో 'విపత్తు పెరుగుదల' పట్ల ఆందోళన చెందుతున్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనియన్ల మధ్య యుద్ధానికి అమెరికానే కారణమని పుతిన్ ఆరోపించారు.

# అందీ అందని జీతాలు, పెన్షన్లు!

### ప్రభుత్వ ఉద్యోగులను పట్టించుకోసి జగన్ సర్కార్: అశోక్‌బాబు

**అమరావతి, అక్టోబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** నేటికీ 40శాతం మంది ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, 60శాతం మంది పింఛన్‌దారులకు పెన్షన్లు అందలేదని, సరైన సమాచారం ఇవ్వాలని ఆర్థికశాఖను వివరాలు కోరితే, ఎంతమందికి జీతాలు, పింఛన్లు ఇవ్వాల్సి ఉందోతెలియదని, ప్రతినెలా రూ.5,500 కోట్ల వరకు చెల్లిస్తున్నామని, ఈనెలలో 10వ తేదీ నాటికి రూ,2,500 కోట్లు చెల్లించినట్టు సదరుశాఖ స్పష్టం చేసిందని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు తెలిపారు.. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో పలు విషయాలను ప్రస్తావించారు.. ఆర్థికశాఖ చెబుతున్న వివరాలపై సిఎం ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. సిఎం స్థానంలో ఉండి తన అవసరాలు, కార్యక్రమాలకు నిధులకొరత లేకుండా చూసుకుంటున్న వ్యక్తి అదేవిధంగా నెలజీతంపై ఆధారపడి బతికే ఉద్యోగులు, వారి కుటుంబాలు మరీ ముఖ్యంగా పెన్షనర్ల గురించి ఎందుకు ఆలోచించటం లేదని ప్రశ్నించారు.. వలంటీర్లతో పాటు చిన్నా, చితకా ఉద్యోగులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, ఆర్టీసీ సిబ్బంది సహా ప్రభుత్వ ఉద్యోగులంతా కలిపి దాదాపు 13లక్షల పైచిలుకు ఉన్నారని తెలిపారు.. వారిలో నేటికీ (అక్టోబర్ 11) ఎంతమందికి జీతాలు, పింఛన్లు అందించారంటే ఆర్థికశాఖ నీళ్లు నములుతోందని అన్నారు. జీతాలు, పింఛన్లు ఇవ్వలేమని, ఈ ప్రభుత్వంగానీ, సిఎంగానీ, ఖరాకండీగా చెప్పరని, అలా అని నెలకాగానే ఠంచన్‌గా చెల్లించపులు జరిగేట్టు చూడరని అన్నారు.

**ఉద్యోగుల జీతాలు, వారి సమస్యలపై నోరుతెరవని మంత్రులు:**

మాజీ సిఎం చంద్రబాబు జైల్లో పడుతున్న ఇబ్బందులపై వెటకారంగా మాట్లాడుతున్న సిగ్గులేని మంత్రి తన ప్రభుత్వం 11వ తేదీవచ్చినా జీతాలు ఎందుకు ఇవ్వలేకపోయిందో మాత్రం సమాధానం చెప్పరన్నారు. ప్రతిపక్షనేత జైలులో ఉన్నారని, అది వెల్‌నెస్ సెంటర్.. మరోటికాదని, తాత్కాలిక ఆనందం పొందడంపై పెడుతున్న శ్రద్ధలో సగంకూడా, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారంపై మంత్రులు ఎందుకు నోరు విప్పరని ప్రశ్నించారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు మాతో లేవని గతంలో సకలశాఖా మంత్రిగా పిలవబడే ఒకాయన చెప్పుకొచ్చారని, మరో మంత్రేమో జీతాలు ఆలస్యంగాఇస్తారు.. దానివల్ల ఏమవుతుంది అని పెడధోరణితో మాట్లాడుతున్నారని అన్నారు. ఇలా ఉద్యోగుల్ని, పింఛన్‌దారులను ఇబ్బందులు పెట్టటం ఈ ప్రభుత్వానికి, మంత్రులకు అలవాటుగా మారిందనే చెప్పాలన్నారు. సిఎం ఒకవిషయం గుర్తుంచు ≫7

# ఓటుకు కోట్లు కేసు 'సుప్రీం'లో వాయిదా



**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటుకు కోట్లు కేసును సిబిఐకి అప్పగించాలని, ఎపి విపక్షనేత చంద్రబాబును నిందితునిగా చేర్చాలని కోరుతూ దాఖలైన పిటిషన్లుపై విచారణను భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) వాయిదా వేసింది. 2017లో తెలంగాణాలో ఎంఎల్‌సీ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా మద్దతుగా అప్పటి టిడిపి నేత రెవంత్ రెడ్డి ద్వారా చంద్రబాబు ఆంగ్లో ఇండియన్ ఎంఎల్‌ఎను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారనే అభియోగం ఉంది. ఈ కేసులో తమకు అనుకూల రీతిలో ఓటు వేస్తే రూ.కోట్లు ఇస్తామని ఆంగ్లో ఇండియన్ ఎంఎల్ఎ ఆరోపణ,ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్ అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ కేసును తెలంగాణా ఎసిబి నుంచి సిబిఐకి బదిలీ చేయాలని, చంద్రబాబును నిందితునిగా చేర్చాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అధికార పార్టీ ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి సుప్రీం కోర్టు ఆశ్రయించారు.

బుధవారం ఈ కేసు విచారణ సందర్భంలో చంద్రబాబు తరపున వాదించే కీలక న్యాయవాది సిద్దార్ధ లూథ్రా అందుబాటులో లేరని,మరో నాలుగువారాలు కేసును వాయిదా వేయాలని అభ్యర్ధనను ఆయన న్యాయవాది సుప్రీం కోర్టును కోరారు.ఇందుకు ఆళ్ల న్యాయవాది అభ్యంతరం తెలిపారు.కేసు త్వరగా విచారించి సిబిఐకి బదలాయించాలని, చంద్రబాబను నిందితునిగా చేర్చాలని వాదించారు.ఈ ≫7

రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.

- రూసో

# ప్రజాస్వామ్యాన్ని ప్రహసనంగా మార్చొద్దు

'రాజ్యం వీరభోజ్యం'అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని మన నేతలుమరిచిపోలేక అందుకు అనుసరిస్తున్న మార్గాలు, వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ప్రజాస్వామ్యమనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. కానీ ఆ ఎన్నికలను రానురాను ఖరీదైన వ్యాపారంగా మార్చి వేస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే సంపన్నులకు గుత్తసొత్తుగా మారిపోయింది. ఖర్చు రాబడి, తిరిగి ఖర్చు మళ్లీ రాబడి .. అన్నట్లుగా ఒక విషవలయంగా తయారైంది. ఇటు పార్టీలు ఎన్నికలపై చేస్తున్న ఖర్చు, చేస్తున్న ఆర్భాటం అన్నీ పరిశీలిస్తే ఆశ్చర్యమే కాదు ఆవేదన కలుగుతుంది. తెలంగాణతోపాటు ఐదు రాష్ట్రాల ఎన్నికలకు సోమవారం నగారా ప్రకటించడంతో అభ్యర్థులు అప్రమత్తమయ్యారు. తమ వ్యూహాలను అమలు చేసేందుకు కొందరు గత నెల రోజుల నుండే ప్రయత్నాలు ఆరంభించారు. సోమవారం నోటిఫికేషన్ ప్రకటించిన మధ్యాహ్నం నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీసులు తనిఖీలు ప్రారంభించారు. సోమవారం ఒక్కరోజే తనిఖీల్లో దాదాపు రెండు కోట్ల పదిలక్షల రూపాయల నగదు, పద్నాలుగు కిలోలకుపైగా బంగారం మూడువందల కిలోలకుపైగా వెండి పోలీసులకు పట్టుబడింది. మంగళ, బుధవారాల్లో కోట్లాదిరూపాయలు పట్టుబడింది. కొందరిని అదుపులోకి తీసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే కొందరు అభ్యర్థులు ఆయా నియోజకవర్గాలకు కోట్లాది రూపాయల ధనాన్ని రహస్య ప్రదేశాలకు చేర్చినట్లు చెబుతున్నారు. రాజకీయ నాయకులు పరస్పర ఆరోపణలు కూడా చేసుకుంటు న్నారు. ఈసారి ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డబ్బు పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల కమిషన్‌తోపాటు పోలీసు అధికారులు కూడా హెచ్చరిస్తున్నారు. ఈ హెచ్చరికల దృష్ట్యా ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాకముందే ఆయా ప్రదేశాలకు డబ్బు, మద్యం చేర్చే ఏర్పాటు చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏమిచేసి అయినా ఎన్నికల్లో విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా చాలామంది నేతలు ప్రవర్తిస్తుండడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. రాత్రికి రాత్రే పార్టీలు మారడానికి కూడా వెనుకాడడం లేదు. ఎవరితో ఎవరు చేయికలుపుతారో లోపాయికారీగా ఏర్పాట్లు ఏమిటో అంతుబట్టకుండాపోతున్నది. విజయలక్ష్మి హస్తగతం చేసుకోవడానికి కొందరురాజకీయ నేతలు అనుసరిస్తున్న అక్రమాలు, అడ్డదారులు రాజమార్గాలుగా రూపాంతరం చెందాయి. ఈ అవకాశంపోతే మళ్లీ వస్తుందో లేదో ఐదేళ్లవరకు ఎలా వేచి చూడాలి? పదవిలేకుండా జీవనం సాగించగలమా? అనే మీమాంసలో అదీఇదీ అని చూడడం లేదు. ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ప్రజలు ఏమనుకుంటారు? వారికి ఏమి చెప్పుకోవాలి? అనే విషయాలను పట్టించుకోవడం లేదు. ఎవరు ఏమనుకున్నా చీదరింపులు ఎదురైనా పదవుల ఆరాటంలో అవేమీ కన్పించడం లేదు. చట్టంలోని నిబంధనలు కూడా ఖాతరు చేస్తున్నట్లు కన్పించదు. చట్టమన్నా, అది అమలుచేసే అధికారులన్నా జంకుబొంకు లేకుండాపోతున్నది. పోలీసులు కోట్లాది రూపాయలు ఒకపక్క పట్టుకుంటున్నా మరొకపక్క తరలింపు కార్యక్రమం యధేచ్ఛగా జరుగుతు న్నది. పంపిణీ ఆరంభం కాకపోయినా ఓటర్లను ప్రభావితం చేసేందుకు చీరలు, ముక్కుపుడకలు లాంటివి పంపిణీ చేసేందుకు సిద్ధంచేసుకొన్నట్లు వార్తలు అందుతున్నాయి. ఇప్పటికే కొందరు అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల ఇవి పెద్దఎత్తున నిల్వలు చేసినట్లు సమాచారం. తెలంగాణ లోనేకాదు దేశవ్యాప్తంగా పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. ఇలా పట్టుబడుతున్నవి పంచుతున్నదాంట్లో ఐదుశాతం కూడా ఉండకపోవచ్చునని అంటున్నారు. అయితే ఈసారి ఎలక్షన్ కమిషన్ మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన విధానాలు, వ్యూహాలు, తనిఖీలపై రాష్ట్రపోలీసు డైరెక్టర్ జనరల్ కమిషనర్లు, జిల్లాపోలీసు సూపరిడెంటెంట్లు ఇతర అధికారులతో సమీక్షలు జరిపారు. ఇతర రాష్ట్రాల నుంచి ఇరవైవేలమందికి పైగా పోలీసుసిబ్బందిని రాష్ట్రానికి రప్పిస్తున్నట్లు చెబుతున్నారు. అంతర్‌రాష్ట్ర చెక్ పోస్టులతోపాటు అనేక ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. అంతేకాదు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో తనిఖీలసమయంలో లభించేనగదు, మద్యంతోపాటు ఇతర వస్తువుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు ఏర్పాటు చేశారు. శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలన్నట్లు ఈ మద్యం, డబ్బు పంపిణీ చేయకుండా ఎంత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినా ఏదోరకంగా డబ్బును ఓటర్లకు చేర్చేమార్గాలను అన్వేషించి లక్ష్యాన్ని సాధించగలుగుతున్నారు. ఇటీవల తెలంగాణలో మును గోడు అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో అందరు అభ్యర్థులు కలిసి దాదాపు ఐదువందలకోట్ల రూపాయలకుపైగా వెచ్చించినట్లు ప్రచారం జరిగింది. ఓటుకు ఐదు వేలకుపైగా లెక్క కట్టి ఇచ్చినట్లు కూడా చెప్పుకున్నారు. ఇంత విచ్చలవిడిగా ప్రజాస్వామ్యాన్ని అపహస్యంచేస్తూ డబ్బులు, మద్యం పంచడానికి కారణం చట్టంపట్లకానీ, అవి అమలుచేసే అధికారులపైన భయభక్తులు లేకపోవడమే. ఎన్నికల్లో ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని ఎన్నికల కమిషన్ ఎన్నిహెచ్చరికలు చేసినా ప్రయోజనం కన్పించడం లేదు. ఏదిఏమైనా రాజకీయాల్లో నైతిక విలువ పతనమైపోవడం ఆందోళనకలిగించేఅంశం. ఓటు వెలకట్టిఇచ్చే సంప్రదాయాన్ని పెంచిపోషించి పెద్దదిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని ప్రహసనంగా మార్చడం ఏమాత్రం ధర్మంకాదు.

> అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

> రచయితల సంఖ్య పెరిగే కొద్దీ పాఠకులు సోమరులుగా మారడం సహజం.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### టెక్నాలజీ విప్లవం

**ఊహకు** కూడా అందని మాయాజాలం ఈ టెక్నాలజీ ఘనత. రోజురోజుకు తనదైన విప్లవాత్మక పంథాలో కొనసాగుతున్న అసాధ్యాలనుసుసాధ్యంచేస్తున్నది ఈటెక్నాలజీ అనేది మాయల మరాఠి. అంతుచిక్కని మానవ మేధస్సు, చంద్ర మండలంపై కూడా అవసాలు ఏర్పాటుచేసుకునే దిశగా దూసుకుపోతున్నది. ఎన్నెన్నో విస్తుగొలిపే సరికొత్త ఆవిష్కరణలు, ఇక పసిపిల్లల మేధోశక్తి అయితే అబ్బుర పరిచేలా ఉంది. నేడు ప్రతిరంగంలో టెక్నాలజీ తనదైన పాత్రను పోషిస్తూ ఆచరణసాధ్యం కానీ అనేక సవాళ్లను విజయవంతంగా అధిగమిస్తూ, వాయువేగంతో దూసుకుపోతూ విజయానికి మరోప్రతిరూపంగా పర్యాయపదంగా నిలుస్తున్నది అనేది మాట సత్యదూరం కాదు. అంతేకాదు ఈ కంప్యూటర్ యుగంలో ఏపెద్ద, చిన్నసంస్థ అయినా ఆఘమేఘాల మధ్య విజయాన్ని అతి తక్కువ కాలంతో హస్తగతం చేసుకోవాలంటే మాత్రం టెక్నాలజీ అనే ఆయుధాన్ని వజ్రాన్ని ఓ సక్రమమైన పంథాలో ఉపయోగించుకుంటే మాత్రమే ఈ వజ్రాయుధం వంటి టెక్నాలజీ ఏ సంస్థను అయినా ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లగలదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### బకాయిలకు మోక్షం ఎప్పుడు?

**దాదాపు** సంవత్సర కాలంనుండి ఉపాధ్యాయులకు చెల్లించవలసిన సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చేటటువంటి 90 శాతం నగదు డిఏ మూడు విడతలుగా ఇచ్చే బకాయిలు, సంవత్సరకాలమైన ఇంకా మంజూరుకాలేదు. పిఆర్‌సి బకాయిలు కేవలం నాలుగు విడతలుగానే ఇచ్చారు. దాదాపు అవి కూడా పెండింగ్ ఉద్యోగుల కు ఇచ్చే మెడికల్ బిల్లులు, సరెండర్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. వీటి చెల్లింపులు ఎప్పుడు? అర్థంకాని పరిస్థితిఉంది. ట్రెజరరి అధికారులు కూడా సమాచారం ఇవ్వడం లేదు. ఆర్థికశాఖ నుండి క్లియరెన్స్ వచ్చినా కూడా బిల్లులు చెల్లించడం లేదు.

-వై. చంద్రకాంత్ గౌడ్, హైదరాబాద్

### మరమ్మతులు చేపట్టాలి

**అనేక** ప్రాంతాల్లో రహదారి విస్తరణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలన్న ప్రభుత్వం ఆదేశాలు బేఖాతరు అవుతున్నాయి. గతనాలుగేళ్లలో రాష్ట్రంలో కొన్నిరోడ్ల మాత్రమే మరమ్మతులు చేయగా ఇంకా దాదాపు రెండువేలకుపైగా రోడ్ల మరమ్మతులకు నోచుకోవడంలేదు. రోడ్లగుంతలు, గోతులతోవాహనాలు వెళ్లేందుకు తీవ్రఅసౌకర్యం ఏర్పడుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రమాద బీమా కల్పించాలి

**హైదరాబాద్** మహానగరంలో నిత్యం ఎంతో మంది పారిశుధ్య కార్మికులు తెల్లవారుజాము నుంచే రోడ్లను ఊడ్చిశుభ్రం చేస్తుంటారు. అలాగే చుట్టుపక్కల ప్రాంతంలో ప్రయాణికులు, జనావాసాలు ఉన్న ప్రదేశంలో ఉన్నటువంటి చెత్త, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను, వస్తువులను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నగర సుందరీకరణలో భాగంఅవుతున్నారు. ఇలా పారిశుధ్యం పనులు చేస్తున్న వారిలో అనేకమంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు ఇటీవలనిర్వహించిన ఓ పరిశోధనలోవెల్లడైంది. తమ ఆరోగ్యం, ప్రాణాలను పణంగా పెట్టి చెత్త, మురుగును ఎప్పటికప్పుడు తొలగిస్తూ మనందరికోసం కష్టపడుతున్నారు. వీరికి అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వం హెల్త్‌చెకప్ చేసి సరైన వైద్యం ఉచితంగా అందించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. పారిశుధ్య కార్మికుల, సేవలను గుర్తించి వీరికి ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి సదుపాయాలను కల్పించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### వీడని కులవివక్ష

బ్రిటిష్ వలస పాలన ముగిసినప్పుడు కులవివక్ష, మహిళల అణచివేత, మతపరమైన హింసతోసహా అన్ని రకాల దోపిడీ, అణచివేత నుండి విముక్తి పొందాలని భారతదేశ ప్రజలు ఆశించారు. కొత్త పాలకులు మనదేశ ప్రజల కన్నీళ్లు తుడుస్తామని హామీ ఇచ్చారు. స్వతంత్ర భారత రాజ్యం సమాజంలోని సభ్యులందరినీ మనుషులుగా, పౌరులుగా సమాన హక్కులతో పరిగణిస్తుందని ప్రజలు ఆశించారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా మణిపూర్, హర్యానాలలో ఇటీవల జరిగిన సంఘటనలు దేశంలోని భయంకరమైన పరిస్థితులకు నిదర్శనం. ప్రజలు తమ తమ కులం, జాతి, గిరిజన గుర్తింపు ఆధారంగా హింసాత్మక దాడులకు గురి అవుతున్నారు.

-కె.రామారావు, నల్గొండ జిల్లా

### ఉనికిని కోల్పోతున్న అడవులు

**మనదేశంలో** చాలా మంది ఆదివాసులు నివసిస్తూ ఉండటం వలన వారికి అడవులు జీవనాధారంగా ఉన్నాయి. అలాగే ఎన్నో వన్యప్రాణులు పక్షులకు ఆవాసయోగ్యంగా ఉన్నాయి. కానీ నేడు అభివృద్ధి పేరుతో బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, హైవేలు, రైలు మార్గాలు నిర్మించడం వలన మైనింగ్, చమురు, గ్యాస్ నిక్షేపాల కొరకు ఏకో టూరిజం అని చెప్పి అడవులను ధ్వంసం చేస్తున్నారు. అడవులుఉనికి కోల్పోడం వలన ఆదివాసులతోపాటు వన్యప్రాణుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా ఉంది.

-ఎ. వేణుమాధవ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# యువత భవిష్యత్‌ను కృంగదీస్తున్న ఆర్థిక విధానాలు!

*వ్యవసాయం,పరిశ్రమలు, సేవారంగాల్లో ఎక్కడ చూసినా నిరుద్యోగం, ఉపాధి కొరత విలయతాండవం చేస్తుంది. ఉన్నత చదువులు చదివిన వారికి వృత్తినైపుణ్యాలు కొరవడినాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో నూతన పెట్టుబడులు తిరోగమనంలో ఉన్నాయి. ముఖ్యంగా డీ మానిటైజేషన్ ప్రభావం నేటికీ 65శాతం జనాభా ఆధారపడిన వ్యవసాయరంగంలో పేలవమైన ఉత్పాదకతను చూపిస్తుంది. ధనికులు మాత్రం విదేశీ బాటపడుతున్నారు. తమకు ఉపాధి దొరకదని నిరాశానిస్పృహల్లో కృంగిపోయి యువత కనీసం పేపర్లలో వచ్చే ఉద్యోగ ప్రకటనలకు సైతం దరఖాస్తులు కూడా చేసుకోవడం లేదు.*

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

**నే**డు మనదేశంలో యువతను పట్టిపీడిస్తున్న రెండు ప్రధాన సమస్యల్లో ఒకటి నిరుద్యోగం, మరొకటి ఉపాధి అవకాశాలు లేకపోవడం. ఈ రెండు సమస్యలు మనిషి గౌరవంగా తలెత్తుకొని బతకడానికి కావాల్సిన కనీస అవసరాలు. ప్రపంచంలో నేడు ఏ దేశానికి లేనంత యువశక్తి భారతదేశానికి వరంగా ఉంది. వారిలో మెడిసిన్, ఇంజినీరింగ్, బిఇడి, యంఇడి, చేసిన వారు ఎంబిఎ, పిహెచ్‌డి, బిఫార్మసీ, యంఫార్మసీ మొదలైన డిగ్రీ, పీజీ, రీసెర్చ్ చేసిన అనేక లక్షలాది మంది ఉన్నత విద్యావంతులు నిరుద్యోగులుగా, ఉపాధి అవకాశలు లేక బాధపడుతున్నారు. 2023 జులై నాటికి కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2014, 2015లో 5.44 శాతం, 2016లో 5.42 శాతం, 2017లో 5.36 శాతం, 2018లో 5.33 శాతం, 2019లో 5.27 శాతం, 2020లో 8శాతం, 2021లో 5.98 శాతం, 2022లో 7.33 శాతం, 2023 జులై నాటికి 7.95 శాతానికి నిరుద్యోగిత రేటు పెరుగుతూపోతుంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం మొత్తంగా నేటికీ మనదేశంలో నిరుద్యోగితా రేటు 7.95శాతం ఉంది. పట్టణ ప్రాంతంలో 7.93 శాతం, గ్రామీణ ప్రాంతంలో 7.44 శాతం ఉంది. ఇలా అనేక మంది చదువుకున్న యువశక్తి ఒకవైపు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరక, వయసు మీదపడటంతో వివాహాలు చేసుకోవడం లేదు. పెళ్లి అయినవారు కుటుంబాలను పోషించలేక ఇంటా, బయటా చీదరింపులు, యక్షప్రశ్నలు, అవమానాలు ఎదుర్కోలేక నిరాశానిస్పృహాలతో బలవంతపు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వంలోని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలు, ఆర్‌బిఐ, ప్రైవేట్ పరిశోధనా సంస్థలు, అంతర్జాతీయ సంస్థల నివేదికలు ప్రకటించిన గణాంకాలు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. దేశ ఆర్థిక పురోగతికి వెన్నెముక ఉద్యోగ, ఉపాధి రంగాలే కీలకం. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డుస్థాయిలో దేశంలో నిరుద్యోగం 47ఏళ్ల గరిష్టానికి పడిపోయింది. 18-25 ఏళ్లలోపు పట్టభద్రుల్లో నిరుద్యోగిత గణాంకాలు చూస్తే ఏకంగా 42 శాతానికి చేరుకుంది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాల్లో ఎక్కడ చూసినా నిరుద్యోగం, ఉపాధి కొరత విలయతాండవం చేస్తుంది. ఉన్నత చదువులు చదివిన వారికి వృత్తినైపుణ్యాలు కొరవడినాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో నూతన పెట్టుబడులు తిరోగమనంలో ఉన్నాయి. ముఖ్యంగా డీ మానిటైజేషన్ ప్రభావం నేటికీ 65శాతం జనాభా ఆధారపడిన వ్యవసాయరంగంలో పేలవమైన ఉత్పాదకతను చూపిస్తుంది. ధనికులు మాత్రం విదేశీ బాటపడుతున్నారు. తమకు ఉపాధి దొరకదని నిరాశానిస్పృహాల్లో కృంగిపోయి యువత కనీసం పేపర్లలో వచ్చే ఉద్యోగ ప్రకటనలకు సైతం దరఖాస్తులు కూడా చేసుకోవడం లేదు. అంతగా యువతను మానసిక కుంగుబాటుకు గురి చేస్తుంది. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా తాను విడుదల చేసిన ప్రకటనలోనూ ఈ సమస్య తీవ్రతను వెల్లడించింది. అయినా కేంద్ర ప్రభుత్వానికి నిరుద్యోగ యువతపై చీమకుట్టినట్లు కూడా స్పందన కనిపించడం లేదు. 2014 ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టోలో ప్రభుత్వం ఏర్పడగానే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పింది. ఈ దేశ యువత ఒకటికి రెండు సార్లు విశ్వసించారు. పదేళ్లు అయినా యువతకు అన్యాయమే జరిగింది. యేడాదికి రెండు కోట్ల కొత్త




ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసింది. ఈ లెక్కన ఇప్పటికే 18 కోట్ల ఉద్యోగాలు ఇప్పటికే రావాలి. కానీ ఖాళీగా ఉన్న కోట్లాది మంజూరైన పోస్టులను సైతం కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయలేదు. పైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా కోతలు విధించింది. 2014 నాటికి 389 ప్రభుత్వ రంగ సంస్థల్లో 16.9 లక్షల ఉద్యోగులు ఉంటే 2022 నాటికి ఆ సంఖ్య 14.6 లక్షలకు తగ్గింది. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకే కట్టబెట్టడంతో ఉన్న ఉపాధి అవకాశాలు కూడా మాయం అయ్యాయి. కార్పొరేట్ రంగంలో రిజర్వేషన్లకు అవకాశం లేదు. ఉద్యోగాల కల్పనకు కూడా కార్పొరేట్ కల్చర్ వ్యతిరేకం. పరిశ్రమలు అన్నీ ఆటోమేషన్‌తో యాంత్రికంగా నడుస్తాయి. కార్మికులతో ఇతర ఉద్యోగులతో ఆ రంగానికిపెద్దగా పని ఉండదు. అందువల్ల అధిక జనాభా కలిగిన మనదేశంలో సమృద్ధిగా ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకొనే అవకాశం ఉండదు. దానితో నిరుద్యోగిత మరింత పెరుగుతుంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలంటే విదేశీ, స్వదేశీ కంపెనీలు పెట్టుబడులు పెడితే వస్తాయి. చిన్న తరహా పరిశ్రమలు ఎన్ని పెడితే అన్ని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అయితే వాటి కోసం కేంద్ర ప్రభుత్వం చేసిన కృషి శూన్యం. కేంద్ర ప్రభుత్వం వద్ద ఏ విషయానికి సంబంధించిన తాజా గణాంక వివరాలు ఉండవు. మనదేశంలో విద్యావంతులు ఎంతమంది? పేదరికస్థాయి ఎలా ఉది? కొవిడ్ మరణాలు ఎన్ని? ఉపాధి అవకాశాలు ఏ రంగంలో కల్పించారు? పోషకాహారం అందని శిషువులు ఎంతమంది? మొదలైన ఏ ప్రశ్నకైనా ప్రభుత్వ పరంగా సరైన గణాంకాలు దొరకవు. ఈ వివరాలన్నీ ప్రైవేట్ పరివోధనా సంస్థలు, వరల్డ్ బ్యాంక్, ఐయమ్ఎఫ్, రిపోర్టులు, ఇతర అంతర్జాతీయ సంస్థల నివేదికలలో సూచీలలోనే వివరాలు తెలుసుకోవాలి. ఇప్పటికే మనదేశంలో 2011లో జరిపిన అధికారిక గణాంక వివరాలనే మనం లెక్కలోకి తీసుకోవాల్సివస్తుంది. ఆ లెక్కలు పక్కాగా కేంద్ర ప్రభుత్వం సకాలంలో సేకరించి వాటిని బయటపెడితే అసలు రంగు తేలిపోతుంది. మనదేశ నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టాలంటే కనీసం యేటా 80 లక్షల చొప్పున కొత్త ఉద్యోగాలు, సృష్టించాల్సిన అవసరం ఉంటుందని ప్రపంచ బ్యాంకు నివేదిక గతంలోనే వెల్లడించింది. దేశంలో ప్రతినెలా 13 లక్షల మంది ప్రభుత్వ, ప్రైవేట్‌రంగాల్లో ఉద్యోగాలకోసం నిరుద్యోగులు పోటీపడుతున్నారు. హోంగార్డులు, బస్‌కండక్టర్లు, కానిస్టేబుళ్లు, తాత్కాలిక సైనిక జవాన్లు లాంటి చిన్నపాటి ఉద్యోగాల కోసం కూడా పిజిలు, పిహెచ్‌డిలు చేసిన వారు ఒక్కో పోస్టుకు వేల సంఖ్యలో పోటీపడుతున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీలను భర్తీచేయాలని, ఉపాధి హామీ చట్టానికి నిధులు అధికంగా కేటాయించాలని దేశ, విదేశీ ఆర్థిక రంగనిపుణులు సూచించినా కేంద్ర ప్రభుత్వం లక్ష్య పెట్టదు. కానీ అలా చేయదు. అచ్చేదిన్, ఉద్దీపనలు, ఆత్మనిర్భరతా అంటూ కొత్త పదాలు, ఆకర్షణీయమైన నినాదాలు, ప్రకటనలతో ఊదరగొడుతుంది. కోట్ల రూపాయల నిధులను మాత్రం కోట్లకు పడగలెత్తిన పారిశ్రామికవేత్తలకుకుమ్మరిస్తుంది. వారికి ప్రభుత్వరంగ బ్యాంకులు దాసోహం అనాలి. వారి రుణాల ఎగవేతలపై ప్రభుత్వపరంగా చర్యలుండవు. ఎగవేతదారులు ఆస్తునలు జప్తు చేయరు. పైగా వారి రుణాలను తిరిగిరాని ఖాతాలో చేర్చి, వడ్డీతోసహా లక్షలాది కోట్ల రుణమాఫీ చేస్తారు. ఆ రుణభారం సామాన్య ప్రజలేభరించాలి. తిరిగి ఎగవేతదారునికి బ్యాంకులు రుణాలుఇచ్చి తీరాలని ఆదేశాలు జారీ చేస్తుంది. కొద్దిపాటి రుణాలను రైతులకు మాఫీ చేసే మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలు దుబారా చేస్తున్నారని ఆరోపణలు చేస్తారు. నానాటికి పెరుగుతున్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మాత్రం దారి చూపరు. వాటికి కేటాయించిన నిధుల్లో సగమిచ్చినా ఈపాటికి ఎంతోమందికి ఉపాధిదొరికి మనదేశ ఆర్థికవ్యవస్థ బాగుపడేది. మనదేశ ద్రవ్యోల్బణాన్ని ఉంచడానికి ధరలు పెరగకుండా చేయడానికి ఆర్‌బిఐలో పనిచేసని మాజీ గవర్నర్లు, ఆర్థిక నిపుణులు, సలహాలు, సూచనలు కేంద్ర ప్రభుత్వం తీసుకోదు. ఏవేవో కాకిలెక్కలు, కుంటిసాకులు మాత్రం చెపుతుంది. ●

# భారంగా పరిణమించిన 'ట్రూఅప్' ఛార్జీలు!

బి.మధుపాళి

**మూ**లిగే నక్కపై తాటిపండు పడిన చందాన తయారైంది పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి. అసలే కరోనా మొదలైనప్పటి నుంచి అత్యధిక శాతం ప్రజలు ఆదాయాన్ని కోల్పోయి నానాయతన పడుతున్నారు. దీనికితోడు తాజాగా కేంద్ర ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేర సర్వీస్‌కు రూ. 500 మేర కరెంటు బిల్లుల వసూలుకు శ్రీకారంచుట్టడంతో ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజానీకం దిక్కుతోచని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డారు. ఒక విధంగా చెప్పాలంటే వారి పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన తయారైంది అనే మాట సత్యదూరం కాదు. ఈ ట్రూ అప్ ఛార్జీల మోత వడ్డన దాదాపు మూడు సంవత్సరాల వరకు కొనసాగుతుందని విద్యుత్ అధికారులు ప్రజలకు తెలియచేయడంతో వారు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు అనే మాట కాదనలేని వాస్తవం. ఇక విద్యుత్‌ను ఎక్కువగా వాడని గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం ఇప్పుడు ఈ ట్రూ అప్ చార్జీలా పుణ్యమా అని కరెంటు బిల్లులు ఆకాశాన్ని అంటడడంతో ఈ దారుణ పరిస్థితిని చూసి వారు కక్కలేక మింగలేక లోలోన దిగాలు పడుతున్నారు అనే మాట కఠోర వాస్తవం. ఇప్పటికే కూరగాయల నుంచి నిత్యావసర వస్తువుల దాకా దాదాపు అన్ని ధరలు చుక్కలను అంటి ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోవడంతో పేద, మధ్యతరగతి వర్గాల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలాగా తయారయింది. దానికి తోడు అగ్గికి వాయువు తోడైనట్లు ఈ ట్రూ అప్ ఛార్జీల దండన వారిని మరింత కృంగుబాటుకు గురి చేస్తున్నది అనడంలో సందేహం లేదు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, పేద, సామాన్య ప్రజలకు కొంతలో కొంత ఊరటను ఇస్తున్నప్పటికీ ఈ పన్నుల వడ్డన మాత్రం వీరి ఇబ్బందులను ఏమాత్రం పట్టించుకోకుండా వారు పన్నుల మోతను ప్రజలపై వేయడమే పనిగా



పెట్టుకోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు చేయని నేరానికి శిక్ష అనుభవించినట్లుగా వారు విద్యుత్‌ను అధికంగా వాడుకున్నా కూడా వారి నుంచి ఈ కేంద్ర ప్రభుత్వం ముక్కుపిండి మరీ వసూలు చేస్తుండటంతో చేసేదేమీ లేక వారంతా తమ తలలు బాదుకుంటూ లబోదిబోమంటున్నారు. ఏదిఏమైనా కేంద్ర సర్కారు అమలు చేస్తున్న ఈ పన్నుల మోత వ్యవహారంతో పేద, మధ్యతరగతి వర్గాల జీవితాలు ముందునొయ్యి వెనుక గొయ్యిలా తయారై ఏ మాత్రం సంతృప్తికరంగా ముందుకు సాగడం లేదు అనేది పచ్చి యదార్థం. ఏమైనా ఇప్పటికైనా మన కేంద్ర పాలకులు ఈ పన్నుల పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచే కార్యక్రమాలకు స్వస్తిపలికి వారికి పన్నుల బాదుడు అనే నరక కూపంనుంచి వీలైనంత త్వరగా బయటపడేసే బాధ్యత ముమ్మాటికీ ఈ కేంద్రసర్కారు పెద్దలదే. లేకపోతే ఈ పేద, మధ్యతరగతి వర్గాల నుంచి రానున్న కాలంలో ఈ కేంద్ర సర్కారు తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనే ప్రమాదం సైతం పొంచి ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంకా చెప్పుకుంటూపోతే ఈ కేంద్ర సర్కారుకు ముందున్నది ముసళ్ల పండుగ అన్న రీతిన వారు తమ మొండి వైఖరిని మార్చుకోకుండా అయినా దానికి కానీ దానికి ఇలా బలవంతపు పన్నులను పేద, మధ్యతరగతి వర్గాల నుంచి ఇష్టానుసారంగా వసూలు చేస్తూపోతే మాత్రం ఈ కేంద్ర ప్రభుత్వం భవిష్యత్ రానున్న కాలంలో అగమ్యగోచరంగా తయారై చివరకు వారి పునాదులు సైతం కదిలే పరిస్థితి ఉత్పన్నం కావొచ్చు. తస్మాత్ జాగ్రత్త! ఎందుకంటే ఒక ప్రభుత్వాన్ని కూల్చాలన్నా, నిలబెట్టాలన్నా ఈ ప్రభుత్వాన్ని ఓట్లు వేసి ఎన్నుకున్న ప్రజల చేతుల్లోనే ఉంటుంది. అనే బహిరంగ వాస్తవాన్ని ఈ కేంద్ర ప్రభుత్వం పెద్దలు ఎలాంటి పరిస్థితుల్లో మరువరాదు. పేద, మధ్యతరగతి జీవితాలు ఎలాంటి కష్టనష్టాలకు గురికాకుండా చాలా ఆరోగ్యకరంగా సౌకర్యవంతంగా మరోపది కాలాలపాటు దిగ్విజయంగా సాగిపోవాలి. ●

# విషవాయువులతో ప్రాణాంతకమవుతున్న మొక్కలు



డాక్టర్ నీలం సంపత్

**భూ**మిపై ముప్పైమూడు శాతం అడవులుంటే అవి తగు వర్షపాతంతో భూమండలానికి అవసరమైన జల సంపదను సృష్టించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు వెన్నుదన్నుగా ఉంటాయని అనాదిగా శాస్త్రవేత్తలు ఘోషిస్తున్నాయి. అడవిలో భాగమైన అనేక రకాలైన సాంప్రదాయ మొక్కలు మానవాళి తన జీవన యానంలో భాగంగా సృష్టిస్తున్న అనేక రకాలైన జల, వాయు, కాలుష్యాలను తమ ఆహారంగా స్వీకరిస్తూ మనవాళి ఆరోగ్యకరమైన జీవనాన్ని సమకూర్చడానికి అవసరమైన ప్రాణవాయువును వరంగా ప్రసాదించడం ద్వారా ప్రకృతిని దేవతగా మార్చి మనిషికి ప్రకృతికి మధ్య విడదీయలేని సంబంధాన్ని సృష్టించిన వైనం బహిరంగ రహస్యమే. ఈనేపథ్యంలో మనుషులు అడవులను తమ అవసరాలను తీర్చుకోవడానికి కాకుండా వారిలోని అత్యాశను తీర్చుకోవడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో అవి విధ్వంసం పాలవుతుండడం దానికి తోడు మనుషులు భోగలాలసతతో కూడిన జీవనాన్ని గడపడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో సృష్టించిబడుతున్న అనేక రకాల వాహనాలు, ఎ.సి.లు రిఫ్రిజియేటర్ల వాడకం ఫలితంగా క్లోరోఫ్లోరో విషవాయువులు ఉత్పత్తవడం, తద్వారా సూర్యుడి అతిధార్మిక కిరణాల బారి నుండి రక్షించే బాధ్యతను నిర్వర్తించే ఓజోన్‌పొర దెబ్బతిని భూతాపం పెరిగిపోవడం జరుగుతోంది. అన్ని రకాల కాలుష్యాలను హరించే శక్తి కలిగిన అడవులు అంతరిస్తున్న కారణంగా పర్యావరణం విధ్వంసం పాలవుతోంది. ఐక్యరాజ్యసమితి గోల్డెన్ గోల్స్ రూపంలో రెండువేల ముప్పై వరకు అనివార్యంగా అన్ని ప్రపంచ దేశాలు నెరవేర్చాల్సిన లక్ష్యాలలో పర్యావరణ పరిరక్షణను చేర్చడం ద్వారా సుస్థిరతతో కూడిన మానవాభివృద్ధి తమ లక్ష్యంగా ప్రకటించిన వైనం బహిరంగ రహస్యమే. అందులో భాగంగా మన దేశం సైతం అటవీ రక్షణ, అభివృద్ధికివసరమైన సమగ్ర చర్యలను తీసుకోవడానికి అవసరమైన అటవీ విధానాన్ని రూపొందించడం ద్వారా సామాజిక అడవుల పెంపకం, ఉమ్మడి అటవీ విధానం, వన సంరక్షణ సమితుల ఏర్పాటు ద్వారా అడవుల పునరుద్ధరణ, అడవుల పెంపకంతో దేశంలో అటవీ విస్తీర్ణతను పెంచడానికి తగు చర్యలను తీసుకోవడానికి ప్రయత్నించడం గమనార్హం. 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆనాడు రాష్ట్రంలో భూమిపై ఇరవై నాలుగు శాతంగా ఉన్న అడవిని ముప్పైమూడు శాతంగా మార్చడం కోసంఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం రూపంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ మొత్తంలో మొక్కలు నాటే కార్యక్రమానికి పూనుకోవడం అభినందనీయమే. అందులో భాగంగానే క్లోనోకార్పస్‌గా పిలవబడే కోన్ అనగా శంకురూపంలోనున్న ఈ దెయ్యపు మొక్క మధ్య ప్రాచ్యదేశాలైన దుబాయి, కువైట్, ఇరాన్‌ల నుండి తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించిందని చెప్పక తప్పదు. లోతుగా చొచ్చుకుపోయే విస్తృతితో తక్కువ నీటితో



అత్యంత తక్కువ కాలంలోనే ఏపుగా ఎదిగి చూపరులను మైమరిపించే అందంతో ఎంతో గుబురుగా పచ్చగా నిటారుగా పెరిగే ఈ మొక్కలు నేడు పట్టణీకరణలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాలలోని అన్ని ప్రముఖ పట్టణాలు, విశాలమైన ఆవరణలతో కూడిన విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ప్రముఖంగా దర్శనమిస్తున్నాయి. ఓవైపు ఐక్యరాజ్యసమితి నిర్దేశాలు మరోవైపు ప్రపంచ బ్యాంకు నిధులతో దేశంలో పెద్దఎత్తున రహదారుల నిర్మాణం జరుగుతోంది. రహదారులకిరువైపున మాత్రమే కాదు సదరు రహదారులను విభజించే డివైడర్లపై సైతం ఈ అందమైన పచ్చనైన మొక్కలను నాటడం ద్వారా రాష్ట్రంలో పట్టణాలకన్నిటికీ అదనపు అందాలను సమకూర్చడంతోపాటు భూమిపై అటవీ విస్తీర్ణతను పెంచవచ్చనే పాలకుల ఆలోచన ఫలితంగా రాష్ట్రంలోని కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్ లాంటి అన్ని పట్టణాలలో లక్షల సంఖ్యలో ఈ ఏడాకుల చెట్ల మొక్కలు నాటబడిన వైనం మనకు తెలిసిందే. అందుకు అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని నర్సరీలలో ఈ మొక్కల పెంపకం అనివార్యంగా మారింది. వేలంవెర్రిగా ఈ మొక్కలు పట్టణాల నుండి పల్లె ప్రకృతివనాల ఏర్పాటులో భాగంగా గ్రామ పంచాయతీల వరకు విస్తరించడం కొసమెరుపు. మొక్కల సహజ లక్షణం కార్బన్‌డై యాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, నత్రజని లాంటి అన్ని రకాల విషవాయువులను జీర్ణించుకొని మానవాళికి జీవించడానికి అవసరమైన ఆక్సిజన్‌ను కానుకగా ప్రసాదించడంతోపాటు పూలు, పండ్లతోపాటు రకరకాల ఫలసహాయంతో మానవాళి ఆహారపు అవసరాలను తీర్చడమే కాకుండా పశుసంపద ఆకలిని తీర్చడానికి సైతం ఉపయోగపడడం. కానీ ఈ కోనా కార్బస్ మొక్కలు ఏ రకమైన ఫల సహాయాన్ని అందించకుండా కనీసం జంతువులకు మేతగా కూడా పనికిరాకుండా ఉండడంతోపాటు పుష్పించేకాలంలో సృష్టించబడుతున్న పుప్పొడి రేణువులతో అత్యంత దుర్గంధ పూరితమైన వాసనను వెదజల్లుతూ వాటి పరిసరాలలో అనివార్యంగా తిరుగాడే వాహనదారులను, కాలినడకన సంచరించే పాదచారులను, మరీ ముఖ్యంగా స్థానిక సంస్థల్లో పనిచేసే సానిటరీ, ఉద్యానవన సిబ్బందిని ట్రాఫిక్ పోలీసులను అస్తమా, బ్రాంకైటిస్ లాంటి అనేక శ్వాసకోశ వ్యాధుల బారినపడేటట్లు చేయడంతోపాటు వారి కిడ్నీలపై సైతం దుష్ప్రభావాన్ని కలిగిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో ఈ విషపు మొక్కల బారిన పడి అనారోగ్యం పాలవుతున్న చైతన్యవంతులైన ప్రజల ఆందోళనల నేపథ్యంలో కోనోకార్పస్ మొక్కలు వెదజల్లుతున్న విషవాయువులపై అధ్యయనం చేసి వృక్షశాస్త్రవేత్తలు సదరు మొక్కలునిజంగానే విషవాయువులను సృష్టిస్తున్నాయని ధృవీకరించడం జరిగింది. మరోవైపు ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులైన డాక్టర్లు సైతం సదరు మొక్కలు పుష్పించే పుప్పొడి రేణువులు ఊపిరితిత్తులను పాడు చేస్తున్న నేపథ్యంలో యేటా అక్టోబర్‌నుండి జనవరి మాసం వరకు మొగ్గలుగా ఉన్నప్పుడే వాటిని పూనింగ్ చేయడం ద్వారా కొంత మేరకు సదరు మొక్కలు సృష్టించే దుష్ప్ర భావం నుండి ప్రజలను కాపాడవచ్చని తెలియచేశారు. మరోవైపు తీరప్రాంతాలలో నాటడానికిఅనువైన ఈజాతి మొక్కలు అత్యంత లోతుగాతమ వేర్లను విస్తరించే స్వభావాన్ని కలిగిన కారనంగా ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పైపులైన్ల, డ్రైనేజ్, భూమిలోపల నుండి వేసిన కేబుల్ వ్యవస్థను ధ్వంసం చేస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ మొక్కలను సమూలంగా నిర్మూలించే బాధ్యత ప్రభుత్వానిదే. ●

# కాంగ్రెస్ సమావేశంలో క్యాండీక్రష్ ఆడిన సిఎం

## ఫోటో షేర్ చేసి, బిజెపి విమర్శలు

**రాయ్‌పూర్, అక్టోబరు 11:** అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఛత్తీస్‌గఢ్‌లో రాజకీయం మరింత వేడెక్కింది. కీలక సమావేశంలో ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ తన ఫోన్‌లో క్యాండీక్రష్ ఆడుతున్న ఫొటోను షేర్ చేసిన బిజెపి వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది.



దీనికి బఘేల్ కూడా అంతే ఘాటుగా బదులిచ్చారు. అసలేం జరిగిందంటే.. రాయ్‌పూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రాత్రి స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి బఘేల్ తన ఫోన్‌లో గేమ్ ఆడుతూ కనిపించిన ఓ ఫోటోను బిజెపి తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక కోసం ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తోంది. అలాంటి సమావేశంలో బఘేల్ గేమ్ ఆడుతూ కనిపించడంతో బిజెపి వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. 'ఎంత ప్రయత్నించినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవదని సిఎం భూపేశ్ బఘేల్‌కు తెలుసు. అందుకే ఆయన రిలాక్స్ అవుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక కోసం జరిగిన ఈ సమావేశంపై దృష్టిపెట్టే బదులు, క్యాండీక్రష్ ఆడుకోవడమే మేలని ఆయన భావించి ఉంటారు' అని బిజెపి ఎద్దేవా చేసింది. దీంతో ఈ ఫోటో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే బిజెపి విమర్శలను సిఎం బఘేల్ స్పందించారు.' అంతకుముందు నేను బైక్ నడిపినప్పుడు, ఛత్తీస్‌గఢ్ సంప్రదాయ ఆటలను ఆడితే బిజెపి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడు సమావేశానికి ముందు నేను క్యాండీక్రషఫ్ ఆడిన ఫోటోను షేర్ చేస్తూ విమర్శలు చేసింది. నిజం చెప్పాలంటే నా ఉనికే వారికి నచ్చట్లేదు. కానీ ఎవరు ఉండాలో? ఎవరు ఉండకూడదో నిర్ణయించేది రాష్ట్ర ప్రజలే. నేను సంప్రదాయ ఆటలు ఆడుతూ క్యాండీక్రష్ కూడా నా ఫేవరెట్ గేమ్. ఇప్పటివరకు అన్ని లెవల్స్ దాటేశాను. ఇక ముందు కూడా ఇదే కొనసాగిస్తా. ఇక వచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో ఛత్తీస్‌గఢ్ మొత్తానికి తెలుసు' అని సిఎం బిజెపిని దుయ్యబట్టారు.

# రాజస్థాన్ ఎన్నికల తేదీ మార్పు : ఇసి కీలక నిర్ణయం

**జైపూర్, అక్టోబర్11:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల తేదీలో మార్పు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీలో మార్పు చేసింది. నవంబర్ 23న జరగాల్సిన పోలింగ్ తేదీని నవంబర్25కి మారుస్తూ బుధవారం మధ్యాహ్నం ఓ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాలకు అక్టోబర్9న కేంద్ర ఎన్నికల సంఘం (ఇ.సి) ఎలక్షన్ షెడ్యూల్‌ను ప్రకారం రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్23న (గురువారం) జరగాల్సి ఉంది. ఇదే రోజు అక్కడ దేవ్ ఉథాని ఏకాదశి. దాంతో ఆ రాష్ట్రాంలో 50వేల కంటే ఎక్కువ వివాహాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దాంతో మొత్తం 200 అసెంబ్లీ స్థానాలల్లో ఓటింగ్ శాతం తగ్గిపోయే అవకాశం ఉందని భావిస్తున్నారు. రాజస్థానీలు దేవ్ ఉథాని ఏకాదశి రోజున వివాహాలు నిర్ణయించుకోవడానికి ఆసక్తి చూపుతుంటారు. ఈ నేపథ్యంలోనే పోలింగ్ తేదీని మార్చాలంటూ పలు రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థల నుంచి ఈసీకి విజ్ఞప్తులు వచ్చాయి. అలాగే ఓటర్లు పోలింగ్‌కు దూరమయ్యే అవకాశలు ఉండొచ్చని. అందువల్ల పోలింగ్ ఏతదీ తేదీని మార్చాలంటూ మీడియా సంస్థల వేదికగా వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఈ మేరకు రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 25కి మార్పుచేస్తూ కొత్త షెడ్యూల్‌ను విడుదల చేసింది.






# వ్యవసాయ పరిశోధనా సంస్థకు స్వామినాథన్ పేరు సిఎం ఎంకె స్టాలిన్

**చెన్నై, సెప్టెంబర్11:** సెప్టెంబర్ 28న ఎం.ఎస్. స్వామినాథన్ చెన్నైలో కన్నుమూశారు. ఆయన ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరితవిప్లవ పితామహుడు ఎం.ఎస్. స్వామినాథన్‌కు మరింత గౌరవం కల్పించేలా తమిళనాడు సీఎం స్టాలిన్ కీలక ప్రకటన చేశారు. తమిళనాడు అసెంబ్లీలో సీఎం ఎంకే స్టాలిన్ కీలక ప్రకటన చేశారు. తంజావూరులోని వ్యవసాయ కళాశాల పరిశోధనా సంస్థకు ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త,భారత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ పేరు పెడుతున్నట్లు తెలిపారు. అలాగే, తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్లాంట్ ప్రొపగేషన్, జెనిటిక్స్ విభాగంల్లో టాపర్లుగా నిలిచిన వారిని సత్కరించేందుకు స్వామినాథన్ పేరిట అవార్డును ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. తంజావూరులోని ఈచన్‌కోట్టైలో ఉన్న ఇన్‌స్టిట్యూట్‌ను డాక్టర్ ఎం.ఎస్ స్వామినాథన్ అగ్రికల్చరల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌ట్యూట్‌గా మారుస్తామని ప్రకటించారు. పద్మవిభూషణ్, మెగసెసే అవార్డులతో పాటు అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలతో గౌరవం పొంది స్వామినాథన్‌ను గౌరవించుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 1960వ దశకంలో దేశంలో హరిత విప్లవానికి స్వామినాథన్ చేసిన కృషిని స్టాల్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈయన చేసి పనిని ప్రశంసించారు. స్వామినాథన్ 1969లోనే వాతావరణ మార్పుల గురించి మాట్లాడారని ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు.

# గాజాలోని భారతీయుల కోసం ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ ఏర్పాటు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఇజ్రాయెల్ సేనలుర హమాస్ ఉగ్రవాదుల మధ్య భీకర పోరు కొనసాగుతోంది. హమాస్ ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా ఇజ్రాయెల్ గాజా వైపు దూసుకుపోతోంది. దాంతో గాజాలో ఉన్న భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అత్యవసర హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం నెలకొన్న భద్రతాపరిస్థితుల దృష్ట్యా పాలస్తీనాలోని భారతీయులు ఎవరైనా సరే తమకు అత్యవసర పరిస్థితి ఎదురైతే భారతదేశ ప్రతినిధి కార్యాలయాన్ని నేరుగా సంప్రదించవచ్చు. వారికి సహాయం చేయడానికి ఈ అత్యవసర హెల్ప్‌లైన్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని పాలస్తీనాలోని భారత రాయబార కార్యాలయం ట్విటర్‌లో ఒక ప్రకటనను పోస్టు చేసింది. ఇజ్రాయెల్‌పై హమాస్ ముప్పేట దాడి చేసిన నేపథ్యంలో ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రతీకార దాడిని ప్రారంభించింది. ముఖ్యంగా గాజాలో దాక్కున్న ఉగ్రవాదులను మట్టుపెట్టేందుకు యత్నిస్తోంది. యుద్ధం కారణంగా రెండు దేశాల్లో దాదాపు 3600 మంది మరణించారు. వేల మంది ప్రజలు గాయపడ్డారు. అత్యంతదారుణ స్థితిలో ఉన్న 1200 మృతదేహాలను ఇజ్రాయెల్ ఆర్మీ బృందాలు గుర్తించాయి. వాటిలో అధికశాతం ఆయుధ రహితులైన సామాన్యులవి కావడం గమనార్హం. తమ దేశంలోనూ రద్దీగా ఉండే పాలస్తీనియన్ ఎన్‌క్లేవ్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల కారణంగా 1,055 మంది మరణించినట్లు గాజా అధికారులు వెల్లడించారు. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపిన దాడిలో గాజాలో వెయ్యికిపైగా భవనాలు నేలమట్టమైనట్లు సమాచారం. సుమారు 23 లక్షల మంది ప్రజలకు నీరు, ఆహారం, విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు తెలిసింది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే 2.6 లక్షల మంది గాజాను వీడారని ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ వెల్లడించింది. ఇదిలా ఉండగా సామాన్య పౌరులు ఎన్‌క్లేవ్ నుంచి తప్పించుకోవడానికి వీలుగా మానవతా కారిడార్‌ను ఏర్పాటు చేయాలని యూరోపియన్ యూనియన్ పిలుపునిచ్చింది.

# మారియన్ బయోటెక్‌లో తయారీకి యుపి అనుమతి

**ఉజ్జెకిస్థాన్, అక్టోబరు 11:** ఉజ్బెకిస్థాన్‌లో 65 మంది చిన్నారుల ప్రాణాలు పోవడానికి కారణమైన భారత ఫార్మా కంపెనీ మారియన్ బయోటెక్ ఉదంతం గుర్తుండే ఉంటుంది. మారియన్ తయారు చేసిన దగ్గు మందులో హానికారకాలు అధిక పరిమాణంలో ఉన్నట్లు, వీటి కారణంగానే చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు ఉజ్బెకిస్థాన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ గతేడాది ప్రకటించడం విశేషం. ఈ పరిణామం తర్వాత మారియన్ బయోటెక్ ప్లాంట్‌లో తయారీ కార్యకలాపాలు నిలిపివేయాలంటూ యుపి ప్రభుత్వం ఆదేశించింది. ఈ యేడాది మార్చి నుంచి మారియన్ బయోటెక్ యుపి ప్లాంట్ మూతపడి ఉంది. డైఇథిలీన్ గ్లైకాల్, ఎథిలిన్ గ్లైకాల్ ఆమోదనీయం కానా స్థాయిల్లో ఉన్నట్లు పరీక్షల్లో వెల్లడైంది. ఈ ఇంగ్రేడియంట్స్‌ను సాధారణంగా మనుషులకు సంబంధించి ఔషధాల్లో వినియోగించరు. మారియన్ తయారు చేసిన సిరప్‌లో కల్తీ ఉన్నట్లు భారత ప్రభుత్వం లేబరేటరీ పరీక్షల్లోనూ తేలినట్లు యుపి డ్రగ్ కంట్రోలర్ ఈ యేడాది మార్చిలో ప్రకటించారు. మరి ఇంతలో ఏమైందో తిరిగి అనుమతులు మంజూరు అయ్యాయి. మారియన్ తయారు చేసే ఇతర ఔషధాల్లో నాణ్యత లేదంటూ ఎలాంటి ఫిర్యాదు నమోదు కాలేదని, దీంతో మారియన్‌అప్పీల్‌ను పాక్షికంగా ఆమోదిస్తున్నట్లు డ్రగ్‌కంట్రోలర్ తెలిపారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 46

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 26 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,392కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,020మంది కోలుకోగా 337 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,035కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,737కి చేరగా,80,23,080మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,350కి చేరింది. అందులో 68,35,277మంది కోలుకున్నారు. 72, 043మంది మరణించారు.



# ఇజ్రాయెల్ కఠిన నిర్ణయం 'నాక్ ఆన్ ది రూఫ్' విధానానికి మంగళం

జెరూసెలం, అక్టోబరు11:హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ విషయంలో ఉగ్రవాదులు ఇజ్రాయెల్ విషయంలో అన్ని రెడ్‌లైన్స్ దాటేశారు. ఫలితంగా ఇప్పుడు ఇజ్రెయెల్ కూడాఎటువంటి దయాదాక్షిణ్యాలు దాడులు చేయాలని నిర్ణయించినట్లు ఈ క్రమంలోనే ఇన్నేళ్లు పాటించిన నాక్ ఆన్‌ది రూఫ్ విధానం అమలు ఆపేసినట్లు తెలుస్తోంది. గాజా పౌరులకు ఇది ప్రాణాంతకంగా మారనుంది. హమాస్ ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదనే పట్టుదలతో ఉన్న ఇజ్రాయెల్ దళాలు(ఐడీఎఫ్) కీలకమైన నాక్ ఆన్ ది రూఫ్ విధానానికి స్వస్తి చెప్పే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే గాజాలో భారీగా రక్తపాతం తప్పదు. దాదాపు పుష్కరకాలం క్రితం తీసుకువచ్చిన ఈ ఎత్తుగడతో గాజాలో చాలామంది పౌరులు ఇజ్రాయెల్ దాడుల కంటే ముందే సురక్షిత ప్రాంతాలకు వెళ్లేవారు కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. తమ మధ్య తిరుగుతూ తలదాచుకున్న హమాస్ మూకలు సృష్టించిన నరమేధం.. గాజావాసులకు ఇప్పుడు ప్రాణాంతకంగా మారింది. 2006లో ఓ సొరంగ మార్గం ద్వారా ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్‌ను హమాస్ కిడ్నాప్ చేసింది. తర్వాత ఐడీఎఫ్ బలగాలు గాజాలో ఆ సొరంగం ఉన్న ఇంటిపై దాడిచేసి ముష్కరులను హతమార్చాయి. ఆ తర్వాత సొరంగాన్ని పూడ్చివేశాయి. వెంటనే హమాస్ కస్సం రాకెట్లను ఇజ్రాయెల్‌పై ప్రయోగించడం.దానికి జవాబుగా ఐడీఎఫ్ వైమానికి దాడులను చేయడం జరిగిపోయాయి. ఇజ్రాయెల్ దౌత్యవేత్తలు శాంతికోసం ఈజిప్ట్‌తో చర్చలు జరుపుతుండగానే.. ఐడీఎఫ్ బలగాలు హమాస్‌పై టార్గెట్ చేసుకోదగ్గ లక్ష్యాలను సేకరించడం ఇందులో హమాస్ సాయుధాలకు ఆశ్రయం ఇచ్చే కార్యాలయాలు, ఆయుధ కేంద్రాలు, కమాండ్ పోస్టులు, టన్నెల్స్‌ద్వారాలు, రాకెట్ లాంఛర్లు, ఇళ్ళు, పాఠశాలలు, వైద్యశాలలు, ప్రార్థనా మందిరాలు వంటివి ఉన్నాయి. ఆ తర్వాత ఆపరేషన్ క్యాప్ట్ లీడ్‌ను ప్రారంభించాయి. భారీ సంఖ్యలో ఫైటర్‌జెట్‌లు, హెలికాప్టర్ గన్‌షిప్‌లు విరుచుకు పడ్డాయి 170 లక్ష్యాలను భస్మీపటలం చేశాయి. కానీ ఈ దాడిలో 200 మంది గాజా వాసులు మరణించారు. దీంతో ఐరాస నిజనిర్ధారణ కమిటీ ఇజ్రాయెల్ యుద్ధనేరాలకు పాల్పడిందని ఆరోపించింది.కానీ ఈ ఆపరేషన్ సమయానికి ఇజ్రాయెల్ అంతర్గత సెక్యూరిటీ సంస్థ షిన్‌బెట్, ఐడీఎఫ్ కలిసి దాడులకు ముందు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించాయి.ఇందుకోసం గాజాలోని భవన యజమానుల ఫోన్ నంబర్లను అతి కష్టం మీద ఐడీఎఫ్ సంపాదించింది. టార్గెట్ భవనానికి చెందిన యజమానులకు ముందు ఫోన్ చేసి చెప్పాలని నిర్ణయించుకున్నాయి. ఈ జాబితాను రెండుగా విభజించారు. ఉగ్రవాదులు,వారి సానుభూతిపరులు మాత్రమేనక్కిన టార్గెట్లపై ఎటువంటి హెచ్చరికలు లేకుండా దాడి చేయడం ఒకటికాగా,ఉగ్రవాదులు ఆయుధాలు దాచిన ఇళ్లు, భవనాలు,షాపులు, వైద్యశాలలు వంటి వాటికి ముందే ఫోన్‌చేసి మరో ఐదు నిమిషాల్లో బాంబింగ్ జరుగుతుందని తక్షణమే వెళ్లిపోవాలని ఆరబిక్ భాషలో హెచ్చరించడం మరొకటి ప్రజలు పారిపోయారని గుర్తించాకే బాంబులు జారవిడిచేవారు, ఈ బాంబులు జారవిడిచేందుకు ప్రత్యేక నిబంధలను ఐడీఎఫ్ పాటించింది. ఈ విధానం సామాన్య పౌరుల మరణాలను గణనీయంగా తగ్గించింది. కొన్నాళ్ల తర్వాత ఈ విధానాన్ని హమాస్ ఉగ్రవాదులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. ప్రజలు టార్గెట్ ఇళ్ల నుంచి పారిపోతే ఇజ్రాయెల్ వాటిని పేల్చేస్తుందని.. అదే పారిపోకుండా అక్కడే ఉంటే పేల్చదని గాజాలోని ఉగ్రవాలు భావించారు.ఓ ఆపరేషన్ సమయంలో ఇంటిని ఖాళీ చేయడానికి భవన యజమాని నిరాకరించాడు. పైగా డ్రోన్‌కు అసభ్య సంకేతాలు చూపించాడు. దీంతో నాడు ఆ ఇంటిపై దాడిని ఇజ్రాయెల్ ఆపేసింది. ఆ తర్వాత ఐడీఎఫ్ వ్యూహకర్తలు వార్నింగ్ షాట్స్ పద్ధతిని రూపొందించారు. ప్రజలకు హాని జరగకుండా ఆ రక్షిత భవనాన్ని ఖాళీ చేయించేందకు ప్రత్యేక తూటాలు కాల్చేవారు. అక్కడి నుంచి ప్రజలు పారిపోయాక భవంపై దాడిచేసేవారు. దాడుల గోప్యత దెబ్బతిన్నా ఇజ్రెయెల్ దీనిని పాటించింది.తాజాగా ఐడీఎఫ్ ప్రతినిధి రిచర్డ్ హెక్ట్ మాట్లాడుతూ.. మిలటరీ, పౌర లక్ష్యాలను విభజించడం చాలా కష్టంగా మారిందన్నారు. హమాస్ దాడి తర్వాత ఐడీఎఫ్నునాక్ ఆన్ దిరూఫ్ విధానానికి స్వస్తి చెప్పిందనే వార్తలొచ్చాయి. దాడికి ముందు తమకు మెచ్చరికల అందలేదని గాజా పౌరులు చెబుతునా్ౖర. వీటిపై రిచర్డ్ హెక్టె స్పందిస్తూ ..' హమాస్ కూడా నాక్ ఆన్ దిరూఫ్ పాటించలేదు కదా. వారు వచ్చి మా అంబులెన్స్‌పై గ్రనేడ్‌లు విసిరేటప్పుడు ముందస్తుగా చెప్పలేదే. ఇది యుద్ధం.. దీని ప్రమాణాలు భిననంగా ఉంటాయ్యి' అని పేర్కొన్నారు. దీంతో ఈ సారి గాజాలో మరణాల సంఖ్య భారీగా ఉంటుందని అంతర్జాతీయ పరిశీలకు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల హమాస్ నాయకులు ముందస్తు హెచ్చరికలుతో దాడులు చేయాలంటూ ఇజ్రాయెల్‌ను డిమాండ్ చేయడం వెనుక కారణం ఇదే.

# 'పిండం గుండె చప్పుడు ఆపాలని' ఏ కోర్టు చెబుతుంది: సుప్రీం

**న్యూఢిల్లీ, అక్టోబరు11:** ఢిల్లీలోని ఓ గర్భవిచ్ఛిత్తి కేసులో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. 26 వారాల గర్భస్థశిశువు బతికే అవకాశాలు బలంగా ఉన్నాయంటూ వైద్యబృందం ఇచ్చిన తాజా నివేదికపై సుప్రీం కోర్టు స్పందించింది. పిండం గుండె చప్పుడు ఆపాలని ఏ కోర్టు చేబుతుందని ప్రశ్నించింది. గతంలో గర్భవిచ్ఛిత్తికి అనుమతివ్వగా.. తాజాగా గర్భస్థ శిశువు బతికే అవకాశాలు వైద్యులు చెప్పడంతో సుప్రీం కోర్టు ఇలా వ్యాఖ్యానించింది. తన గర్భవిచ్ఛిత్తికి అనుమతించాలని కోరుతూ ఇద్దరు పిల్లలున్న ఓ వివాహిత ఇటీవల సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తాను కుంగుబాటులో బాధప డుతున్నానని, మూడో చిన్నారిని పెంచేందుకు ఆర్థికంగా, మానసికంగా సిద్ధంగా లేనని పేర్కొన్నారు. వీటిని పరిగణలో తీసుకొని సుప్రీమ్ కోర్టు ఎయిమ్స్ వైద్యుల నివేదిక మేరకు అక్టోబర్ 9న అనుమతిచ్చింది. అయితే అప్పటికే 25 వారాలు దాటటంతో కేంద్రం సుప్రీ కోర్టును ఆశ్రయించిన క్రమంలో ఆ మహిళను పరిశీలించన వైద్యబృందం పిండం బతికి ఉండే అవకాశాలు కచ్చితంగా ఉన్నాయంటూ తాజా నివేదిక ఇచ్చింది. ఈ నివేదికపై ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం తాత్కాలికంగా వాయిదా వేయాలని అక్టోబర్10న ఎయిమ్స్ వైద్యులను ఆదేశించింది. ఈ కేసును జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ ఈబీవీ నాగరత్నంలతో కూడిన సుప్రీం ధర్మాసనానికి సిఫార్సు చేయగా, బుధవారం విచారణ చేపట్టింది. గర్భవిచ్ఛిత్తివల్ల మహిళలకు ఎటువంటి సమస్య ఉండదని వైద్య తొలుత ఇచ్చిన నివేదికను సుప్రీం ధర్మాసనం ప్రస్తావించింది. వైద్యులు ఇచ్చిన తాజా నివేదికపై అసహనం వ్యక్తం చేసింది. గర్భస్థ శిశువు బతికుండే అవకాలు ఉంటాయని అప్పుడే ఎందుకు చెప్పలేకపోయారు? అని ప్రభుత్వం తరపు హాజరైన సొలిసిటర్ జరరల్ ఐశ్వర్య భాటీని ప్రశ్నించింది. జీవం ఉన్నగర్భస్థ శిశువు గుండె చప్పుడు ఆపాలని ఏ కోర్టు చెప్తుంది. ఏ కోర్టు చేస్తుంది? నా విషయానికొస్తే నేనలా చేయను అని జస్టిస్ కోహ్లీ అభిప్రాయ పడ్డారు. తదుపరి ఆ మహిళా ఆమె భర్త తో మాట్లాడి తుది నిర్ణయాన్ని చెప్పాలని ఆ మహిళకు సూచించారు. అయినా ఆ మహిళ గర్భాన్ని కొనసాగించ డానికి నిరాకరించింది. కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. దీనిపై ద్విసభ్య ధర్మా సనంలోనూ ఏకాభి ప్రాయం రాలేదు చివరకు ఈ కేసు విస్తృత ధర్మాస నానికి సిఫార్సు చేయాలని సీజేఐకి సూచింది. సుప్రీకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించండం పట్ల జస్టిస్ నాగరత్న దర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది. ఒక దర్మాసనం నిర్ణయం తీసుకునేటప్పుడు ఎటువంటి విజ్ఞప్తి లేకుండా త్రిసభ్య ధర్మాసనంకు ఎలా అప్పీలు చేస్తారని ప్రశ్నించింది. కేంద్రప్రభుత్వమే ఇలా చేస్తే ప్రైవేటు పార్టీలు కూడా ఇదే అనుసరిస్తాయని కేంద్ర ప్రభత్వంపై వ్యాఖ్యానించింది. దేశంలో చట్టపరంగా సురక్షితంగా, 20 నుంచి 24 వారాల్లోపు గర్భస్రావం చేయించుకునే హక్కు ఉందని స్పష్టర్ట చేసింది.





# భారత్, కెనడా విదేశాంగ మంత్రుల రహస్య భేటీ!


**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** భారత్, కెనడా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్, కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ అమెరికాలో రహస్యంగా సమావేశమైనట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంభన నెలకొన్న తరుణంలో కొన్ని రోజుల కిందట వారిద్దరూ భేటీ అయ్యి సంక్షోభాన్ని నివారించడంపై చర్చించినట్లు బ్రిటన్‌కు చెందిన ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది. అయితే కెనడా లేదా భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ఈ సమావేశాన్ని ధృవీకరించలేదు. కాగా, ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జార్ హత్యలో భారత ఏజెన్సీల ప్రమేయంఉందని కెనడా ఆరోపించింది. ఇందుకు సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆ దేశ పార్లమెంట్‌లో అన్నారు. అలాగే భారత్ సీనియర్ దౌత్యాధికారిని కెనడా నుంచి పంపించేశారు. ఈ ఆరోపణలను భారత్‌ఖండించింది. ప్రతిగా కెనడా దౌత్యాధికారిని భారత్ నుంచి బహిష్కరించింది. మరోవైపు ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత దెబ్బతినడంతో కెనడా దౌత్యాధికారుల తరలింపుకు భారత్ ఇటీవల డెడ్‌లైన్ విధించింది. దీంతో సుమారు 30 మంది కెనడా దౌత్యవేత్తలను భారత్ నుంచి మలేషియా, సింగపూర్‌కు ఆ దేశం తరలించింది. ఈ పరిణామాల నేపథ్యంలో దౌత్య సంబంధాల పునరుద్ధరణలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలి అమెరికాలో సమావేశమైనట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసిందని బ్రిటన్ వార్తా పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది.

# న్యూస్‌క్లిక్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు




**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** చైనా నుంచి నిధులు అందుతున్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ వార్తా పోర్టల్‌లో న్యూస్‌క్లిక్' పై దర్యాప్తు సంస్థల ఉచ్చు బిగుస్తోంది. ఈ సంస్థపై తాజాగా సిబిఐ కేసు నమోదు చేసింది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపించిన సిబిఐ, న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పురకాయస్థ ఇల్లు, ఆఫీసులో బుధవారం సోదాలు చేపట్టింది. బుధవారం ఉదయం ప్రబీర్ నివాసానికి, కార్యాలయానికి చేసుకున్న సిబిఐ అధికారులు ఏకకాలంలో తనిఖీలు కొనసాగిస్తున్నారు. ఇటీవల ప్రబీర్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందాయన్న ఆరోపణలపై ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు, ఇటీవల ప్రబీర్ నివాసం సహా ఆ సంస్థ కార్యాలయం, అందులో పనిచేసే సీనియర్ జర్నలిస్టు ఇళ్లల్లో విస్తృత సోదాలు చేపట్టాయి. అనంతరం ప్రబీర్‌ను, సంస్థ హెచ్‌ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిని అరెస్టు చేశారు. వీరికి కోర్టు పోలీసు కస్టడీ విధించింది. భారత్ వ్యతిరేక ప్రచారం కోసం, దేశ సార్వభౌమత్వాన్ని భంగపరిచేందుకు న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి భారీ మొత్తాల్లో నిధులు వచ్చాయంటూ ఢిల్లీ పోలీసులు తమ ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. కొంత మంది వ్యక్తులతో కలిసి 2019 లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను అడ్డుకునేందుకు వీరు ప్రయత్నించారని ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను న్యూస్‌క్లిక్ తోసిపుచ్చింది. హింస, వేర్పాటువాదం, మరే విధమైన చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తామెన్నడూ పాల్పడలేదని, తమ వార్తా కథనాల్ని చూసినా ఈ విషయం తెలుస్తుందని పేర్కొంది.






# మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ దారుణ హత్య

**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న దేశంగా గుర్తింపు పొందిన పాకిస్థాన్ అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. కరడుగట్టిన ఉగ్రవాది ఒకరు దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని వ్యక్తులు అతణ్ని హతమార్చారు. పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని సియాల్ కోట్‌లో ఈ ఘటన సంభవించింది. ఆ ఉగ్రవాది పేరు షాహిద్ లతీఫ్. భారత్ విడుదల చేసిన మోస్ట్ వాంటెండ్ టెర్రరిస్టుల జాబితాలో అతని పేరుంది. 2016 జనవరిలో పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడికి మాస్టర్ మైండ్ అతనే. ఆ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు అమరవీరులయ్యారు. అయిదు మంది ఉగ్రవాదులు హతం అయ్యారు. జమ్మూకశ్మీర్‌లోనూ అనేక అసాంఘిక కార్యకలాపాల్లో అతని ప్రమేయం ఉంది. పోలీసులు, భద్రత సిబ్బంది, జవాన్లపై దాడులను పాల్పడ్డాడు. వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం లతీఫ్‌ను మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుగా గుర్తించింది. ఈ మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ గతంలో ఓ ప్రకటన జారీ చేసింది. అవాంఛనీయ సంఘటన నిరోధక చట్టం కింద అతనిపై కేసులనూ నమోదు చేసింది ఎన్ఐఎ. అతణ్ని బంధించడానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రయత్నాలు సాగించింది. డ్రగ్స్ సరఫరా కేసులో 1994లో జమ్మూలో నార్కొటిక్స్ అండ్ టెర్రరిజం నిరోధక విభాగం, లతీఫ్ పాకిస్థాన్‌లో జిహాదీ ఆర్మీలో చేరినట్లు ఎన్ఐఎ నిర్ధారించింది అప్పట్లో. 1999లో ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానం ఐసి 814ను ఉగ్రవాదులు హైజాక్ చేసి, ఆఫ్ఘనిస్థాన్‌లోని కాంద హార్‌కు తీసుకెళ్లిన ఉదంతం తెలిసింది. విమానం, ప్రయాణి కులను విడిచిపెట్టడానికి ఉగ్రవా దులు డిమాండ్ చేసిన వారిలో షాహిద్ లతీఫ్ ఒకడు. ప్రస్తుతం సియాల్‌కోట్‌లో ఉంటొన్నాడు లతీఫ్. బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు అతణ్ని కాల్చి చంపారు. దీనిపై ప్రత్యేక కథనం వెలువడింది. షాహిద్ లతీఫ్ హత్యోదంతాన్ని స్థానిక మీడియా నిర్ధారించింది. ఎవరు చంపారనేది ఇంకా తెలియరావట్లేదని తెలిపింది. దీంతో జాతీయ దర్యాప్తు అతడిని మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. అయితే మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఉగ్రవాదానికి సంబంధించిన కేసుల్లో లతీఫ్ 1994 నవంబరులో జమ్మూకశ్మీర్‌లో అరెస్టయ్యాడు. 16యేళ్ల పాటు భారత జైల్లో శిక్ష అనుభవించిన అతడిని 2010లో వాఘా సరిహద్దు వద్ద పాకిస్థాన్‌కు అప్పగించారు. కాగా 199లో భారత విమానాన్ని హైజాక్ చేసి అఫ్ఘనిస్థాన్‌లోని కాందహార్‌కు తీసుకెళ్లిన ఘటనలో లతీఫ్ నిందితుడిగా ఉన్నాడు. ఇదిలా ఉండగా, పాకిస్థాన్ వేదికగా ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్న టాప్ కమాండర్ ఇలా దుండగుల కాల్పుల్లో మరణించడం ఈ యేడాది ఐదో ఘటన కావడం విశేషం.

# నాందేడ్ ఆసుపత్రిలో ఆగని మృత్యుఘోష.. ఎనిమిది రోజుల్లో 108 మరణాలు

**ముంబయి,అక్టోబరు11:** నాందేడ్ ఆసుపత్రిలో గత ఎనిమిది రోజుల్లో మరో 108 మంది రోగులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆసుపత్రిలో వరుసగా రోగులుమరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. మహారాష్ట్రలోని నాందేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల మృత్యుఘోష కొనసాగుతోంది.ఇటీవల ఈ ఆసుపత్రిలో కేవలం 48 గంటల వ్యవధిలోనే 31 మంది మృతి చెందడం తీవ్ర దూమారం రేపిన విషం తెలిసిందే. ఇప్పుడు గడిచిన ఎనిమిది రోజుల్లో ఈ హాస్పిటల్‌లో మరో 108 మరణాలు సంభవించాయి. గత 24 గంట్లోనే 11 మంది రోగులు మరణించగా.. వీరిలో ఓ పసికందు కూడా ఉండటం విచారకరం. అక్టోబరు నెల ఆరంభంలో ఈ ఆసుపత్రిలో 24 గంటల్లో 24 మంది మరణించిన విషయం తెలిసిందే. వారిలో 12 మంది శిశువులున్నారు. అయితే ఔషధాల కొరత వైద్య సిబ్బంద నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రిలో రోగులు మృతిచెందుతున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. వీటిని ఆసుపత్రి యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. వారు అత్యంత విషయ మరిస్థితుల్లోనే తమ ఆసుపత్రికి వస్తున్నారని తెలిపింది.



వీరిలో కొందరు పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. ఈ వరుస మరణాలపై తాజాగా ఆసుపతి డీన్ శ్యామ్ వాకోడే మరోసారి స్పందిస్తూ ఔషధాల కొరత ఆఓపణలను తోసిపుచ్చారు.మా హాస్పిటల్‌లో ఔషధ నిల్వలు సరిపడా ఉన్నాయి. మేం మూడు నెలలకు సరిపడా మందులను అందుబాటులో ఉంచుతా సిబ్బంది కూడా రోగులకు న్నివేళలా చికిత్స అందిస్తున్నారు. ఔషధాల కొరత కారణంగా ఏరోగీ ప్రాణాలు కోల్పోవట్లేదు. వారి ఆరోగ్యపరిస్థితి మించడంతోనే చనిపోతున్నారు. ఇక మరణించిన చిన్నారుల్లో కొంతమందికి పుట్టుకతో వచ్చిన ఆరోగ్యసమస్యలున్నాయ్యి అని తెలిపారు. నాందేడ్ ఆసుపత్రిలో నవజాత శిశువులు, రోగుల మృత్యువాత పడటం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
**EXPRESSION OF INTEREST (EOI)**
(Rc. No.335/2023/F7/PH/CVO, Dt.09.10.2023)
1. Name of the Work : Private Veterinary Doctors are required for conducting 50,000/- massive ABC surgeries to stray dogs in GVMC Limits at Arilova & Narava centers
2. Sources Provided from GVMC : Shelters at Arilova & Narava centers
3. Document submission starting date : 12.10.2023
4. Last submission date : 25.10.2023
5. Date of opening tenders : 25.10.2023
Sd/- Commissioner, GVMC, VSP



## తూర్పుగోదావరి, కాకినాడ
## డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

12 గురువారం, అక్టోబర్ 2023



## జగ్గంపేటలో ఓ ప్రైవేటు ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం

### -కడుపులో సర్జికల్ క్లాత్-నిండు ప్రాణం బలి

**కాకినాడ అక్టోబర్ 11 (ప్రభాతవార్త):**

జగ్గంపేటలోని ఓ ప్రయివేటు ఆసుపత్రి వైద్యుల నిర్వాకం. మహిళకు శస్త్ర చికిత్స చేసి కడుపులో సర్జికల్ క్లాత్ వదిలేయడంతో కడుపునొప్పి రావడంతో తిరిగి ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించగా కడుపులో సర్జికల్ క్లాత్ ఉండటం గమనించారు. మహిళ పరిస్థితి విషమంగా మారడంతోకాకినాడలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు మృతురాలి స్వగ్రామం పెద్దాపురం మండలం తూర్పుపాకాల అని సమాచారం. ఈ విషయమై ఆసుపత్రి యాజమాన్యంతో మృతురాలు కుటుంబ సభ్యులు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఏదిఏమైనా అధికారులు ప్రైవేట్ ఆసుపత్రులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు వారి లైసెన్స్ లు రద్దు చేయడమే కాకుండా యాజమాన్యం పై తగు చర్యలు తీసుకుని సీజ్ చేయాలని లేనిపక్షంలో నిండు ప్రాణాలు బలయ్యే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

## ఈవీయంల మొదటి దశ తనిఖీలు

### - అక్టోబరు నెల 16 వ తేదీ నుంచి నవంబరు 5 వ తేదీ వరకు
### -కలెక్టరేట్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం
### -జాయింట్ కలెక్టరు తేజ్ భరత్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 11 (ప్రభాతవార్త)**

తూర్పు గోదావరి జిల్లాకు కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ పరికరాలను బెల్ సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో అక్టోబరు 16 నుంచి నవంబరు 5 వ తేదీ వరకు 20 రోజులు పాటు తొలి దశ ఈవీయం మిషన్ల పనితీరును పరిశీలించడం జరుగుతోందని జిల్లా జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్ తెలియజేసారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం రాజకీయ పార్టీలతో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరశింహం తో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ తేజ్ భరత్ మాట్లాడుతూ ఈ వీయం పరికరాల తొలి దశ తనిఖీలను 20 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు అన్ని అన్నిరోజులు నిరంతరాయంగా ఈవీయం పరికరాలను తొలి దశ పనితీరును ఆయా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అధికారి ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. తప్పని సరిగా ఆయా పార్టీలు వారి ప్రతినిధులను పంపాలని జేసీ తేజ్ భరత్ తెలిపారు. ఈ సమావేశంలో బిజేపీ, వైఎస్సార్ సీపీ, ఆమ్ ఆద్మీ, టీడీపీ, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




## మానవ వికాసానికి మానసిక ఆరోగ్యం కీలకం

### -గైట్ లో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం
### -సైక్రియాటిస్ట్ డాక్టర్ తేతలి రామారెడ్డి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 11 (ప్రభాతవార్త)**

మానవ వికాసానికి మానసిక ఆరోగ్యం కీలకమని తూర్పుగోదావరి జిల్లా మానసిక ఆరోగ్య కేంద్రం సైక్రియాటిస్ట్ డాక్టర్ తేతలి రామారెడ్డి అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గైట్ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆందోళన, ఒత్తిడి,నిస్పృహల నుంచి ఉపశమనం కొరకు యోగా, స్నేహితులతో గడపడం, సంగీతం వినడం వంటి వాటిని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవల్లి మాధవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.వి.ఎన్ కుమార్, గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.




## జాంధాని చేనేత చీరల తయారీని పరిశీలించిన కేంద్ర బృందం

**యు.కొత్తపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :**

జాతీయ, అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు సాధించిన, ప్రముఖ పేరెన్నిక గన్న జాంధాని చేనేత చీరల తయారీని ఇన్వెస్ట్ ఇండియా టీం సభ్యులు రాబిన్ చరియన్, నమిరా బుధవారం పరిశీ లిం చారు. మండలంలో ఉప్పాడ, గొల్ల ప్రోలు మండలం తాటిపర్తి లో జందాని చీరల తయారీ కళా నైపుణ్యాన్ని పరిశీ లించారు. ఉప్పాడ వీవర్స్ కాలనీలో చేనేత కార్మి కులతో సమావేశం నిర్వహించారు. వీటి తయారీలో ఇబ్బందులను, ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ సహకారాలు అడిగి తెలుసుకున్నారు. చేనేత జౌళి శాఖ ఏడి పెద్దిరాజు, విజయవాడ వీవర్స్ సర్వీసు సెంటర్ ఎడి హిమజా కుమార్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ పథకంలో భాగంగా పేరెన్నిక గన్న ఉత్పత్తులను ఢిల్లీ నుంచి వచ్చిన బృంద సభ్యులు పరిశీలిస్తారన్నారు. గత రెండు నెలల క్రితం జాంధాని కళా నైపుణ్యం పై జాతీయ అవార్డుకు నమోదు చేయడం జరిగిందని అందులో భాగంగానే ఇద్దరు సభ్యుల బృందం రావడం జరిగిందన్నారు. ప్రముఖ మాస్టర్ వీవర్ లొల్ల వీర వెంకట సత్యనారాయణ జాంధాని చేనేత కళ ప్రారంభం, వైభవాన్ని, ఇబ్బందులను వివరించారు. ఈ కార్యక్రమం లో మాస్టర్ రొబ్బి నటరాజ్, శిలమంతుల నరేష్ ఆసపు విశ్వేశ్వర రావు, కొత్తపల్లి దుర్గా చేనేత సొసైటీ మాజీ అధ్యక్షుడు యర్రా శ్రీనివాసరావు తదితరులు.



# నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఇళ్ళు
# గృహప్రవేశానికి శ్రీకారం

### -సామర్లకోట నుండి సిఎం జగన్ ప్రారంభం
### -సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 11 (ప్రభాతవార్త):**

పేదింటి ఆడపడుచులు సొంత ఇంటి కల సాకారం చేసే బృహత్తర కార్యక్రమాన్ని గురువారం కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట పురపాలక సంఘం ఈటీసీ జగనన్న కాలనీలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. నవరత్నాలు పెద్దలందరికీ ఇళ్ళు పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల పైన గృహాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని సామూహిక గృహప్రవేశ కార్యక్రమానికి ఈ నెల 12న గురువారం సీఎం సామర్లకోట పర్యటన నేపథ్యంలో బుధవారం రాష్ట్ర హౌసింగ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి పర్యటన సమన్వయకర్త తలశిల రఘురామ్, హౌసింగ్ జేఎండీ శివప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు జగనన్నకు చెబుదాం శిబిరం ఏర్పాటు, హెలిప్యాడ్, ఈటీసీ, జగనన్న కాలనీ, సభా వేదిక వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. అదేవిధంగా రాష్ట్ర డీఐజీ అశోక్ కుమార్, ముఖ్య మంత్రి సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ముఖ్యమంత్రి కాన్వాయ్ కి సంబంధించిన ట్రైల్ రన్ ను హెలిప్యాడ్ నుంచి ఈటీవీ జగనన్న కాలనీలో గృహ సముదాయాలు ప్రారంభం, ఫొటో స్టాల్స్ సందర్శన, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహావిష్కరణ అనంతరం సభా వేదికకు, అక్కడ నుంచి హెలిప్యాడ్ వరకు కాన్వాయ్ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పీ.శ్రీనివాసు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా జే.నరసింహ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ ఎ.రమణారెడ్డి, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎన్.వీ.వీ. సత్యనారాయణ, జే సీతారామరావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## పులుగుర్త మాల్కా వస్త్రాలకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపుకు ఓడీఓపీ ఒక చక్కని అవకాశం-కలెక్టరు మాధవీలత

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 11 (ప్రభాతవార్త):**

కేంద్ర ప్రభుత్వం ఒక జిల్లా ఒక ఉత్పత్తి ( వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ ) కార్యక్రమాన్ని చేపట్టి చేనేత రంగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా పులుగుర్త కాటన్ ఫ్యాబ్రిక్స్ ను గుర్తించడం జరిగిందని తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. దేశీయంగా తయారు చేసే సాంప్రదాయ ఉత్పత్తుల్లో భాగంగా ఒక జిల్లా ఒక ఉత్పత్తి అవార్డును వర్తింపజేయడానికి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలంలోని పులుగుర్త అనే చిన్న గ్రామం వద్ద ఉన్న పులుగుర్త చేనేత నేత సహకార సంఘంకు చెందిన మలా?, పులుగుర్త కాటన్ ఫాబ్రిక్ ఉత్పత్తి ఎంపిక చేయబడిందన్నారు. 1947 మార్చి 31 వ తేదీన పులుగుర్త చేనేత సహకార సంఘం స్థాపించబడి ఏప్రిల్ 14 వ తేదీన ప్రారంభించారన్నారు. పులగుర్త, మాచవరం, సోమేశ్వరం, కుతు కులూరు, పెడపర్తి, రామవరం, రామ కోట, అనపర్తి గ్రామాల్లో ఈ చేనేత వృత్తిని చేసే కుటుంబాలు ఈ వస్త్రాలను నేస్తున్నట్లు పేర్కొన్నారు.

మల్కా, పులుగుర్త కాటన్ ఫాబ్రిక్ దాని స్వంత సాంస్కృతిక ప్రాముఖ్యత, ప్రత్యేకమైన హస్తకళ మరియు మార్కెట్ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. మలా? వస్త్రం దాని స్థిరమైన మరియు పర్యావరణ అనుకూల ఉత్పత్తి ప్రక్రియకు ప్రసిద్ధి చెందినట్లు కలెక్టరు తెలిపారు. ఇది స్థిరమైన మరియు పర్యావరణ అనుకూల వస్త్ర ఉత్పత్తిని ప్రోత్సహించ డానికి సాంప్రదాయ కళాకారులు మరియు డిజైనర్లను కలిగి ఉన్న వికేంద్రీకృత విధానాన్ని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. మలా? చీరల అంచులు ఎంతో ప్రత్యేకతను కలిగిఉండటమే కాకుండా తక్కువ బరువు ఉండటంతో వినియోగంలో ఎంతో మంది ఆసక్తి చూపడంలో ప్రసిద్ధి చెందిందన్నారు. చక్కటి రంగల కలయికతో అనుకూలమైన ధరలతో అందుబాటులో ఉండటం ఈ చీరల, వస్త్రాల ప్రత్యేకత అని పేర్కొన్నారు. స్థానిక వస్త్రాల పై ఆధారపడిన సాంప్రదాయ చేనేత పద్ధతులను సంరక్షించడం, నేత కార్మికుల జీవనోపాధికి మద్దతు ఇవ్వడం మరియు స్థిరమైన మరియు పర్యావరణ అనుకూల వస్త్ర ఉత్పత్తిని ప్రోత్సహించడంలో సొసైటీ కీలక పాత్ర పోషిస్తుందని, వారికి అండగా ప్రభుత్వం నిలబడి ఆర్థిక భరోసాను అందిస్తుందన్నారు.



290 పైగా చేనేత కుటుంబాలు ఈ వృద్ధి పై ఆదారపడి జీవనం సాగిస్తూ ప్రతి ఏటా 1 కోటి రూపాయలకు పైగా వ్యాపారాన్ని ఎగుమతులు, వివిధ ప్రదేశాల్లో ప్రదర్శనల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. విలువ ఆధారిత పెంపు చేసే దిశలో ఈ ఉత్పత్తులకు ప్రత్యేకత ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతోందన్నారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి అనే కార్యక్రమం మల్కా చేనేత వృత్తి దారులకు ఎంతో సహాయకారంగా నిలుస్తోందని కలెక్టరు డా. కే. మాధవీలత పేర్కొన్నారు. ఇది ఒక చక్కటి అవకాశమని ఈ ఉత్పత్తులను కొనసాగించడానికి ఎంతో దోహదపడుతుందని కలెక్టరు అభిలాషను వ్యక్తం చేసారు. భవిష్యత్తు తరాలు ఈ వృత్తిలో కొనసాగడానికి ఓడిఓపి చేదోడుగా నిలుస్తుందనడంలో సందేహం లేదన్నారు. పులుగుర్త మల్కా శారీల, ఇతర ఉత్పత్తులు నాణ్యతా ప్రమాణాలను కొనసాగించడంలో ఓడీఓపీ ఎంతో తోడ్పడుతుందన్నారు. మార్కెటింగ్ సౌకర్యాలు జాతీయ అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తో పాటు ఆయా కుటుంబాలు మరింత ఆర్థిక బలోపేతం అవ్వడంతో పాటు మన దేశ,ప్రాంత సాంప్రదాయ ఉత్పత్తులకు తగిన గుర్తింపులు ఇవ్వడం సాధ్య పడుతుందన్నారు. ఈ దిశలో కేంద్రప్రభుత్వం చేపట్టిన ఓడీఓపీ పథకం ద్వారా పులుగుర్తి వస్త్రాలకు మంచి ఆదరణ రానున్న రోజుల్లో లభించనున్నట్లు పేర్కొన్నారు.

# సమస్యలు లేని రాష్ట్రం కోసమే
# జగనన్నకు చెబుదాం అమలు

### రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి తానేటి వనిత.

**తాళ్ళపూడి అక్టోబర్ 11 (ప్రభాతవార్త):**


ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కాకుండా ఇంకా ప్రజల అవసరాలు తెలుసు కొనెందుకు జగనన్న కు చెబుదాం అనే కార్య క్రమాన్ని నిర్వహిస్తూ సమస్యలు లేని ఆంధ్రప్రదేశ్ గా చేయాలన్నదే ఈ కార్యక్రమ ఉద్దేశమని రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి డా. తానేటి వనిత అన్నారు. ప్రజలకోసం ఆలోచన చేసే ముఖ్యమంత్రి జగన్ తప్ప దేశం లోనే మరే ముఖ్యమంత్రి లేరని మంత్రి పేర్కొన్నారు. జగనన్నకే

మిగతా 7 లో



## పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం.. అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ...

**అమలాపురం రూరల్, అక్టోబర్ 11, (ప్రభాతవార్త):**



పోషక విలువలు కలిగిన పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ భరత లక్ష్మి పేర్కొన్నారు. అమలాపురం రూరల్ మండలం పేరూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె పర్యవేక్షించారు. తొలుత జగనన్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ పరిశీలించారు. కంటి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీసారు. రోగులకు ఎంతో ఓపిగ్గా వైద్య పరీక్షలు చేస్తున్న కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ చరిష్మాను అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఐసీడీఎస్ అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్స్ ను కూడా ఆమె సందర్శించారు. ఆ స్టాల్స్ లో ఏర్పాటు చేసిన ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు, పోషక విలువలతో కూడిన పిండి వంటలను ఆమె పరిశీలించారు. బాలామృతం పిండితో ప్రత్యేకంగా తయారుచేసిన కేక్ ను ఆమె రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దంగేటి డోలమణి రుద్ర, గ్రామ సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్, ఈఓపీఆర్డీ జి మల్లిఖార్జునరావు, పంచాయితీ కార్యదర్శి ఆర్ ఎస్ఎస్ సూరపరాజు, పేరూరు పిహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ శాంతిలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్వైజర్ అన్నపూర్ణ, పీహెచ్సీ సూపర్వైజర్ కామేశ్వరరావు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు లేని రాష్ట్రం కోసమే జగనన్నకు చెబుదాం అమలు

మొదటి పేజీ తరువాయి

చెబుదాం అనే మండల స్థాయి కార్యక్రమాన్ని బుధవారం మండలం లోని బల్లిపాడు కాకర్ల కళ్యాణ మండపమ్ లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాధవి లత అద్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి హోమ్ మంత్రి వనిత ముక్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ, గడప గడప అనే కార్యక్రమాన్ని పార్టీ ప్రజా ప్రతినిధులు ద్వారాను, జగనన్న కు చెబుదాం అనే కార్యక్రమాన్ని అధికార్లు ద్వారా నిర్వహిస్తున్నా మన్నారు. ప్రతీ మండలం లోను ఇటువంటి కార్యక్రమం చేపట్టి ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నా మన్నారు. జిల్లా కలెక్టర్ మాధవి లత సమక్షం లో ఆర్జీలను తీసుకుని స్పందన మాదిరిగానే ఆయా శాఖ అధికారులను పిలిచి పరిష్కారాలకు చర్యలు తీసుకున్నారు. ఆర్జి దారులకంటే ముందున్న నాయకులు కలక్టర్ కోసం దూరంగా వెళ్లకుండా మండలానికి వస్తున్నారు ఎప్పటినుండో పరిష్కారం కానీ తమ సమస్యలు కు పరిష్కరించు కోవచ్చని వచ్చిన ప్రజలకంటే ముందు నాయకులే తమ ప్రాంత వాసుల వెంట పెట్టుకుని గ్రామ అభివృద్ధి అర్జీలు అధికారులకు ఇవ్వటం మండల స్థాయి జె.కె.సి కార్యక్రమం లో కనబడింది. చాలా సేపు నాయకులే అర్జీలు కు ముందుండటం తో సాధారణ ప్రజలు ఒకింత అసహనానికి గురయ్యారు. కార్యక్రమం పూర్తి కాకుండానే కలెక్టర్, మరియు మంత్రి వనిత వేరే కార్యక్రమానికి వెళ్లడం తో మిగతా కార్యక్రమం డిఆర్వో వంటి అధికారులు నిర్వహిం చారు. అర్జీలు తెచ్చిన వారికి స్వయంగా కలెక్టర్ కు చెప్పలేకపోయామన్న నిరాశ మిగిలింది. ఎప్పటి నుండో పరిష్కారం కానీ సమస్యలతో పాటు దాదాపు 100 మంది అర్జీలు అందచేశారు. పెద్దేవం, వేగేస్వరపురం, గ్రామం నుంచి నాయకులు కూడా అర్జీలు అందచేశారు. తిరుగుడుమెట్ట ఎంపిటిసి భర్త రవి తమ గ్రామం లో హై స్కూల్ స్థాయి పెంచాలని ఆర్జి ఇచ్చారు. వేగేస్వరపురం సర్పంచ్ కె. రామారావు పంచాయతి లకు 15 ఫైనాన్స్ నిధులు విడుదల చేయాలని కోరుతు ఆర్జి ఇచ్చారు. మహిళ సర్పంచుల బదులు వారి బంధువులు పరిపాలన చేస్తున్నారని ఒక ఆర్జి వచ్చింది. వేగేస్వరపురం పంపింగ్ స్కీం నిర్వహణ పై ఫిర్యాదు చేస్తూ ఒక ఆర్జి ని ఆయకట్టు రైతులు కలెక్టర్ కు అందచేశారు. చాలా గ్రామాల నాయకులు తమ గ్రామం లో అభివృద్ధి కి సంబంధించిన పనులు ను కూడా జె.కె.సి లో అర్జీలు గా ఇచ్చారు. ఎస్సి వర్గి కరణ అంశాన్ని అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని పెద్దేవం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు వినోద్ ఓ ఆర్జిని మంత్రి వనితకు అందచేశారు. పెద్దేవం గ్రామం లో చెరువు పూడిక, ఎస్సి కమ్యూనిటీ హాల్, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోరుతూ గెద్దం భాస్కర్ ఓ ఆర్జి ఇచ్చారు. నుతంగి సురేష్ తదితరులు అన్నదేవరపేట నుండి 90 రోజుల నాటి ధరఖాస్తు దారులకు ఇంటి స్థలాలు కేటాయించాలని ఆర్జి ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సి .యశ్వంత్ కుమార్, డిఆర్వో జి. నరసింహులు, జిల్లా పరిషత్ వైస్ ఛైర్ పర్సన్, పోసిన శ్రీలేఖ,జిల్లా అధికారులు సీపీఓ ఎ. ముఖలింగం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరా వు, డీఈఓ ఎస్ అబ్రహం, ఎల్డీయం డీబీ ప్రసాద్, డ్వామా పి.డి..పి జగదాంబ, హౌసింగ్ పిడి.. పరశురామ్, డిఓహెచ్ఓ ఎస్టీజీ సత్యగోవిందం, డిపిఓ సత్యనారాయణ డిఎల్డిఓలు

వీణాదేవి, డిటి డబ్ల్యూఓ జ్యోతి, డిఎస్ఓ పి. విజయ భాస్కర్, ఎస్ఈ ఆర్డబ్ల్యూఎస్ బాలశంకర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పలువురు జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ఇంజనీరింగ్ లో "క్యాన్సర్ " పై అవగాహన

**గండేపల్లి అక్టోబర్ 11 (ప్రభాతవార్త):**



ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపౌర్మెంట్ అండ్ గ్రీవెన్స్ సెల్ అధ్వర్యంలో డాక్టర్ తరుణ్ గోగినేని,ఛీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్ అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ సర్జికల్ ఆంకాలజి, రాజమండ్రి జి.ఎస్.ఎల్ ట్రస్ట్ క్యాన్సర్ హస్పిటల్ మహిళా విద్యార్థినులకు బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహనా సదస్సును కళాశాల ఛైర్మన్ డాక్టర్ పి కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిఎస్ఎల్ ఎంఎస్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ గోవిందరాజ్ కుమార్ పాల్గొన్నారు.ఛైర్మన్ కృష్ణారావు మాట్లాడుతూ మహిళా విద్యార్థునులకు విద్యతో పాటు వారి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి అవగాహన కలిగించే విధంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతూ, క్యాన్సర్ అంటే ఏమిటి, అది ఎన్ని రకాలుగా ఉంటుంది, అందులో వుండే దశలు వాటికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చిస్తూ విద్యార్థులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్.వి. హరనాధ్ బాబు,ఎమ్. సతీష్,డాక్టర్ కె. సత్యనారాయణ డాక్టర్ జి. నరేష్ కళాశాల ఉమెన్ ఎంపౌర్మెంట్ అండ్ గ్రివెన్స్ సెల్ కొ అర్డినేటర్లు, వివిధ విభాగాధిపతులు మహిళా విద్యార్థునులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలి
### -ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

**గండేపల్లి అక్టోబర్ 11 (ప్రభాతవార్త):**

జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు సూచించారు.గండేపల్లి మండలం నీలాద్రి రావు పేటలో సర్పంచ్ ములంపాక సురేష్ బాబు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ముఖ్యఅతిథి హాజరయ్యారు.వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఎంపీపీ చలగళ్ళ దొరబాబు, కందుల చిట్టిబాబు, జెసిఎస్ మండల కన్వీనర్ తాళ్లూరి మధు కుమార్, కేతిన బాబి, ఎంపిడిఓ వెంకట్రామన్, డాక్టర్ సౌమ్య, మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు నీలాద్రి రావు పేట గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన...చందన

ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడమే వైయస్సార్ ప్రభుత్వ లక్ష్యం .

**కడియం అక్టోబర్ 11, ప్రభాతవార్త:-**

కడియం మండలం దుళ్ల గ్రామం ఎస్సీ పేటలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన చందన.దుళ్ల గ్రామంలో రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేసిన రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్మన్ మరియు రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్,దుళ్ల గ్రామం ఎస్సీ పేటలో జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.22 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న 60 వేల లీటర్ల కెపాసిటీ గల రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు, 16 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులకు గడపగడపకు వచ్చే నిధులతో శంకుస్థాపన చేశారు. దుళ్ల గ్రామం బీసీ కాలనీలో జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా గ్రామంలో రూ.31 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణంతో పాటు తాగునీటి పైపులైన్ల ఏర్పాటు మరియు పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా ప్రాధాన్యమిస్తూ నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఉపసర్పంచ్ తోకల శ్రీనివాస్, తాతపూడి బాబి బాబి,ఎంపీటీసీ కట్టుంగ నాగరాజు, ముసునూరి రామచంద్రం, ఎస్సీ పేటలో సచివాలయం ఒకటి కన్వీనర్ సన్నపు బ్రహ్మానందం,వార్డ్ మెంబర్లు సుధాకర్ ,వెంకట్రావ,బీసీ కాలనీ కన్వీనర్ జలగం గంగాధర్. వార్డు మెంబర్లు నాగమణి. శివ కుమార్. అడ్డగళ్ళ దుర్గాప్రకాష్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## ఆదిత్య ఇంజనీరింగ్,ఫార్మసి కళాశాలలకు "రసస్వాద" ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డులు
### -ఉపాధ్యాయులు, విధ్యార్థుల కృషి ఫలితమే
### -ఆదిత్య వైస్ ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి

**గండేపల్లి అక్టోబర్ 11 (ప్రభాతవార్త):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ (క్వాలిటీ అస్సూరెన్స్ సెల్) విభాగం ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన "రసస్వాద" ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఫార్మసి కళాశాలలు అవార్డులు గెలుపొందినట్లు వైస్ ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. మెరుగైన విద్యాప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్న న్యాక్ (ఎ., ఎ-ప్లస్., ఎ-ప్లస్ ప్లస్) గుర్తింపు పొందిన విద్యాసంస్థలు,నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్ ఎన్.ఐ.ఆర్.ఎఫ్. లో ర్యాంకులు సాధించిన విద్యా సంస్థల ప్రతినిధులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ చేతులమీదుగా అవార్డులు అందజేసినట్లు సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రిన్సిపాల్ సెక్రటరీ జె.శ్యామలరావు,ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి,ఐఐటీ శ్రీ సిటీ చిత్తూర్ ఛైర్మన్ ఎం.బాలసుబ్రహ్మణ్యం,ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ కె.రామమోహనరావు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి సారథ్యంలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల (న్యాక్ - ఎ-ప్లస్ ప్లస్) ప్రిన్సిపాల్ . డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి,డీన్. డా. జి. సురేష్, ఆదిత్య ఫార్మసీ కళాశాల (న్యాక్ -ఎ ) ప్రిన్సిపాల్ డా. డి. సతీష్ కుమార్, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాల (న్యాక్ - ఎ) ప్రో. బి. వైదేహి అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థలకు చెందిన కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వ 'రసస్వాద" ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం ఆనందంగా ఉందన్నారు.ఉపాధ్యాయులు విధ్యార్ధుల సమిష్టి కృషి ఫలితంతోను, యాజమాన్యం నేటి పోటీ ప్రపంచంలో అత్యాధునిక సాంకేతిక టెక్నాలజీ పరిజ్ఞానంతో అందిస్తున్న విధ్యాఫలితమే నని సంతృప్తి వ్యక్తం చేశారు.




## టీడీపీ అధికారంలోకి వస్తే భవిష్యత్ కు గ్యారంటీ..
### ఇంచార్జ్ ఆనందరావు భరోసా...

**అమలాపురం రూరల్, అక్టోబర్ 11, (ప్రభాతవార్త):**

రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే భవిష్యత్ కు గ్యారంటీ ఉంటుం దని ఆ పార్టీ అమలా పురం నియోజకవర్గ ఇంచార్జ్ అయితా బత్తుల ఆనందరావు భరోసా ఇచ్చారు. అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి, పేరూరు, బండారులంక గ్రామా ల్లో బుధవారం నిర్వ హించిన బాబుతో నేను, భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమాల్లో ఆనందరావు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగా నిలిస్తే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే అమలుచేసి పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. అనంతరం రచ్చబండ, యూనిట్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, రూరల్ మండల అధ్యక్షులు మల్లుల పోలయ్య, మాజీ జడ్పీటీసీ చింతా శంకరమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ బడుగు సత్యనారాయణ, చొల్లంగి సాయిబాబు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, పొలమూరి ధర్మపాల్ , మందా గెద్దయ్య, ఉర్రింకి బుజ్జి, పిచ్చిక శ్యామ్, పుచ్చల వరదరాజులు, నామన దుర్గారావు, ఆకుమర్తి రమేష్, గుమ్మడి బ్రహ్మాజీ, కుడిపూడి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తికి అందించిన సేవలు మరువలేనివి-ఎమ్మెల్యే కొండేటి..

**అంబాజీపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త..**

ఉపాధ్యాయ వృత్తితో పాటు,యూటీఎఫ్ సంఘ అభివృద్ధికి బూడిద లక్ష్మీపతి అందించినసేవలు మరువలేనివని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట జెడ్పీటీసీ సభ్యురాలు బూడిదవరలక్ష్మి భర్త విశ్రాంత ఉపాధ్యాయుడు లక్ష్మీపతి ఆకస్మిక మృతి పట్ల ఎమ్మెల్యే కొండేటి విచారం వ్యక్తం చేశారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్సీపీ మండల శాఖఅధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు అధ్యక్షతన సంతాప సభను బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ ఆప్యాయంగా పలకరించడమేకాకుండా ఉపాధ్యాయ వృత్తిలోను రాణించి అందరి మనస్సులో సుస్థిర స్థానంసంపాధించుకున్నారన్నారు. అంతకుముందు లక్ష్మీపతి చిత్రపటానికి నివాళ్లర్పించిఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి శ్రద్ధాంజలిఘటించారు. సంతాప సభలో ఎంఈఓ-2 మోకా ప్రకాష్, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, బ్రాహ్మణకార్పోరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నాగవరపు నాగరాజు,ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, ఉందుర్తి నాగబాబు,చింతపల్లి వెంకటేశ్వరరావు, కాండ్రేగుల గోపాలకృష్ణ, కోట విజయరాజ్, వీరిన గోపాలం, బొర్రా రమేష్, రొక్కాల బాపూజీ, నాగాబత్తుల శశి తదితరులుపాల్గొన్నారు.



## జెడ్పీటీసీ సభ్యురాలికి పతీవియోగం.

**అంబాజీపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త..**



అంబాజీపేట మండల జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మికి పతీవియోగం కలిగింది. ఆమె భర్త విశ్రాంత ఉపాధ్యాయుడు,యూటీఎఫ్ నాయకులు బూడిద లక్ష్మీపతి (63) మంగళవారం రాత్రి మృతి చెందారు.గత మూడు వారాలుగా ఆనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మీపతి హైదరాబాద్ లోచికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు బుధవారం చెప్పారు.లక్ష్మీపతికి భార్య జెడ్పీటీసీ వరలక్ష్మి, ఇరువురు కుమారులు ఉన్నారు. లక్ష్మీపతి 31 డిసెంబర్ 2019 న ఉద్యోగ విరమణ పొందారు. అతనిమృతి పట్ల స్వగ్రామమైన గంగల కుర్రులో విషాదచ్ఛాయలు అలుము కున్నాయి. ఆయన మృతి చెందిన వార్త తెలియడంతో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు గంగల కుర్రుకు చేరుకుని లక్ష్మీపతి మృతదేహానికి నివాళులర్పించారు.పతీవియోగంతో బాధపడుతున్న వరలక్ష్మిని ఎంపీపీ దొమ్మేటి వెంకటశ్వరరావు, ఎఎంసీవైస్ ఛైర్మన్ నాగవరపు నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, సర్పంచ్కాండ్రేగుల శ్రీనివాస్, ఎంపీటీసీ నెల్లి పండు,వైఎస్సార్సీపీ నాయకులు కొండేటివెంకటేశ్వరరావు, మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు,పలు మండలాల జెడ్పీటీసీలు, గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు,సొసైటీ అధ్యక్షులు, వివిధ పార్టీల నాయకులు, స్థానికులు పరామర్శించి మనోధైర్యం కల్పించారు. లక్ష్మీపతి మృతదేహానికి పలువురు నివాళ్లర్పించారు.

## గణపతి నవరాత్రుల సందర్భంగా అన్న సంతర్పణలు

**యానం అక్టోబర్ 11, ప్రభాత వార్త:**

యానం నియోజకవర్గం యానాం పిల్లారాయర్ అలయం వద్ద,బీమ్ నగర్ గ్రామంలో గణపతి నవరాత్రులు సందర్భంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యానం పిల్లరాయ వీధిలో వేంచేసి ఉన్న పిల్లా రాయర్ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ హాజరై ప్రారంభించారు. పరిపాలనాధికారి మునిస్వామి, ఎస్పి రఘునాయుగం, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 6000 మంది పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.అదేవిధంగా బీమ్ నగర్ వద్ద మల్లాడి సత్తిబాబు, గుత్తుల రామారావు,బిజెపి యానాం మండల ప్రెసిడెంట్ కనకాల రాజు ,మల్లాడి బీరాస్వామి, లంక చంద్రరావు తదితరులు పాల్గొన్ని ఈ అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నల్లా రాము , ఎస్ ఆర్ ఎమ్ టి మూర్తి, పులగుర్త శ్రీను , కాకి నాగేశ్వరరావు, కోడి శ్రీను ,కుక్కల వెంకన్న లు ముఖ్య అతిథులను సత్కరించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు.



## యానాంను ఆదర్శ నియోజక వర్గం గా తీర్చిదిద్దడమే లక్ష్యం..
### కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం
### -ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్

యానాం:యానాం నియోజక వర్గంలో మౌళిక సదుపాయాల కల్పన తో పాటు నాణ్యత తో కూడిన విద్య, వైద్య సౌకర్యాలు ను కల్పించి ఆదర్శ నియోజక వర్గం గా తీర్చిదిద్దడమే లక్ష్యం గా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పేర్కొన్నారు. బుధవారం కోట్లాది రూపాయలు ఖర్చు తో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కనకాలపేట వాటర్ వర్క్స్ వద్ద రూ. 55లక్షల 54 వేల తో నిర్మించే వాటర్ స్టోరేజ్ సంపు కు, గోపాల్ నగర్ లో అంబేద్కర్ విజ్ఞాన్ భవన్లో రూ.25 లక్షల తో టాయిలెట్స్ నిర్మాణానికి , అంబేద్కర్ విగ్రహానికి స్టై యన్లేస్ స్టీల్ మెట్ల నిర్మాణంకు, రూ.30 లక్షల తో గోపాల్ నగర్ వాటర్ ప్లాంట్ అభివృద్ధి పనులకు, రూ.27లక్షల 42 వేలతో కామరాజ్ నగర్ సిసి రోడ్ కు, రూ.12 లక్షల తో మెట్టకురు వాటర్ వర్క్స్ పనులకు, రూ.15 లక్షల 48 వేల తో రక్ష హరి కృష్ణ కొలనీ లో సీసీ రోడ్ నిర్మాణానికి, రూ.46 లక్షల 92 వేల తో ఎంజీజి బిహెచ్ స్కూల్ రెండవ ఫ్లోర్ నిర్మాణానికి, రూ.25 లక్షల24 వేల తో ఎస్ టి పిపి జూనియర్ కాలెజి లో ఫిజిక్స్ లాబ్, మెడిటేషన్ హల్, ఎంట్రన్స్ ఆర్చ్, కాంపౌండ్ వాల్, డ్రైన్ నిర్మాణానికి భూమి పూజ చేసారు. అదే విధంగా రూ.7 లక్షల తో టైడల్ లాక్ నుంచి శివం బాత్ వరకు ఉన్న అసంపూర్తి గా ఉన్న మిగిలి పోయిన వాక్ వే నిర్మాణనికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఒ మునిసామి, పిడబ్ల్యుడి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్..... సీఐ షణ్ముగం, నాయకులు పాల్గొన్నారు.



## ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలు



### - ప్రభుత్వ విప్ చిర్ల

రావులపాలెం, అక్టోబరు 11 (ప్రభాతవార్త) :

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో బుధవారం ఆయన పలు అభివృద్ధి కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో రూ.42 లక్షలతో నిర్మించిన 2వ గ్రామ సచివాలయ భవనం,రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనం, రూ.20.50 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ భవనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం రూ.40 లక్షల రుడా నిధులతో అభివృద్ధి చేయనున్న పార్కు పనులకు శంకుస్థాపన చేసారు. అలాగే స్థానిక ఎస్.ఎస్.ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ప్రారంభించి అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కర్రి లక్ష్మీ వెంకట నాగదేవి, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ కొక్కిరిగడ్డ లక్ష్మీ, ఉప సర్పంచ్ కొవ్వూరి వెంకట కనకదుర్గారెడ్డి, మల్లిడి లావణ్య, మల్లిడి రామిరెడ్డి, కర్రి నాగిరెడ్డి, కర్రి వీర్రెడ్డి, కొక్కిరిగడ్డ నరసింహమూర్తి, ఎంపీడీవో జి. రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ నుండి వైసీపీలోకి చేరికలు :**

ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైసీపీలో చేరారు. గ్రామానికి చెందిన బండి ఆదినారాయణ, బండి అంకమ్మ, శీలం గోపి, శీలం మంగ, సజ్జు కనక మహాలక్ష్మి, సజ్జు మహేష్, సజ్జు షాలోన్, బండి రమేష్, మండి దివ్య, సజ్జు వెంకమ్మ, మానే దేవి, శీలం వెంకటరావు తదితరులు పార్టీలో చేరగా వారికి జగ్గిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## జనం మెచ్చిన పాలన అందిస్తున్న జగన్...రాపాక.

మామిడికుదురు.అక్టోబర్11 ప్రభాతవార్త.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం రాజోలు మండలం శివకోటి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రదరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత జనం మెచ్చిన పాలన అందిస్తున్నారన్నారు. గ్రామంలో స్థానిక మహిళలు ఎమ్మెల్యేకి హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకుడు రాపాక వెంకట రామ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ వైసిపి ముఖ్య నాయకులు, సచివాలయ అధికారులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కాలభైరవ విశ్వాగ్ని శాంతి స్థూపం ప్రారంభం

అమలాపురం టౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త.



స్టానిక విద్యుత్ నగర్ లో ఆదిశేష నిలయము నందు నిర్వహిస్తున్న షోడశరాత్రి పితృదేవతా పూజామహోత్సవాలలో భాగంగా పద్నాల్గోవరోజు 14 అడుగుల శ్రీ కాలభైరవ విశ్వాగ్ని శాంతి స్థూపాన్ని ప్రముఖ జ్యోతిష్య నిపుణులు బ్రహ్మశ్రీ వేము శివ కుమార్ ప్రారంభించారు. శివ కుమార్ ప్రోత్సాహంతో ఆస్ట్రేలియాకు చెందిన కంఠమణి ప్రభాకర్ విశ్వాగ్ని శాంతి స్థూపానికి 40 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా స్థూపానికి ప్రత్యేక పూజాదికాలను నిర్వహించిన శివ కుమార్ మాట్లాడుతూ మహాలయ అమావాస్య రోజు పితృలకు ప్రేతత్వ విముక్తి కొరకు, పితృదేవతల అనుగ్రహాన్ని ఆర్థిస్తూ క్రతువును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టణానికి చెందిన ఓ అజ్ఞాత కుటుంబం 25 వేలు, మోపిదేవి విశ్వేశరరావు 16 వేలు, అన్నదానం నిమిత్తం అజ్ఞాత భక్తుడు 14 వేలు, నిమ్మన బాలాజీ 10 వేలు, అడపా వెంకట సుబ్రహ్మణ్యం 7 వేలు, సలాది దొరయ్యానాయుడు (మాష్టారు) 5 వేలు, వేము శివకుమార్ 5 వేలు, ఈతకోట సత్యన్నారాయణ, చిక్కం జయలక్ష్మి, చవటపల్లి శ్రీనివాసరావు 3 వేల రూపాయల చొప్పున కార్యక్రమానికి విరాళాలు అందించారు.

## ఎంపీపీ నాగబాబును పలువురు పరామర్శ

జగ్గంపేట/గండేపల్లి అక్టోబర్ 11 (ప్రభాతవార్త):

జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు తండ్రి నాగేశ్వరరావు మృతి చెందటంతో ఆయన కుమారులు నాగబాబు, సాయిబాబు, శ్రీనుబాబులను బుధవారం పలువురు పరామర్శించారు. తుని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాయల్ కుసుమంచి సత్యనారాయణ, తేటగుంట కృష్ణ, వైయస్సార్ పార్టీ యువ నాయకులు జాస్తి వసంత్, అడబాల ఆంజనేయులు, బొబ్బర శివకుమార్, జగ్గంపేట, గండేపల్లి మండలాలలోని ఆర్యవైశ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు, పలు పార్టీల ప్రజాప్రతినిధులు పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.



## కేంద్రం కౌలు రైతులను గుర్తించాలి ...

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ...

అమలాపురం టౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం షాదీఖానా భవనంలో రాష్ట్ర కౌలు రైతుల సదస్సు జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ కౌలు రైతులు లేకుండా ఏ వ్యవసాయం సాగడం లేదు. రైతులను గుర్తించడానికి కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు.కౌలు వ్యవసాయాన్ని గుర్తించము అనే దుర్మార్గమైన ప్రభుత్వం కేంద్రంలో పాలన సాగిస్తుందని మండిపడ్డారు.రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని, స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తామని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల అప్పులు, ఆత్మహత్యలు రెట్టింపు అయ్యాయన్నారు. కేంద్రం అసమర్థత, చేతకానితనం, వివక్షత వల్ల కౌలు రైతులకు అన్నింటా అన్యాయం జరుగుతుందన్నారు. పంట రుణాలు, ప్రభుత్వ పథకాలు అందక రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. తీవ్ర సంక్షోభంలో ఉన్న కౌలు వ్యవసాయాన్ని ఆదుకోవాలంటే తక్షణమే వారికి కనీస గుర్తింపు ఇవ్వాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం కూడా వీరిని గుర్తించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని ధ్వజమెత్తారు. కనీస గుర్తింపు కార్డులు ఇవ్వకుండా అన్యాయం చేస్తుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కౌలు రైతులను ఆదుకోవడానికి చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేశారు.యజమాని సంతకం తప్పనిసరిగా ఉండాలనే నిబంధన ఉండటంతో గుర్తింపు కార్డులు అందడం లేదన్నారు. నేపథ్యంలో ప్రభుత్వం గ్రామ . కౌలు రైతుల హక్కులు పరిరక్షణ గుర్తింపు కోసం పనిచేయకపోతే జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తామని హెచ్చరించారు. కౌలు రైతుల పోరాటాలకు సిపిఎం అండగా ఉంటుందని, వారి సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ముఖ్య అతిథి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కౌలు రైతుల సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అంతా శాసనమండలిలో చర్చించామన్నారు. మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు చేసినప్పుడు ప్రతిఘటించిన రైతాంగం ఏడాది పాటు పోరాటం చేసిందని గుర్తు చేసారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించడంలో, వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో చెప్పాలన్నారు. సిసిఆర్ కార్డులు ఇవ్వాలంటే భూ యజమాని సంతకం నిబంధన ఎందుకు పెట్టారో చెప్పాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సాగునీరు సక్రమంగా అందడం లేదన్నారు. డ్రైన్లు, స్లూయిజులు మూసుకుపోయాయన్నారు. అక్రమ ఆక్వా చెరువుల వలన పంటలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణం స్పందించి రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు

అంద్ర మాల్యాద్రి, కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు, రాష్ట్ర నాయకులు

మిరియం వెంకటేశ్వర్లు,శ్రామిక మహిళా నాయకురాలు కే.కృష్ణవేణి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్. బలరాం, టి. నాగ వరలక్ష్మి , జి. దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కుడిపూడి రాఘవమ్మ, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి పి. రామచంద్రరావు, జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, రైతు స్వరాజ్య వేదిక నాయకులు జి.బాబూ, పశ్చిమగోదావరి జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు ఎం.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ పేటలో అభివృద్ధి పనులు

గోకవరం అక్టోబర్ 11ప్రభాత వార్త

గోకవరం గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆదేశాల మేరకు ఎస్సీ పేటలో అభివృద్ధి కార్యక్రమాలు గోకవరం గ్రామంలో రెండో వార్డు 17వ వార్డు మెంబర్లు జయమ్మ మందపాటి సతీష్ వార్డుల్లో డ్రైనేజీలకు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఇమ్మీడియేట్లిగా ఆ రెండు వార్డులోని పంచాయతీ నిధులతో డ్రైనేజీలో వేయించమని చెప్పడం జరిగింది ఈ రోజున ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు సర్పంచ్ బుజ్జి ఎంపీటీసీ రాంప్రసాద్ బిజీ రాజు మెంబర్లు జయమ్మ మందపాటి సతీష్ వార్డులోని ప్రజలు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది




## ఇంగ్లాండులో ప్రశంసా పత్రం అందుకున్న డాక్టర్ చింతా రోహిత్.

ఆత్రేయపురం, అక్టోబర్ 11( ప్రభాతవార్త )



కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామానికి చెందిన చింతా మోహిత్ కృష్ణ ఇంగ్లాండ్ లో ఎన్ హెచ్ ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రముఖ సాల్ట్ ఫ్రెడ్ రాయల్ అధునాతన హాస్పటల్ లో అందించిన ఉత్తమ వైద్య సేవలకు గాను ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు ఆన్లైన్ ద్వారా విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మోహిత్ మాట్లాడుతూ తాను ఇంగ్లాండులో ఫిజియోథెరపీ వైద్య విద్యను అభ్యసించి ఈ గౌరవాన్ని పొందటం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇంగ్లాండులో వైద్య సేవలను అందించటానికి హెచ్ సి పిసి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపీ ల నుండి సభ్యత్వం పొందినట్లు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు.

## మేల్కొన్నారు...

### వార్త కథనానికి స్పందన...



అమలాపురం రూరల్, అక్టోబర్ 11, (ప్రభాతవార్త):

ఉన్నతాధికారులు సీరియస్ అవ్వకముందే గ్రామ పంచాయితీ అధికారులు మేల్కొన్నారు. సమాచార హక్కు చట్టం బోర్డులో తప్పులను సరి చేస్తున్నారు. ఎంపీడీవో సాక్షిగా చట్టంలో తప్పుడు సమాచారం అంటూ వార్త దినపత్రిక జిల్లా ఎడిషన్లో బుధవారం ప్రచురితమైన కథనానికి గ్రామ పంచాయితీ అధికారులు స్పందించారు. ఆయా గ్రామ పంచాయితీల వద్ద ఏర్పాటుచేసిన సమాచార హక్కు చట్టం బోర్డుల్లో అప్పిలేట్ అధికారిగా కొనసాగుతున్న గత ఎంపీడీవో కేవీ ప్రసాద్ పేరును తొలగించి ఆ స్థానంలో ప్రస్తుత ఎంపీడీవో జే వెంకటేశ్వరరావు పేరును చేర్చారు. ఆయన సెల్ నెంబర్ తో సహా అప్పిలేట్ అధికారిగా వెంకటేశ్వరరావు పేరును సమాచార హక్కు చట్టం బోర్డుపై ప్రచురించారు.

## రాజకీయ కుట్రతోనే చంద్రబాబు అరెస్ట్ -మాజీ ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ అక్టోబర్ 11 (ప్రభాతవార్త):

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో వైసిపి పార్టీకి నూకలు చెల్లాయని, జగన్ రెడ్డి పెట్టే, బెడా సర్దుకుని బెంగుళూరు ప్యాలెస్ కి పారిపోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు విమర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కొండబాబు బుధవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి 12 వ డివిజన్ పర్లవపేట నందు పర్యటించి, వైసిపి ప్రభుత్వం ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి ఏ విధంగా అరెస్టు చేసారో తెలుపుతూ బాబుతో నేను కరపత్రాలను స్థానిక ప్రజలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమ%శీ%లో మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, తుమ్మల సునీత, దుంప సూర్యకుమారి తదితరులు పాల్గున్నారు.



## ప్రజాదరణతో రోజు రోజుకి టిడిపి పై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం

కాకినాడ అక్టోబర్ 11 (ప్రభాతవార్త):

కాకినాడ జిల్లా జగ్గంపేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తుంటే ప్రజల నుండి తెలుగుదేశంపార్టీకి వస్తున్న స్పందన చూస్తే రోజురోజుకీ విశ్వాసం పెరుగుతుందని టిడిపి నేతలు పేర్కొన్నారు. కాట్రావులపల్లి లో గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన బాబు షూరికి భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం , క్లస్టర్ ఇంచార్జ్ జీను మణిబాబు ముఖ్య అతిధిలుగా పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మినీ మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరించారు. మహాశక్తి చైతన్య రథయాత్ర కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి లబ్ది చేకూరుతుందని వారు తెలియజేశారు. ప్రతీ వీధిలోను మహిళలందరూ పర్యటించి ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన హామీలను వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి గాను, జ్యోతుల నెహ్రూను ఎమ్మెల్యే గాను ఆశీర్వధించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మహాశక్తి కమిటీ దాపర్తి సీతారామయ్య, సుంకర సీతారామయ్య, వేన్న వీరబాబు, బిక్కిన బాబి, కాకరపల్లి కామేష్ తదితరులు పాల్గొన్నారు..



## 15 న రంపచోడవరం లో జరిగే ఆదివాసీ అరణ్య ఘోష సభకు తరలిరండి

### సి.పి.యం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు

రాజవొమ్మంగి, అక్టోబరు 11, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా లో గల రంపచోడవరం ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలంటూ ఈనెల 15 తేదీన రంపచోడవరంలో జరిగే ఆదివాసీ అరణ్య ఘోష సభకు తరలిరావాలని సి.పి.యం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు 11మండలాల ప్రజలను కోరుతున్నారు. ఈసభ పై బుధవారం మండలంలో అన్ని ప్రాంతాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు..రంపచోడవరం జిల్లా, పోలవరం నిర్వాసితులకు పరిహారం, పోడు భూములకు పట్టాలు, 200 రోజులు ఉపాది పని కల్పన, జీ.ఓ .3 అమలు , ప్రత్యేక డి.ఎస్సీ వంటి ప్రధాన సమస్యలతో జరిగే ఈసభకు ప్రముఖులు బి.వి

రాఘవులు, వి.శ్రీనివాసరావు , రాష్ట్ర స్థాయి సిపిఎం నేతలు పాల్గొంటారని రామారావు తెలిపారు.. ఈకార్యక్రమంలో లోతా రామారావు తెడ్ల అబ్బాయి, కొండ్ల సూరిబాబు, కె. రాజు, రామరాజు, పాండవుల సత్యనారాయణ, పొత్తూరి సత్యనారాయణ , జర్తా రాజబాబు, పోలిశెట్టి చిన్నారావు,కోసూరి కృష్ణ, వంతల మల్లేష్, మెలిన సురేష్, గోము వీరబాబు, అవురి గణేష్, పాల్గొన్నారు..



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# రాళ్ల భూమిలో రతనాలు పండిస్తూ..

ఆసక్తిని జోడించారు. చెమట చిందించారు.. టెక్నాలజీని అంది పుచ్చుకొన్నారు.. వ్యవసాయ శాస్త్రవేత్తలు అబ్బురపడేలా.. మార్కెటింగ్ నిపుణులు ముక్కున వేలేసుకునేలా.. రాళ్ల భూమిలో రతనాలు పండిస్తున్నారీ మహిళా రైతులు. ఇప్పుడు వాళ్ల క్షేత్రాలు వ్యవసాయ శాస్త్రవేత్తలకు, విద్యార్థులకు సందర్శన స్థలాలుగా మారిపోయాయి.



**దానిమ్మసాగుతో అద్భుతాలు...** ఉన్నత చదువులు చదివారు. మంచి ఉద్యోగాలు సాధించారు. అయినా నేలమ్మకు దూరం అయ్యామని అసంతృప్తి. ఉద్యోగాలు వదిలేసి దానిమ్మ సాగు మొదలు పెట్టారు. నాలుగేళ్లలోనే రూ. కోట్ల సంపదని సృష్టించారు. వారే ప్రకాశం జిల్లాకు చెందిన అక్కాచెల్లెళ్లు రామరాజు లక్ష్మీసుజాత, బద్దులూరి విజయలక్ష్మి. వ్యవసాయం పట్ల వాళ్ల నాన్నకు ఉన్న మక్కువే వీరికీ అబ్బింది. పెద్దమ్మాయి లక్ష్మీ సుజాత ఐదేళ్లక్రితం తాళ్లూరు మండలంలో 25 ఎకరాలు కొన్నారు. మహారాష్ట్ర నుంచి భగవాన్ రకం దానిమ్మ మొక్కలు తెచ్చి నాటారు. చెల్లెలు విజయలక్ష్మినీ భాగస్వామురాలిని చేశారు. ఇద్దరూ రేయింబవళ్లూ శ్రమపడ్డారు. ఆ కష్టం ఫలించి తొలుత 20 టన్నుల దిగుబడి వచ్చింది. ఈ ఏడాది 120 నుంచి 150 టన్నుల వరకు దిగుబడి వస్తుందట. వీటితో కోటిన్నర వరకూ వ్యాపారం జరుగుతుందని అంటున్నారు. చెన్నై, హైదరాబాదులకు వీటిని ఎగుమతి చేస్తున్నారు. 30 మంది మహిళలకు ఉపాధీ కల్పిస్తున్నారు. 'ప్యాసెంట్ ఆగ్రో' సంస్థను ప్రారంభించి ఇతర రైతులకు దానిమ్మ సాగులో మెలకువలు అందిస్తున్నాం. త్వరలో కావ్య ఆగ్రో పేరుతో దానిమ్మ స్నాక్‌ప్యాక్, జ్యూస్, జామ్ లాంటి ఉత్పత్తులను తీసుకురానున్నాం' అంటున్నారీ సోదరీమణులు.



**500 ఎకరాల్లో సాగు....** చిన్నప్పుడు నాన్నతో పాటు పొలానికి వెళ్లిన అనుభవం ఆమెను పెద్దయ్యాక సాగు వైపు మళ్లేలా చేసింది. వరంగల్ జిల్లాకు చెందిన సీతామహాలక్ష్మి వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామ పరిధిలో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. భర్త సత్యనారాయణ పోలీస్ శాఖలో చేసేవారు. రెండేళ్ల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. భర్త ఉన్నప్పుడు ఆయన ప్రోత్సాహంతో సొంత భూమితో పాటు కొంత కౌలు తీసుకుని మొత్తం 500 ఎకరాల్లో సాగు చేసి 2000 మందికి ఉపాధి కల్పించారు. ప్రభుత్వం నుంచి ఉత్తమ రైతు అవార్డునూ అందుకున్నారు. ప్రస్తుతం 60 ఎకరాల్లో వ్యవసాయం చేస్తూ సువారు 150 మందికి ఉపాధి కల్పిస్తున్నారు వరి, పత్తి, వేరుసెనగ, కూరగాయలు, మునగ, మామిడి తోటలు లాంటివి పండిస్తున్నారు. కొవిడ్ సమయంలో అనాథలు, శరణార్థులకు అన్నదానం చేసేవారు. స్థానికంగా ఉచిత వైద్య సేవలూ అందిస్తు న్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సహా మరెన్నో సంస్థల నుంచి పురస్కారాలనీ అందుకున్నారు. సీతమహాలక్ష్మి ఇద్దరు కుమారులూ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. 'అమ్మా నాన్న' సేవా సొసైటీ ప్రారంభించి వృద్ధులు, అనాథల కోసం సేవా కార్యక్రమాలూ చేపడుతున్నారు.

**సొంతగా నేర్చుకుని ..** సుజాత భర్త కోటేశ్వరరావు మెరైన్ ఇంజనీర్‌గా తమిళనాడులో పనిచేయడంతో ఆమె కుటుం బంతో చెన్నైలో నివాసముండే వారు. అక్కడ అన్నీబాగున్నా భోజనం బాగుండేది కాదు. పంట లోనే ఏదో తేడా ఉందని పించింది. చివరికి ఓ రోజు తానే సొంతంగా ఆహారం పండించాలని ఆలోచన చేశారు. సొంతూరు ఒంబోలుకు మకాం మార్చి.. పాలేకర్ విధానా లను అధ్యయనం చేశారు. బి.ఎ. చదివిన ఆమె పుస్తకాలు, యూట్యూబ్ వీడియోల తో సాగు గురించి తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లా కొనమెట్ల మండలం పెదారకట్ల సమీపంలో 35 ఎకరాలు కొని, 15 ఎకరాలు కౌలు తీసుకొని మొత్తం 50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయానికి శ్రీకారం చుట్టారు. మునగ, సీతాఫలం, బొప్పాయి, ఉసిరి, దానిమ్మ, జామ, నేరేడు వేసి అంతరపంట లుగా నువ్వులు బొబ్బర్లు, మినుము, పెసర సాగు చేశారు. అరికలు, సామలు, జొన్నలు, రాగులు వంటి 15 రకాల పంటలతో నిత్యం ఆదాయం ఉండేలా జాగ్రత్త పడ్డారు. మినీ వాతావరణ కేంద్రా ఏర్పాటు చేసుకుని, రిమోట్ సెన్సింగ్ ద్వారా మొక్క, మట్టి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుంటున్నారు. 'విశ్వమాత ఫామ్స్' పేరుతో వెబ్‌సైట్‌నూ వాట్సప్ గ్రూప్‌నీ ఏర్పాటు చేసుకున్నారు. వీటి ద్వారా నాణ్యమైన పసుపు, కారం, పప్పులు, చిరుధాన్యాలు, నూనెలు, పచ్చళ్ల వంటివి విక్రయిస్తున్నారు సుజాత. గత ఏడాది కేవలం చిరుధాన్యాలు, అంతరపంటల ద్వారా ఆమెకు వచ్చిన ఆదాయమే రూ.23 లక్షలు!





**పరుగు మందులేని పంటతో...** హైమావతి భర్త బోసుతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక లో మొదట్లో రసాయన ఎరువులతోనే పంటలు పండించే వారు. వయసు కారణంగా వ్యవసాయాన్ని వదిలేద్దా మను కున్న తరుణంలో.. పూర్వీకుల మాదిరిగా రసాయ నాలు వాడకుండా, సహజ పద్ధతుల్లో నూనెగింజలు, పప్పు ధాన్యాలు, వరి పండించాలనే ఆలోచన చేశారు. అమెరికాలో ఉంటున్న కుమారుడు కిలారు రాజశేఖర్ కూడా ప్రోత్సహించ డంతో మంగళగూడెంలో 50 ఎకరాలు కొనుగోలు చేశారు. పినపాక నుంచి ఖమ్మం వచ్చి రాళ్లూరప్పలు, పెద్దపెద్ద చెట్లతో ఉన్న భూమిని సేంద్రియ పద్ధతిలో సాగు చేశారు. అందులో పెసర, మినుములు, కందులు, వేరుసెనగ, వరి వేశారు. పురుగు మందు లేకుండా జామ, ఆపిల్‌బేర్ పండ్లు సాగుచేశారు. ఆధునిక పద్ధతుల గురించి తెలుసుకోవ డానికి యూట్యూబ్ ని చక్కగా వినియెగించుకున్నారు హైమ. మెదక్, గుంటూరు, వైరాకృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సూచ నలూ పాటించారు. మహారాష్ట్ర నుంచి సూపర్‌గోల్డ్ సీతాఫలం, బంగ్లాదేశ్ నుంచి కశ్మీర్ రెడ్‌యాపిల్ బేర్, గుంటూరు పెద్దలంక నుంచి అలహాబాద్ సఫేదా, తైవాన్ జామ(పింక్) పండ్ల మొక్కలు, ఆరు రకాల్లో మామిడి మొక్కలు తెచ్చి సాగు చేస్తున్నారు. 300 మేకలు, గొర్రెలను, ఆవులను ❑

# జుట్టు శుభ్రత కోసం..



షాంపూతో తలస్నానం చేసేసి, కండిషనర్ పెట్టేస్తే.. హమ్మయ్య..జుట్టు శుభ్రపడిపోయిందని భావిస్తుంటారు చాలామంది. కానీ వాటివల్ల ఉపయోగమేమీ ఉండదని నిపుణులు చెబుతున్నారు. మరెలా? ఏం చేయాలంటారు? అనేగా.. అయితే ఇవిగో మీ కోసమే ఈ చిట్కాలు...

**చుండ్రు మాయం...** గుడ్డులోని పచ్చసొనకు కొద్దిగా కొబ్బరి పాలు, విటమిన్ 'ఇ' నూనెను కలిపి తలంతా పట్టించండి. అలా గంటసేపు ఉంచుకుని, ఆరాక తలస్నానం చేయాలి. ఈ మిశ్రమం తలలోని చుండ్రును పోగొడుతుంది.

**జుటు రాలదు...** రెండు పెద్ద చెంచాల సెనగపిండిలో తేనె, తగినంత నీరు కలిపి.. మరీ చిక్కగా లేదా పల్చగా కాకుండా మధ్యస్థంగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పూర్తిగా పట్టించాలి. అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే జుట్టు పట్టుకుచ్చులాగా మెరవడమే కాదు. పెరుగుతుంది. రాలదుకూడా.

**పెరుగుదల మొదలిలా....**

జుట్టు పోషణకు అరటి పండు చక్కటి పరిష్కారం. ఈ పండు గుజ్జుకు కొద్దిగా కొబ్బరి నూనె లేదా ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు పట్టించాలి. దీన్ని 45 నిమిషాల వరకు ఉంచి, తలస్నానం చేయాలి. ఇలా రోజూ చేస్తూ ఉంటే చిట్లిన వెంట్రుకలు తిరిగి 'మామూలు స్థితిలోకి వస్తాయి. జుట్టు కూడా పెరుగుతుంది. ❑

# స్టఫ్‌డ్ గులాబ్ జామ్



**కావల్సినవి :** బ్రెడ్ స్లైసులు - ఆరు, కోవా - మూడు టేబుల్ స్పూన్లు, అన్ని రకాల డ్రైఫ్రూట్స్ పలుకులు రెండు టేబుల్ స్పూన్లు, చక్కెర- టేబుల్ స్పూను, యాలకుల పొడి - పావుచెంచా, నెయ్యి - వేయించడానికి సరిపడా,

**పాకం కోసం :** చక్కెర - కప్పు నీళ్లు - అరకప్పు.

**తయారీ విధానం :** ముందుగా చక్కెర పాకం చేసి పెట్టుకోవాలి. ఇందుకోసం ఓ గిన్నెలో నీళ్లు, చక్కెర తీసుకుని పొయ్యిమీద పెట్టాలి. తీగపాకం వచ్చాక పోయిమీద నుంచి దింపేయాలి. ఇప్పుడు బ్రెడ్ స్లైసుల అంచుల్ని తీసేసి ఒక్కోదానిపై కొద్ది నీళ్లు చల్లి అప్పడాల కర్రత వత్తినట్లు చేసి ఓ పక్కన పెట్టుకోవాలి. మరో గిన్నెలో కోవా, డ్రైఫైట్స్ పలుకులు, చక్కెర, యాలకులపొడి తీసుకుని చెంచా నీళ్లు చల్లి పిండిలా కలిపి చిన్నచిన్న ఉండల్లా చేసుకోవాలి. ఒక ఉండను తీసుకుని బ్రెడ్‌స్లైసు మధ్యలో ఉంచి అంచుల్ని మూసేయాలి. ఆ తరవాత ఉండ వచ్చేలా చేత్తో గట్టిగా నొక్కినట్లు చేసుకోవాలి. అప్పుడే డ్రైఫ్రూట్స్ మిశ్రమం ఇవతలకు రాకుండా ఉంటుంది ఇలా మిగిన స్లైసుల్నీ ఇలానే చేసుకోవాలి. ఇప్పుడు బాణలిలో నెయ్యి వేడిచేసి ఒక్కో ఉండను వేయించి తీసుకోవాలి. కొద్దిగా వేడి చల్లారాక చక్కె పాకంలో వేసి ఐదు నిమిషాలయ్యాక తీసేయాలి. నోట్లో వేసుకోగానే కరిగిపోయే స్టఫ్‌డ్ గులాబ్‌జామ్‌లు సిద్ధం.❑

**చెలి చిట్కా**



క్యాబేజీ ఉడికేట ప్పుడు వచ్చే వాసననచ్చక పోతే, దానిలో చిన్న అల్లం ముక్క వేస్తే సరి. ❑

# అందమైన వెలుగుల కుండీలు





మొక్కలు ప్రతి ఇంటిలోనూ అలంకరణలో భాగమవుతున్నాయి. దీనికి మరింత అందం ఎందుకు పెంచకూడదు? ఇదే ఆలోచన వచ్చినట్టుంది తయారీదారులకు! కుండీలకు లైట్లను జత చేశారు. మొక్కలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అమరుస్తున్నారు! సోలార్‌ని కొన్నయితే.. బ్యాటరీతో నడిచేవి కొన్ని. రాత్రియ్యేసరికి గార్డెన్, వసారా వెలుగులతో నిండి, ఆ ప్రాంతాన్ని మరింత అందంగా మార్చేస్తాయి. భిన్న ఆకారాలు, రంగుల వెలుగుల్లో దొరుకుతున్నాయి. నచ్చినవి ఎందుకోవడమే తరువాయి.













# పరీక్షలు చేయించుకుని మందులు వాడండి !



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

ప్రశ్న: ఉదయం నిద్రలేవగానే నాకు తలనొప్పి ప్రారంభం అవుతుంది. వికారంగా ఉండటంతో పాటు వాంతికి వచ్చేలా అనిపిస్తుంది. నీరసం, నిస్సత్తువ ఆవహిస్తుంది. పలువురు స్నేహితుల సలహాలు తీసుకుని, వారు చెప్పిన చిట్కాలు పాటించాను అయినా ఎలాంటి మార్పురాలేదు. కొందరు నిద్రలేవగానే గోరువెచ్చటి నీటిలో తేనె, నిమ్మ రసం కలుపుకుని తాగమన్నారు. అది తాగిన తరువాత కొద్దిసేపు తగ్గినట్టు అనిపించినా షరా మామూలుగానే ఉంటుంది. సహజంగా గర్భం దాల్చిన రోజుల్లో ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయి. నాకు ఇప్పుడు 45 ఏళ్ళు. ఐదేళ్ళ క్రితమే గర్భసంచి తీసేశారు. కాబట్టి అలాంటి సమస్య లేదు. కొంతమంది రోజు ఉదయమే వాకింగ్ చేస్తే తగ్గి పోతుందని చెప్పారు. నాకు ఉదయం లేచి ఇంటి పనులు చేయడానికే సమయం సరిపోదు. భర్తను ఆఫీసుకు, ఇద్దరు పిల్లలను కాలేజికి పంపేవరకు తీరికే ఉండదు. సాయంత్రం వాకింగ్ వెళ్లాలన్నా వీలుపడటం లేదు. ఇటీవల ఒక వాస్తు నిపుణున్ని తీసుకొచ్చి చూపించాము. నైరుతిలో దోషం ఉందని చెప్పారు. ఇది అద్దె ఇల్లు కాబట్టి మరొక ఇంటిలోకి మారమని చెప్పారు. వాస్తు ఎలా ఉన్నా మా ఇంటికి గాలి, వెలుతురు సక్రమంగా రాదు. వంటగదిలో వెలువడే వాయువులు కూడ బయటికి పోయే అవకాశం లేదు ఈ మధ్యనే ఎగ్జాస్ట్ ఫ్యాన్ బిగించాము. ఇదిలా ఉండగా మాకు కొన్ని ఇంటి సమస్యలు ఉన్నాయి. మా అత్తమామ సహకరించరు. కొద్ది ఆర్థిక ఇబ్బందులు కూడా ఉన్నాయి. మా వారు ఏదీ పట్టించుకోరు దీనివల్ల మనసుకు కొద్ది కష్టంగా ఉంటుంది. ఇటీవల ఒక డాక్టరును కలిస్తే ఒత్తిడి తగ్గించుకోమని సలహాఇచ్చారు. తలనొప్పి ఎక్కువగా ఉంటే వేసుకోవడానికి మాత్రలు ఇచ్చారు. అలాగే మల్టీవిటమిన్ మాత్రలు రోజు వేసుకోనున్నారు. పది రోజుల నుంచి మాత్రలు వాడుతున్నా ప్రయోజనం కనిపించడం లేదు. తలనొప్పికి మాత్రమే వేసుకుంటే ఆ పూట తగ్గుతుంది. మళ్లీ సాయంత్రం వస్తున్నది. హోమియో మందులు వేసుకుంటే మంచిదని నా స్నేహితురాలు ఒకామె చెప్పింది. అయితే అవి దీర్ఘకాలం వాడవలసి ఉంటుందని అంటున్నారు కొందరు. ఆయుర్వేధ వైద్యం మంచిదని సలహా ఇస్తున్నారు. రోజు యోగ ప్రాణాయామాలు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని కొందరు చెప్పారు. అసలు నా సమస్య ఏమిటి సరైన పరిష్కారమార్గం ఏది అన్నది అర్థం కావడం లేదు. వ్యాధి వచ్చినవారు వెర్రివారు ఒకటే అన్నట్టు ఉంది నా పరిస్థితి. ఈ దశలో నాకు సరైన పరిష్కార మార్గం చెప్పండి. - ఒక సోదరి, కావలి




జవాబు : అమ్మా మీ సమస్య అర్థం అయ్యింది. సహజంగా మీరు చెప్పే లక్షణాలు గర్భం దాల్చిన కొత్తలో కనిపిస్తాయి. దీనినే వికారం అంటుంటారు. ఇది తగ్గడానికి పుల్లని పండ్లు తినమంటుంటారు. అలాగే తినాలి అనిపిస్తుంటుంది. పాతకాలం సినిమాలలో గర్భం దాల్చింది అని చెప్పడానికి వాంతులు అయినట్టు చూపేవారు. పుల్లమామిడి కాయ తింటున్నట్టు చూపించేవారు. ఒక్కోసారి వ్యంగ్యం పండించడానికి వాంతులను చూపించి అవి గర్భం దాల్చిన వాంతులుకావు అజీర్తి వాంతులు లేదా మరో రకం అంటూ ఉంటారు. ఇవి పైకి నటనలా కనిపించినప్పటికి అందులో కొంత శాస్త్రీయత కూడా ఉంది. గర్భం దాల్చిన సమయంలో హార్మోన్లలో మార్పులు వస్తాయి. బరువు, బిపిలో తేడాలు వస్తాయి. శరీరంలో చక్కెర స్థాయి హెచ్చుతగ్గులు ఏర్పడుతాయి. భయం, ఆందోళన, ఒత్తిడి తలెత్తుతుంది. నీరసం అలసట ఆవహిస్తాయి. దీనివల్ల తలనొప్పి, వికారం వాంతులు, అలసట, నీరసం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. గర్భం దాల్చక పోయినా హార్మోన్లలో మార్పులు లేదా అసమతుల్యత ఏర్పడే స్థితి వస్తుంది. మీరు గర్భసంచి తొలగించుకున్నా అని చెప్పారు. దీనివల్ల కూడ హార్మోన్ల అసమతుల్యత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. తరువాత, రక్తపోటు మధుమేహం, లివర్ సమస్యలు, అజీర్తి, ఆహారలోపం లాంటి పలు సమస్యలవల్ల మీరు చెప్పిన కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. అలాగే భయం, ఆందోళన, మానసిక ఒత్తిడి, దిగులువల్ల కూడ కొన్ని లక్షణాలు తలెత్తుతాయి. అలాగే శరీరంలో విటమిన్లు, ఐరన్, కాల్షియం, ఇతర మినరల్స్ తగ్గడం వల్ల కూడా శారీరక సమస్యలు, ఉత్పన్నమయే అవకాశాలు ఉన్నాయి. ఇంటివాస్తు దోషం వల్ల సమస్యలు వస్తాయని చెప్పడం అశాస్త్రీయం అయినప్పటికి గాలి, వెలుతురు లేని ఇంటిలో కాలుష్యం పెరుగుతుంది. కాబట్టి మీ సమస్యలు పలు అంశాలు కారణంకావచ్చు. కాబట్టి వెంటనే మీరు డాక్టరును కలిసి అన్ని పరీక్షలు చేసుకుని తగిన చికిత్స ప్రారంభించండి. వీలైనంతవరకు ఇంటిలోకి గాలి. వెలుతురు వచ్చేలా, కిటికీలు, తలుపులు తెరచి పెట్టండి. వాకింగ్ వెళ్లే అవకాశం లేకుంటే ఉదయం లేదా సాయంత్రం వీలును బట్టి యోగ, ప్రాణాయామాలు చేయండి. సమతుల ఆహారం తీసుకోవడం చాల అవసరం. అవసరం విషయాలు పట్టించుకోవడం మానేయండి. లేదా వాటికి పరిష్కార మార్గాలు ఆలోచిం చండి. నిద్రలేమి లేకుండా జాగ్రత్తపడటం చాలమంచిది. వీలైతే వారంలో ఒకటి, రెండు సార్లు అయినా బయటకు వెళ్లి సరదాగా గడపడానికి ప్రయత్నం చేయండి. చక్కని చికిత్స అన్ని వైద్య విధానాలోను ఉంటుంది. కాబట్టి పరీక్షలు చేసుకుని సమస్య నిర్ధారించుకుని వైద్యం తీసుకోండి. ❑

వ్యధ

# సాయి సర్వాంతర్యామి



సాయిబాబా బోధనా పద్ధతే వేరుగా ఉంటుంది. ఒక్కొక్క భక్తునిది లేదా సందర్శకునిది ఒకొక్క మనస్తత్వం. సాయిని దర్శించే ఆ భక్తులు, సందర్శకులు వివిధ కోరికలతో వస్తుంటారు. సాయివారికి మేలు చేసి పంపేవారు. విషయం ఏమిటంటే ఆ భక్తుల పుర్వాపరాలు సాయి అడగరు. అంటే రోగం తెలుసుకోకుండానే వైద్యం చేసినట్లు. ఆయా సందర్భాలలో సాయి మాటలు వేరుగా ఉంటాయి. గుప్తే అనే ఒక వ్యక్తి జనవరి 14న 1912లో షిరిడీకి వచ్చాడు. సాయిని దర్శించటా నికి. ఏదైనా కోరిక ఉన్నదో లేదో తెలియదు. జనవరి 15న సాయి బాబా ద్వారాకామాయిలో ఒక పెద్ద కథను చెప్పారు. అందులో అనేక సంఘటనలు ఉన్నాయి. తలా తోక తెలియలేదు. అక్కడే ఉన్న కలెక్టరుకు, తరువాత తెలిసింది. అవన్నీ గుప్తే జీవితంలో జరిగిన సంఘటనలే అని. యం.జి. ప్రధాన్ బొంబాయి నివాసి. ఆయన మొదటి సారిగా షిరిడీ వచ్చి సాయిని దర్శించుకుని ద్వారకామాయిలో కూర్చున్నాడు. అతని తోటలో పండిన రామా ఫలాలు, సీతా ఫలాలను సాయికి సమర్పించాడు. సాయి 'ఎవరీ తెలివి తక్కువ వాడు? కొడుకు పోయినందుకు బాధపడుతున్నాడు? చనిపోవటమంటే భూమిలో కలసి



పోవటమే కదా! శరీరము ఎప్పటికైనా మట్టిలో కలిసిపోవలసిందే! దానికి దుఃఖించటమెందుకు?' అన్నారు. సాయి అక్కడున్న భక్తులతో ప్రధాన్ తోటలో ఏ ప్రదేశంలో ఎన్ని సీతాఫలం, రామాఫలం చెట్లు ఉన్నాయి, ఆతని కుమారుని మరణం, ఆతని దుఃఖం గురించి చెప్పాడు. ఇన్ని వివరాలు తెలియ చెప్పటానికి సాయి బొంబాయి వెళ్లలేదు. లేదా ఆ వివరాలన్నీ ప్రధాన్ సాయికి చెప్పలేదు. అసలు మొదట సారిగా షిరిడీకి వచ్చిన ప్రధాన్ నోరే తెరవలేదు. ఇవన్నీ సాయికి ఎలా తెలిసాయి? ఇదీ సాయి బోధనా పద్ధతి. కథలన్నీ కంచికి చేరతాయి. ప్రతి సందర్శకుని విషయాలన్నీ సాయికి తెలుస్తాయి. ఎందుకంటే సాయి సర్వాంతర్యామి. వివరించి గాథలను, బాధలను సాయికి చెప్పనక్కరలేదు. అంటే, సాయి మనలను చూస్తూనే ఉన్నాడు, చూస్తూనే ఉంటాడు అది తెలుసుకోవాలి అందరూ..

- యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం

# హనుమంత డాలర్లు పంపిణీ చేసిన టిటిడి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 11 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో టిటిడి వారు తయారు చేసిన హనుమాన్,వెంకటేశ్వరస్వామి డాలర్లను భక్తుడు చేజర్ల హరికృష్ణసారధ్యంలో అందించారు. టిటిడి ధార్మిక పరిషత్ సారధ్యంలో పలు ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తిలో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త చేజర్ల హరికృష్ణ ధార్మికతతో ప్రచారం నిర్వహిస్తున్నారు. హనుమాన్ చాలీసా పుస్తకం కరపత్రం, డాలర్‌ను భక్తులకు అందిస్తున్నారు.

పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారికి కూడా అందిస్తూ విస్తృత ప్రచారంలో తానూ భాగస్వామి అయ్యారు.బుధవారం శ్రీకాళహస్తికి సమీపంలోని జ్ఞానమ్మకండ్రిగకు చెందిన యువకుడు సుధాకర్‌రెడ్డికి డాలర్‌ను అందించారు.


హనుమంత డాలర్లను అందిస్తున్న చేజర్ల హరికృష్ణ

# వరదలతో కొట్టుకుపోయిన మునేటి ఆనకట్ట

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను


గ్రామ రైతులతోకలిసి మునేటి ఆనకట్ట ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి మండలం పోలంపల్లి మునేటి ఆనకట్ట వరదలతో కొట్టుకుపోవటం వలన నష్టపోయిన సరిహద్దులోని తెలంగాణా రైతులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వవిప్, టిటిడి పాలక మండలి సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను హామీ ఇచ్చారు. మునేటి వరద వలన తెలంగాణాలోని పెద్దమండవ గ్రామ పరిధిలో 50 ఎకరాల భూమి కోతకు గురికాగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. అనంతరం గండ్లు పూడ్చివేత పనులను జరుగనివ్వకుండా తెలంగాణా రైతులు అడ్డుకోవటంతో ఈసమస్య జటిలంగా మారింది. దీంతో ఈ సమస్య పరిష్కారానికి స్వయంగా తాను తెలంగాణాలోని పెద్దమండవ గ్రామానికి వెళ్ళి నష్టపోయిన రైతులను కలుసుకున్నట్లు ఉదయభాను తెలిపారు. అంతకు ముందు అక్కడి ఎంఎల్‌ఏ భట్టి విక్రమార్కతో, జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజుతో ఫోన్‌లో సంప్రదించానన్నారు. ఎంపిపి అధ్యక్షులు హరిప్రసాద్, బ్రహ్మారెడ్డి తదితర నాయకులు, రైతులతో సమావేశమై కోతకు గురైన ప్రాంతాన్ని సందర్శించినట్లు చెప్పారు. ఖమ్మం జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో చర్చించామన్నారు. గండ్లు పూడ్చటంతోపాటు నష్టపోయిన రైతులందరికి నష్టపరిహారాన్ని అందిస్తామన్నారు. గండ్లను పూడ్చేందుకు ఎఫ్‌డిఆర్ ఫండ్స్ నుండి రూ.1.80 కోట్ల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. మరొకసారి వరదలు వచ్చినా కోతకు గురికాకుండా గండిని పటిష్టంగా పూడ్చటం జరుగుతుందన్నారు. తెలంగాణా రైతులు ఇందుకు సమ్మతిస్తూ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కాగా ఈకార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కొమిమనేని రవిశంకర్, పెనుగంచిప్రోలు వైసిపి నాయకులు వూట్ల నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి గుంటుపల్లి వాసు, నాయకులు జంగాల వాసు, దొంగల జానకిరామయ్య, ముదిగొండ ఎంపిపి హరిప్రసాద్, పెద్దమండవ గ్రామ నాయకులు బ్రహ్మారెడ్డి, జెఇ రామ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కేసులకు భయపడేది లేదు ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం

## - మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

**గూడూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు భయపడేది లేదని, ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటామని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. గూడూరులోని టిడిపి కార్యాలయంలో ఆయన బుధవారం విలేఖరులతో మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే రాజకీయ కక్షతోనే దాన్ని నిర్వీరనయం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారని ఆరోపించారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవస్థలను అడ్డుపెట్టుకొని చంద్రబాబుపై అక్రమ కేసులతో కక్ష సాధిస్తున్నారని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒక దాని తర్వాత మరో కేసు పెడుతున్నారని విమర్శించారు. టీడీపీ హయాంలో ఆరు లక్షల కోట్ల అవినీతి జరిగిందని వైసీపీ నేతలంతా విమర్శలు చేస్తున్నారని, కానీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా ఒక్క అవినీతిని కూడా నిరూపించలేకపోయారని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నెలకు రూ.149కే ఇంటికి ఇంటర్నెట్, ఫోన్, టీవీ ఛానళ్ల సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. ఇందులో ఎలాంటి అవినీతి జరగకపోయినా కేవలం రాజకీయ కక్షతోనే వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబుకు బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని, ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్‌రెడ్డి, గూడూరు పట్టణ, రూరల్ పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లురాజు, మాజీ కౌన్సిలర్ వాటంబేటి శివకుమార్, నాయకులు చంద్రమౌళి, పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బట్టేపాటి కృష్ణయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసుపాక పెంచలయ్య, యువత వేముల సునీల్, గుండాల్ సందీప్, అల్లం వెంకట సాయి, స్థానికులు పాల్గొన్నారు.



# అవినీతి రహితంగా, పారదర్శకంగా పనిచేయండి

## - అవినీతిపై జరిగిన సదస్సులో వక్తలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** అవినీతి రహితంగా పారదర్శకంగా పని చేస్తూ సమాజంలో రైల్వే పేరు ప్రతిష్టలను పెంపొందిస్తూ రైల్వే అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలో రైల్వే పర్సనల్ బ్రాంచి ఆధ్వర్యంలో రైల్వేలో అవినీతిపై ప్రత్యేక సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రైల్వేలోని వివిధ కీలక విభాగాల్లో అవినీతికి ఆస్కారం ఉన్న అంశలను గుర్తించి వాటిపై సమీక్షజంచి ఎప్పటికప్పుడు తగు నిర్ణయాలను, కఠిన చర్యలను తీసుకోవాల్సిందిగా విజిలెన్స్ జోనల్ ఉన్నతాధికారులు స్థానిక సంబంధిత ఉన్నతాధికారులను కోరారు. అవినీతికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పబ్లిక్ ఇంట్రెస్ట్ డిస్కోజర్ ప్రొటెక్షన్ ఆఫ్ ఇన్ఫార్మర్ తీర్మానం ప్రకారం కేంద్ర ప్రభుత్వంలోని ఏ ఉద్యోగి అయినా అవినీతికి పాల్పడిన సమాచారం ఇచ్చిన ప్రధాత వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలని సూచించారు. క్రయ విక్రయాలు, సుపరిపాలనా వ్యవస్థ వ్యవహారాల్లో పారదర్శకంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయ పడ్డారు. అంతకు ముందు స్థానిక రైల్వే ఉన్నత పాఠశాల విద్యార్థులు డిఆర్‌ఎం కార్యాలయం నుంచి డివిజనల్ రైల్వే ఆసుపత్రి వరకు నిర్వహించిన భారీ ర్యాలీకి డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్, అదనపు డిఆర్‌ఎం సూర్యనారాయణ, విజిలెన్స్ అధికారుల బృందం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్థానిక రైల్వే డిటిటిసిలో జరిగిన కార్యాలయంలో భారీ స్థాయిలో పాల్గొన్న లోకో రన్నింగ్ విభాగం సిబ్బందికి అవినీతి రహితంగా పని చేయాలని విజిలెన్స్ అధికారుల బృందం ఇ.శాంతారాం యస్.ఆర్.షెల్కా, శ్రీనివాసరావు బృందం హితవు పలికింది. కార్యాక్రమాల్లో సమన్వయకర్తగా నిర్వహించిన సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్, సీనియర్ డిఎఫ్‌ఎం కుందా ప్రదీప్‌బాబు, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు అక్కిరెడ్డి, సంజీవ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, మనోజ్, శ్రావణ్‌కుమార్, తేజ్‌దీప్, టి.మురళీకృష్ణ, మంగాచార్యులు, శీతల్ బన్సల్, డిటిటిసి ప్రిన్సిపాల్ ఆర్.నాగేశ్వరరావు, వివిధ విభాగాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధన్‌రావు, సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


అవినీతిపై రైల్వే నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న అదనపు డిఆర్‌ఎం సూర్యనారాయణ



# జాంధాని చేనేత చీరల తయారీని

## పరిశీలించిన కేంద్ర బృందం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, యు.కొత్తపల్లి , అక్టోబర్ 11, ప్రభాతవార్త :** జాతీయ, అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు సాధించిన, ప్రముఖ పేరెన్నికగన్న జాంధాని చేనేత చీరల తయారీని ఇన్వెస్ట్ ఇండియా టీం సభ్యులు రాబిన్ చరియన్, నమిరా బుధవారం పరిశీలించారు. మండలంలో ఉప్పాడ, గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో జందాని తయారీ కళా నైపుణ్యాన్ని పరిశీలించారు. ఉప్పాడ వీవర్స్ కాలనీలో చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించారు. వీటి తయారీలో ఇబ్బందులను ప్రభుత్వం నుంచి అందుతునన సహాయ సహకారాలు అడిగి తెల్సుకున్నారు. చేనేత జౌళి శాఖ ఏడి పెద్దిరాజు, విజయవాడ వీవర్స్ సర్వీసు సెంటర్ ఎడి హిమజా కుమార్‌లు మాటాడుతూ కేంద్రప్రభుత్వం వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ పథకంలో భాగంగా పేర్నికగన్న ఉత్పత్తులను ఢిల్లీ నుంచి వచ్చిన బృంద సభ్యులు పరిశీలిస్తారన్నారు.

# శివయ్యకు రాజులిచ్చినవి 24వేల ఎకరాలు, మిగిలినవి 4 ఎకరాలే

# వెలుగుచూసిన ముక్కంటీశుని ఆస్తుల భద్రత డొల్లతనం

**ప్రభాతవార్త-శ్రీకాళహస్తి** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని పరిపాలన, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతాల్ని పరిపాలించిన రాజులు శ్రీకాళహస్తిలో 24వేల ఎకరాల భూముల్ని అందించారు.అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీన వైఖరితో నేడు కేవలం 4వేల ఎకరాలు మాత్రమే మిగిలింది. ఆ భూములకు కూడా దేవస్థానం రెవెన్యూ నుంచి పట్టాలు పొందిన దాఖలాలు లేదు.ఆలయాధికారులకు రాహుకేతుదోష నివారణ పూజల ద్వారా రాబడి లెక్కలే తప్ప భోళాశంకరుని ఆస్తుల్ని కాపాడాలనే తపన లేదు.1994లో ధర్మకర్తల మండలికి చెందిన పిఆర్‌మోహన్ తమిళనాడులోని వెల్లూరుకు వెళ్ళి రికార్డులు తెచ్చి దేవస్థానం అధికారులకు అప్పగించినా పట్టించుకోలేదు. దాంతో కైలాసగిరి,శ్రీకాళహస్తి పట్టణంలోని ఆస్తులు హారతి కర్పూరంలా కరిగిపోయాయి. శ్రీకాళహస్తీశ్వరునికి ఈ ప్రాంతాల్ని పరిపాలించిన రాజులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కుమారస్వామి తిప్ప దుర్గాంబకొండ,నాగుల గుంట, కైలాసగిరి పర్వత పంక్తుల్లో భూముల్ని కేటాయించారు. కైలాసగిరుల్లో 24వేల ఎకరాల్ని కేటాయించినట్లు రాజులు వీలునామా రాసారు.అయితే దానిని భద్ర పరచాల్సిన అధికారులు పట్టించుకోలేదు. 1994లో రాహుకేతుదోష నివారణ పూజలు వచ్చే వరకు ఆలయానికి భూములపై వచ్చే లీజు సొత్తులతోనే గడిచేది. రాహుకేతుదోష నివారణ పూజలు కైలాసనాధునికి కనక వర్షం కురిపిస్తుంది. అయితే కైలాసగిరుల్లోని భూములకు రెక్కలొచ్చాయి.దేవస్థానం పట్టించుకోకపోవటంతో కొండమిట్ట కైలాసగిరి కాలనీలు వెలిసాయి. 2004 నుంచి పనస కోన వరకు ఉన్న భూముల్ని సాక్షాత్తు ప్రభుత్వమే రాజీవ్‌నగర్ పేరుతో వేల పట్టాలు దేవస్థానం భూములను ధారాదత్తం చేశారు.1996లో శాసనసభలో ఈ భూములకు సంబంధించిన అంశం చర్చకు రాగా రెవెన్యూ అధికారులు పరుగులు తీశారు. తూతూ మంత్రంగా సర్వే జరిపి 5200 ఎకరాలున్నాయని అసెంబ్లీకి నివేదికలిచ్చారు. అయితే ఈ భూముల్ని కూడా అప్పగించలేదు. చివరకు ఇఓ శ్రీరామచంద్రమూర్తి హయాంలో సమగ్ర సర్వేను ప్రత్యేకంగా 9 మంది సర్వేయర్లను నియమించుకొని జరిపారు. ఈ నేపధ్యంలో అంతా పోనూ కేవలం 4200 ఎకరాలు మిగిలి ఉందంటూ తేల్చారు. ఈ భూములకు అయినా దేవస్థానం దరఖాస్తు చేసి అధికారికంగా పట్టా తీసుకున్నారా? అని పరిశీలిస్తే అదీ లేదు. ఇలా ఉండటంతో దశల వారిగా రెవెన్యూ శాఖ ప్రభుత్వ వత్తిడికి లొంగి ధారాదత్తం చేస్తున్నారు. నేడు కొండమిట్ట,కైలాసగిరికాలనీ రాజీవ్‌నగర్‌లో అత్యధిక భాగం దేవస్థానంకు సంబంధించినదే.కానీ పట్టించుకునే దిక్కులేదు. అయితే కైలాసగిరి ఆస్తుల్ని కాపాడుటకు ఇఓ డి.భ్రమరాంబ ఈ మార్గాన్ని ఏర్పాటు చేశారు. పలు మార్లు పరిశీలించారు. ఇక్కడ ఫెన్సింగ్ వేయటానికి ప్రతిపాదనలు కూడా రూపొందించి పంపారు. కానీ ఆచరణకు నోచుకోలేదు. దేవుని బాటను కూడా కొందరు అక్రమించుకుంటున్నారంటే ఆశ్చర్యమే మరి. ఇలా కైలాసగిరుల్లో సుమారు 20వేల ఎకరాలు రాజులు అధికారం కల్పించింది అధికారికంగా దేవస్థానం రెవెన్యూశాఖకు దరఖాస్తు చేసుకోకపోవటంతో కోల్పోవాల్సి వచ్చింది. తెలుగుదేశం హయాంలో శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా 5సార్లు గెలిచి పలుమార్లు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన గోపాలకృష్ణారెడ్డి దేవస్థానం అక్రమిత భూములకు నష్టపరిహారం చెల్లించి పట్టాలు ఇప్పించాలనే హామీ ప్రకటనలకే పరిమితమైంది.ఎన్నో సార్లు ప్రభుత్వం వద్ద ప్రతిపాదించారు కానీ ఆయన ప్రతిపాదన ఫలించలేదు. ప్రతి ఎన్నికల్లోనూ అక్కడి ప్రజలకు హామీ ఇవ్వటం తప్ప సాధించలేకపోయారు. ఇక కుమారస్వామి తిప్ప వద్ద ఆక్రమణ దారులకు మార్కెట్‌రేట్‌కు అప్పగించాలనే ప్రతిపాదన కూడా కార్యరూపం దాల్చలేదు. ఈ ప్రయత్నానికి అమరణ దీక్షలు కూడా సాగాయి కానీ ప్రయోజనం లేదు. శ్రీకాళహస్తీశ్వరునికి రాష్ట్ర వ్యాప్తంగా భూములున్నాయి. అయితే వాటి ఆలనా పాలనా లేకుండా పర్యవేక్షణ కరువై అన్యాక్రాంతమయ్యాయి, కృష్ణాజిల్లా గుడివాడకు సమీపంలోని వలివర్తుపాడు వద్ద 42 ఎకరాల భూములుండేది అయితే దానిని లీజుకు తీసుకున్న రాజకీయ పలుకుబడి కల్గిన నాయకులు కొంత తీసుకొని అప్పగించగా ప్రభుత్వం నిరుపేదలకంటూ కొంత భూముల్ని ఎన్‌టిఆర్ హయాంలో స్వాధీనం చేసుకొని నష్టపరిహారం చెల్లించారు. అది మొక్కుబడి పరిహారం.

ప్రస్తుతం కేవలం 12.32 ఎకరాల భూములు మాత్రమే ఉన్నాయి.వాటిని కూడా గతంలో ఇక్కడ పని చేసిన ఇఓ డి.భ్రమరాంబ రక్షణ కల్పించారు. ప్రకాశం జిల్లాలో గల సుమారు పది ఎకరాల భూముల్ని లీజుకు తీసుకున్న వారు తమకే విక్రయించాలని డిమాండ్ చేస్తున్నారు. నెల్లూరుజిల్లాలోని ఉగ్గుమూడిలో కూడా భూములున్నాయి వాటిని లీజుకు ఇచ్చారు. సుమారు వంద ఎకరాలకువచ్చే లీజులు పరిశీలిస్తే కేవలం రూ.8 నుంచి 9లక్షలు మాత్రమే. ఇలా రికార్డుల్లో భూముల్ని కాపాడలేకపోయారు. లీజుకు ఇచ్చిన భూముల నుంచి తగిన ఆదాయాలు రాక మొక్కుబడిగా ఆదాయాలతో సాగుతుంది.



# నేడు రాష్ట్రవ్యాప్తంగా 5లక్షల ఇళ్లు గృహప్రవేశానికి శ్రీకారం

## - సామర్లకోట నుండి సిఎం జగన్ ప్రారంభం

## - సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** పేదింటి ఆడపడుచులు సొంత ఇంటి కల సాకారం చేసే బృహత ర కార్యక్రమాన్ని గురువారం కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట పురపాలక సంఘం ఈటీసీ జగనన్న కాలనీలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టనున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. నవరత్నాలు పెద్దలందరికీ ఇళ్ళు పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 5లక్షల పైన గృహాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని సామూహిక గృహప్రవేశ కార్య క్రమానికి ఈనెల 12న గురువారం సీఎం సామర్లకోట పర్యటన నేపథ్యంలో బుధవారం రాష్ట్ర హౌసింగ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి పర్యటన సమన్వయకర్త తలశిల రఘురామ్, హౌసింగ్ జేఎండి శివప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ .సతీష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు జగనన్నకు చెబుదాం శిబిరం ఏర్పాటు, హెలిప్యాడ్, ఈటీసీ, జగనన్న కాలనీ, సభా వేదిక వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. అదేవిధంగా రాష్ట్ర డిఐజీ అశోక్ కుమార్, ముఖ్యమంత్రి సెక్యూరిటీ సిబ్బంది పర్య వేక్షణలో జిల్లా ఎస్పి ఎస్. సతీష్‌కుమార్ ముఖ్యమంత్రి కాన్వాయ్‌కి సంబంధించిన ట్రైల్ రన్‌ను హెలిప్యాడ్ నుంచి ఈటీసీ జగనన్న కాలనీలో గృహ సముదాయాలు ప్రారంభం, ఫోటో స్టాల్స్ సందర్శన, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహావిష్కరణ అనంతరం సభా వేదికకు, అక్కడ నుంచి హెలిప్యాడ్ వరకు కాన్వాయ్‌ని నిర్వహించారు. ఈ కార క్రమంలో అదనపు ఎస్పి పి.శ్రీనివాసు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జే. నరసింహా నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ ఎ.రమణారెడ్డి, కాకినాడ,పెద్దాపురం ఆర్డీఓలు ఎన్‌వివి సత్యనారాయణ, జే.సీతా రామా రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# పాత్రికేయుల పిల్లలకు విద్యాలయాల్లో 50శాతం ఫీజు రాయితీ

## ఎన్టీఆర్ విజయవాడ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** పాత్రికేయుల పిల్లలకు కచ్చితంగా విద్యాలయాల్లో 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని ఎన్టీఆర్ విజయవాడ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు స్పష్టం చేసారు.ఈ విషయమై ప్రతి పాఠశాలకు సర్క్యులర్ జారీ చేస్తామని తెలిపారు.ఇందుకు సంబంధించినన డీఈవోకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.ఇవి ప్రభుత్వ ఆదేశాలని వివరించారు.విజయవాడ ప్రెస్‌క్లబు ్లో బుధవారం మీట్‌ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.క్లబ్బు ప్రెసిడెంట్ కంచల జజయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఢిల్లీరావు మాట్లాడుతూ హెల్త్‌కార్డుల విషయంలో జర్నలిస్టులకు కొంత సందిగ్ధత ఉందన్నారు.వీటిని అమలు చేసేందుకు కొన్ని ఆస్పత్రులు సహకరించడంలేదనే అంశం తన దృష్టికి జర్నలిస్టులు తీసుకుని వచ్చారన్నారు.త్వరలో హెత్త్‌కార్డులు పూర్తి స్థాయిలో అమలయ్యేలా ఆ గ్యాప్‌ను అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కారిస్తాం లని వాగ్దానం చేయాలన్నారు.జగనన్న ఇళ్ళ పట్టాలకు సంబ ంధించి అర్జీ పెట్టుకుంటే వర్తింపచేస్తామన్నారు.లేదంటే కొంత రుసుము పెట్టుకుంటే ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సంక్షేమ పథకాలు అమలులో అవినీతి తగ్గిందన్నారు.ఈ నెల 15 నుంచి 23 వరకకు దసరా ఉత్సవాలు జరుగుతాయన్నారు.ఈ ఏడాది దసరా రోజున తెప్పోత్సవం నిర్వహిస్తామని,గత ఏడాది వరదల వలన నిర్వహించలేకపోయామన్నారు. మూలా నక్షత్రం రోజు భక్తులకు సజావుగా దర్శనం అయ్యేలా పకడ్బంది ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.జర్నలిస్టులకు సాధారణంగా ఎదురయ్యే సమస్యలను,ఎంతో కాలం నుంచి పెండింగ్‌లో ఇళ్ళ స్థలాల కేటాయింపు.ఆరోగ్యంశాలు తదితరాలపై జయరాజు తన అధ్యక్షోపన్యాసంలోనే వివరించారు.సమకాలీన సామాజిక అంశాలు,పాత్రికేయులపై దాడు ఇతరంశాలపై ఏపీయుడ్లబ్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్,విజయవాడ నగర ఏపీయుడ్లబ్యుజె అధ్యక్షుడు చావా రవి.గౌరవాధ్యక్షులు ఎస్కేబాబు,ప్రెస్‌క్లబ్బు కార్యదర్శి దాసరి నాగరాజు,ప్రెస్ క్లబ్బు కార్యదర్శి వసంత్‌తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోవూరుపల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

## లారీ కంకర మిషన్‌ని ఢీకొని ఇద్దరు మృతి

**బిట్రగుంట(నెల్లూరు), అక్టోబరు 11 ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని బోగోలు మండలం కోవూరుపల్లి జాతీయ రహదారి కడనూతల చెరువు వద్ద బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పాదచారులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి బిట్రగుంట ఎస్ఐ శేఖర్‌బాబు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలావున్నాయి. చెన్నై నుండి ఒంగోలు వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ నిద్రమత్తులో కడనూతల చెరువు వద్ద కంకర మిక్సింగ్ లారీని ఢీకొనడంతో చెరువు వద్ద సేద తీరుతున్న ఇద్దరు పాదాచారులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పశ్చిమగోదావరి జిల్లా కొలను మండలం నిడమర్రు గ్రామానికి చెందిన వాత్సవాయి సుబ్బరాజు(60), రామానాయుడు(60)గా పోలీసులు గుర్తించారు. వీరివురు ఈ నెల 6వ తేదిన వారి స్వగ్రామం నుండి తిరుమలలోని శ్రీ వెంకటేశ్వరస్వామిని కాలినడకన నడిచి దర్శనం చేసుకునేందుకు బయలుదేరినట్లు పోలీసులు తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువుగా వుండటంతో కడనూతల చెరువు చెట్టు కింద వీరు సేద తీరారు. వారి పక్కనే కంకర మిక్సింగ్ లారీ వుండటంతో చెన్నై నుండి ఒంగోలు వైపు వెళ్తున్న లారీ తొలుత డివైడర్‌ని ఢీకొని ఆ తర్వాత వెనుక వైపు నుండి కంకర మిక్సింగ్ లారీని ఢీకొట్టడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. కావలి డిఎస్పీ వెంకట రమణ, రూరల్ సిఐ రాజేష్‌లు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు.

# భాగ్యనగరంలో ట్రేడ్ సెంటర్ ఏర్పాటుకు బిడ్‌ల ఆహ్వానం


## రాయదుర్గంలో ఫైవ్‌స్టార్ హోటల్ నిర్మాణానికి ఆర్‌ఎఫ్‌పి

**హైదరాబాదు న్యూస్ నెట్‌వర్క్ :** భాగ్యనగరి సిగలో మరో అధునాతన ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కెసిఆర్ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లె మండలం రాయదుర్గం వద్ద 5 నక్షత్రాల హోటల్ నిర్మాణంతోపాటు ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు బిడ్‌లను ఆహ్వానించారు. తెలంగాణ పరిశ్రమలశాఖ మౌళిక సదుపాయాల సంస్థ ఈ మేరకు ఆసక్తి వ్యక్తీకరణ బిడ్(ఆర్‌ఎఫ్‌పి) బుధవారం జారీ చేసింది. ట్రేడ్ సెంటర్ నిర్మాణం, ఫైవ్‌స్టార్ లగ్జరి హోటల్ నిర్మాణం చేపట్టేందుకు ప్రముఖ డెవలపర్స్‌ను ఆహ్వానించింది. ట్రేడ్ సెంటర్, ఫైవ్‌స్టార్ హోటల్ నిర్మాణంలో అనుభవం ఉన్న సంస్థలను ఆహ్వానించింది. ఈనెల 26న దీనికి సంబంధించిన ప్రీ బిడ్ సమావేశం జరుగుతుంది. నవంబరు 13 బిడ్‌లను సమర్పించేందుకు ఆఖరి గడువుగా నిర్ణయిస్తూ తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ బిడ్ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేస్తే దేశంలోనే మొదటిగా రికార్డుకెక్కనుంది.

# ఆదిత్య ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలకు రసస్వాదు ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ (క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ ) విభాగం ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన ీ ం రసస్వాదు ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలు అవార్డులు గెలుపొందినట్లు వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లిల సతీష్‌రెడ్డి తెలిపారు. మెరుగైన విద్యా ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్న న్యాక్ (ఎ. ఎ-ప్లస్, ఎ-ప్లస్ ప్లస్) గుర్తింపు పొందిన విద్యా సంస్థలు, నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్ ఎన్ఐఆర్ఎఫ్‌లో ర్యాంకులు సాధించిన విద్యా సంస్థల ప్రతినిధులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ చేతుల మీదుగా అవార్డులు అందజేసినట్లు సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రిన్సిపాల్ సెక్రటరీ జె. శ్యామలరావు, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి, ఐఐఐటీ శ్రీ సిటీ చిత్తూర్ చైర్మన్ ఎం.బాల సుబ్రహ్మణ్యం, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కె.రామ్మోహనరావు పాలొ న్నా ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి సారధ్యంలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల (న్యాక్ - ఎ-ప్లస్ ప్లస్ ) ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి , డీన్ డాక్టర్ జి.సురేష్, ఆదిత్య ఫార్మసీ కళాశాల (న్యాక్-ఎ) ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సతీష్‌కుమార్, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల (న్యాక్ -ఎ) ప్రో బి. వైదేహి అవార్డులు అందుకున్నారు.

ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థలకు చెందిన కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వ రసస్వాద ఎడు కేషనల్ ఎక్సలెన్స్ అవార్డు అందించడం ఆనందంగా ఉందన్నారు.





శనివారం పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో, లక్నోలో గోడదూకి వెళ్తున్న సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్

## ఎసిబి కోర్టులో పిటి వారెంట్‌పై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఎసిబి కోర్టులో ఫైబర్‌నెట్ కేసులో పీటీ వారెంట్‌పై విచారణ గురువారానికి వాయిదా పడింది.బుధవారం ఫైబర్‌నెట్ కేసులో పీటీ వారెంట్‌పై ఏసీబీ కోర్టులో సిఐడి తరపు న్యాయ వాది వివేకానంద సుదీర్ఘ వాదనలు వినిపించారు. ఈకేసుకు సంబంధించిన వివరాలు, ఎందరిని అరెస్ట్ చేసారనే విషయాలను ఎసిబి కోర్టు న్యాయ మూర్తికి వివరించారు. చంద్రబాబును కోర్టుకు తీసు కుని రావాలని వాదించారు.ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు కోర్టు తెలియవలసి వుందన్నారు. చంద్రబాబు తరపు న్యాయవాదులు ప్రతివాదనలకు సిద్ధమయ్యారు. కాల్‌డేటా పిటిషన్‌పై తమ వాద నలు వినాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు ఎసిబి కోర్టును అభ్యర్ధించారు.

ఈ క్రమంలో పిటి వారెంటుపై వాదనలు కొనసాగించేందుకు ఎసిబి కోర్టు సమ్మతించింది. తదుపరి విచారణను గురువారం మధ్యాహ్నాం 2.30గంటలకు వాయిదా వేసింది.వాదనల అనం తరం ఎసిబి కోర్టు తన నిర్ణయం వెల్లడించే అవకాశం ఉంది. ఇక హైకోర్టు ఆదేశాలతో ఇన్నర్‌రింగ్‌రోడ్డు స్కామ్ కేసులో పీటీ వారెంట్‌పై ఎసిబి కోర్టు వాయిదా వేసింది.ఈ క్రమంలో చంద్ర బాబు తరపు న్యాయవాదులు రైట్ టు ఆడియెన్స్ పిటిషన్‌ను ఎసిబి కోర్టులో దాఖలు చేసారు.కోర్టు ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

## అందీ అందని జీతాలు, పెన్షన్లు!

≫ కోవాలన్నారు. 13 లక్షల పైచిలుకు ఉద్యోగుల్లో నీలిరక్తం నిండినవారు కేవలం లక్షన్నర మందేనని, జగన్ గ్రహించాలన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల్ని పక్కనపెట్టి, ఎన్నికలకు వెళ్తే తనకు తిరుగుండని జగన్ అనుకోవటం మూర్ఖ త్వమే అవుతుందన్నారు. మాజీ సిఎం అరెస్టు విషయం తనకు తెలియదని చెప్పేస్థితిలో జగన్ ఉన్నారంటే ఆయన సిఎంస్థానంలో కొనసాగటానికి ముమ్మాటికీ అనర్హుడే అని అనాననరు. ప్రధాన ప్రతిపక్ష నేత అరెస్టు విషయం తనకు తెలియదని చెబుతూ, వెకిలినవ్వులు నవ్వుతూ, ఖూనీకోరు లను, దోపిడీదారులను సిఎం పెంచిపోషిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్‌కు ఇంకా 3 నెలలే సమయం ఉందన్నారు. 2024 ఫిబ్రవరిలో ఎన్నికలకు వెళ్తా నంటున్నారని, అదే నిజమైతే, ఉద్యోగులకు ఇవ్వా ల్సిన బకాయిలు ఎపుడు చెల్లిస్తారో, సిపిఎస్ వ్యవ హారాన్ని ఎలా పరిష్కరిస్తారో సమాధానం చెప్పాల న్నారు. పాలన ముగింపు దశలో ఉద్యోగులు, ఉపాధ్యాయులతో సున్నం పెట్టుకుంటే , జగన్‌రెడ్డికి జరిగే నష్టం ఊహకు అందదు అని అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబాలు అగ్నిపర్వతంలోని లావాలా ఈ ప్రభుత్వాన్ని , సిఎంను కచ్చితంగా దహిస్తారని అన్నారు.

## 'సుప్రీం'లో వాయిదా

≫ కేసులో తాము నేరాభియోగం చేస్తున్న చంద్రబాబుపై సిబిఐ విచారణ జరిగితేనే వాస్తవాలు వెల్లడి చూస్తాయని ఆళ్ల న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు.ఇరుపక్షాల వాదనల అనంతరంఈ కేసును తరువాతనే విచారిస్తామని, విచారణ తేది తరువాత వెల్లడిస్తాని సుప్రీం కోర్టు తెలిపింది.

## ఇన్నర్ రింగ్‌రోడ్ కేసు దర్యాప్తు అధికారి
# మార్పు వెనుక రాజకీయ కుట్ర

### టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర

**అమరావతి, అక్టోబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో తప్పుడు మార్గాల్లో చంద్రబాబునో, మరొకరినో ఇరికించాలన్న దురు ద్దేశ్యంతోనే జగన్ సర్కార్ దర్యాప్తు అధికారిని మార్చినట్టు స్పష్టమవుతోందని మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి గుంటూరు జిల్లా టిడిపి సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర వ్యాఖ్యానించారు. చంద్రబాబు అరెస్టు తనకు తెలియదని జగన్ చెప్పటం, ఆయన లోని నటనాకౌశలానికి మచ్చుతునక అని అన్నారు. జగన్‌కు తెలిసింది అరాచకం, దోపిడీ, విధ్వంసమే అని నరేంద్ర దుయ్యబట్టారు. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. శాంతిభద్రతల వ్యవహారాలు, వాటిని పర్యవేక్షించే విభాగాలు, విచారణా సంస్థలు అన్నీ సిఎం ఆధీనంలోనే ఉంటాయని అందరికీ తెలుసు అని అనాననరు. టిడిపి ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలపై విచారణ జరిపే సంస్థలు, అధికారులు అందరూ సిఎం కనుసన్నల్లోనే పనిచేస్తున్నారని ప్రజలకుబాగా తెలుసు అని అన్నారు. సిఎం, ప్రభుత్వం మోపే అన్ని అభియోగాలు, అభాండా లకు టిడిపి ఎప్పటికపుడు వాస్తవాలను అన్ని రూపాల్లో ఇప్పటికే ప్రజల ముందు ఉంచింద న్నారు. అవేవీ ఈ సిఎంకి, ప్రభుత్వానికి కన్పించవు అని అన్నారు.

కేవలం చంద్రబాబు జైలులో ఉండాలి. తాము ఆనందించాలన్నదే వారి లక్ష్యం అన్నారు. చంద్ర బాబు అరెస్టుపై ఆయన జైల్లో ఉండటంపై మంత్రులు అంబటి, అమర్నాథ్, మరి కొందరు వ్యాఖ్యలు వారి అహంకారానికి అజ్ఞానానికి నిదర్శన మని అన్నారు. నోరుందని ఇష్టమొచ్చినట్టు మాట్లాడే మంత్రులకు ప్రజలేతగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు.. చంద్రబాబునాయుడు భద్రత, జైలులోని పరిస్థితులపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేయటం మంత్రులకు హాస్యంగా కన్పిస్తోందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే జగన్ రాజకీయ కుట్రలు, వాటిలోపావులుగా మారిన అధికారులపై పూర్తిస్థాయి విచారణ జరిపించి, తప్పుచేసినవారిని కఠినంగా శిక్షిస్తుందని అన్నారు.

## చిన్నారుల పోషకాహారంలోనూ సిఎం కక్కుర్తి

### టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికర విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**అమరావతి, అక్టోబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీ పాఠశాల్లోని చిన్నారులకు అందించే పోషకాహారం విషయంలోకూడ జగన్‌రెడ్డి కక్కుర్తికి పాల్పడతున్నారని టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సాధి కర విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ఆరోపించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని వైఎస్సార్ పురుగుల పోషణగా మార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు.. రాష్ట్రంలో ఉన్న 55 వేలకు పైగా అంగన్‌వాడీ కేంద్రాలద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు 25 లక్షలమంది ఉంటే,, వారందరికీ రాష్ట్ర ప్రభుత్వమే నాణ్యమైన ఆరోగ్యకరైన పౌష్టికా హారం అందించాలని అన్నారు. కానీ వాస్తవంలో జరిగేది అందుకు పూర్తిభిన్నంగా ఉందన్నారు. చిత్తూరు జిల్లా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే ఖర్జూరాలో పాము కళేబరాలు బయట పడటం ఈ ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శన మని అన్నారు.

మంత్రి ఉషశ్రీ చరణ్ తక్షణమే ఖర్జూర ప్యాకెట్లలో పాముకళేబరం వచ్చిన ఘట నపై శాఖాపరమైన విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## బాబే సూత్రధారి

≫ఒక్క ఆధారం చూపించలేకపోయారన్నారు. రూ.3,300 ప్రాజెక్టు అని క్యాబినేట్ ఆమోదం పొంది జీవోలతో మొత్తం మార్చేశారన్నారు. అసలు రూ.3వేల కోట్లు ప్రాజెక్టు వస్తే రూల్స్ ప్రకారం ఎందుకు వ్యవహరించలేదన్నారు.ఫైనాన్స్ విభాగం కుడా ఇందులో తప్పులు ఉన్నాయని చెప్పినా వినిపించుకోలేదన్నారు.ఈ ప్రాజెక్టు మొత్తం కుట్రపూరితంగా జరిగిందనేందుకు అనేక సాక్ష్యాలు ఉన్నాయన్నారు.

ఈ కేసులో అన్ని విధాలుగా చంద్రబాబు నిందితుడ న్నారు..ఆయన సశ్చీలుడని, తప్పుగా కేసులో నిందితుడిగా ఇరికించామంటూ తెలుగుదేశం నాయ కులు ప్రయత్నిస్తున్నారన్నారు. వారు ఎన్ని చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.



బుధవారం సిఎం జగన్‌ను కలుసుకున్న టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి,మోటివేటర్ నైనా జైశ్వాల్

## సిఎం జగన్‌తో నైనా జైశ్వాల్ భేటీ

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి,మోటివేటర్ నైనా జైశ్వాల్ సిఎం జగన్‌ను తన కుటుంబ సభ్యు లతో కలిపి బుధవారం ఆయన క్యాంపు కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. చిన్నతనంలోనే టెబుల్ టెన్నిస్‌లో ప్రపంచ గుర్తింపు పొందడటమే కాకుండా, మంచిమోటీవేటర్‌గా, విద్యావేత్తగా ఎదిగినందుకు నైనా జైశ్వాల్‌ను సిఎం జగన్ అభినందించారు. నైనాహైదారాబాదీ అయిన ప్పటికి ఎపి ప్రభుత్వం ఆమెకు అండగా ఉంటుంద న్నారు, క్రీడాకారులందరికి స్ఫూర్తిదాయకంగా ఆమె మరింతగా రాణించాలని సిఎం జగన్ ఆకాంక్షను వ్యక్తంచేసారు. సిఎం జగన్ క్రీడారంగానికి, విద్యా రంగానికి అందిస్తున్న సహకారం నచ్చి,ఆయనను కలుసుకోవాలనే ఆసక్తితో వచ్చానని నైనా జైశ్వాల్ సిఎం జగన్‌కు తెలిపారు. మిమ్మల్ని చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని నైనా సీఎం జగన్‌తో అన్నారు.ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,నైనా తల్లి దండ్రులు భాగ్యలక్ష్మి, అశ్వని కుమార్, సోదరుడు అగస్త్యలు సీఎం జగన్‌ను కలుసుకున్నారు.

## లోకేష్‌కు 50 ప్రశ్నలు

≫ఏ-14గా లోకేష్ ఉన్నారు. ఈ కేసులో ఆయన అలైన్‌మెంట్‌లో మార్పు అనే అంశంలో ముందస్తు సమాచారం కలిగి ఉన్నారనేది అభియోగాల్లో ఒక్కటి,అందుకే ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసం హెరిటెజ్ ఫుడ్స్‌కు భూములు కొనుగోలు వ్యవహారం సాధించారని సిఐడి అభియోగిస్తుంది. నిన్నటి విచారణలో మొత్తం 49 ప్రశ్నలకు సిఐడి అధికారులకు నారా లోకేష్ నుంచి బదులు తెలుసు కునే ప్రయత్నం చేసారు.పెద కాకాని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్‌ల ఆధారంగా నారా లోకేష్‌ను సిఐడి అధికారులు ప్రశ్నించారు. ఏ-1 నిందితునిగా ఉన్న చంద్రబాబు ఉంచి రింగ్ రోడ్డు ఆలైన్మెంట్‌లో మార్పు సమాచారం మీకుందా అని సిఐడి లోకేష్‌ను ప్రశ్నించిన సందర్భంలో అధికారులపై మండిపడినట్లు చెబుతున్నారు. లింగమనేని రమేష్‌తో ఉన్న సంబంధాలు, మంగళ గిరి, తాడేపల్లి, తుళ్లూరు పరిసరాల్లో భూములు ఎందుకు కొనుగోలు చేసారని సిఐడి ప్రశ్నించింది. నారా లోకేష్ నుంచి ఆశించిన రీతిలో సహకారం లేకపోవడంతో సిఐడి ఆయనను విచారణ రావాలని నోటీసులు ఇచ్చింది.ఈ రోజు విచారణలోను లోకేష్ సిఐడి ప్రశ్నలకు లోకేష్ పూర్తిస్థాయిలో స్పందించ లేదంటున్నారు.

విచారణ అనంతరం లోకేష్ మీడియాతో మాట్లా డుతూ తాను టిడిపి జాతీయ కార్యదర్శి హోదాలో పార్టీపనులపై బీజీగా ఉంటానని చెప్పినా వినకుండా సిఐడి తనను రెండు రోజులు విచారించిందన్నారు. సమయం వృధాతప్ప వాళ్లు సాధించేదిమీ లేద న్నారు. అనంతరం ఆయన విజయవాడ నుంచి ఢిల్లీ వెళ్లేందుకు బయలు దేరారు.

## 'మేరా యువ భారత్'

≫ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అక్టోబర్ 31న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించను న్నారు. కేబినెట్ భేటీలో కొన్ని ఖనిజాలకు సంబంధించిన రాయల్టీ రేట్లను నిర్ణయించారు. లిథియం, నియోబియం ఖనిజాలకు 3 శాతం. అరుదుగా లభించే ఖనిజాలకు 1 శాతం చొప్పున రాయల్టీ విధించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 299362
2nd Prize Rs.7000/- 08074
3rd Prize Rs.3500/-
02359 03270 20840 44813 50878
51473 52450 59165 85722 90010
4th Prize Rs.200/-
0279 3186 3518 3568 3773 4703 5240
6401 8105 8191
5th Prize Rs.100/-
1442 2131 3284 3306 6151 6765 7944
7962 9491 9495
6th Prize Rs.50/-
0040 1602 3555 4529 5694 7756 8932
0151 1697 3581 4682 5797 7826 8944
0184 1774 3621 4718 5892 7969 8984
0196 1903 3727 4738 5900 7976 8985
0322 1912 3782 4841 6123 8268 9212
0372 1942 3802 5016 6429 8330 9337
0419 1992 3806 5078 6538 8347 9442
0519 2007 3909 5152 6815 8504 9514
0634 2215 3989 5213 7049 8525 9569
0850 2216 4052 5407 7136 8543 9925
0854 2496 4225 5463 7201 8552
0990 2514 4320 5536 7294 8674
1222 2739 4358 5548 7330 8725
1286 2769 4458 5605 7344 8896
1580 2842 4517 5666 7416 8931

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 934844
2nd Prize Rs.7000/- 53187
3rd Prize Rs.3500/-
00495 08960 21803 27218 32997
33370 63347 91109 94877 98821
4th Prize Rs.200/-
0528 2201 2667 2785 3615 4560 4591
7563 9065 9625
5th Prize Rs.100/-
0230 4241 4777 5049 5568 6027 7753
7809 7821 9287
6th Prize Rs.50/-
0183 1320 2930 3897 5518 7273 8533
0239 1448 2945 4016 5584 7299 8676
0278 1734 3019 4166 6090 7548 8788
0375 1939 3078 4274 6179 7631 9056
0410 1986 3149 4351 6182 7665 9140
0437 2013 3233 4378 6456 7767 9210
0521 2097 3363 4497 6517 7856 9493
0583 2353 3394 4546 6780 7910 9802
0718 2420 3416 4600 6819 8052 9811
0825 2459 3425 4707 6839 8084 9983
0939 2484 3506 4845 6997 8160
0960 2538 3544 5103 7039 8314
0999 2590 3563 5379 7211 8342
1058 2658 3612 5448 7248 8460
1220 2847 3730 5517 7253 8511

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 311583
2nd Prize Rs.7000/- 05300
3rd Prize Rs.3500/-
11331 25883 42814 44616 56162
60579 60894 66276 84840 87253
4th Prize Rs.200/-
1138 1625 3250 3342 4456 5520 6342
8438 8471 8906
5th Prize Rs.100/-
3713 5125 5816 5878 6085 7095 7616
7933 8773 9099
6th Prize Rs.50/-
0298 2165 3131 4358 5765 7630 8990
0427 2256 3254 4424 5903 7667 9003
0465 2323 3257 4508 5908 7715 9018
0657 2363 3325 4607 6052 7780 9346
0742 2377 3386 4610 6166 7842 9513
0918 2428 3464 5030 6191 7955 9519
1057 2522 3516 5090 6405 8036 9732
1187 2555 3550 5149 6591 8159 9792
1470 2605 3722 5320 6934 8371 9924
1639 2700 3937 5393 7190 8380 9994
1799 2917 4002 5414 7201 8468
1932 2941 4009 5429 7307 8497
2087 2981 4068 5500 7466 8526
2088 3067 4183 5558 7564 8750
2155 3093 4224 5661 7609 8889

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 942627
2nd Prize Rs.7000/- 73031
3rd Prize Rs.3500/-
16801 18982 28978 33095 53830
58267 61514 66451 77737 92364
4th Prize Rs.200/-
0441 1329 1707 3426 6528 6656 7472
7702 9205 9648
5th Prize Rs.100/-
0115 2773 2991 3697 4322 7478 7991
8241 9226 9944
6th Prize Rs.50/-
0149 1937 3255 4677 6336 8091 9010
0280 2196 3326 4772 6522 8200 9160
0327 2316 3512 4923 6566 8211 9251
0598 2603 3517 5026 6595 8269 9343
0753 2610 3522 5073 6602 8423 9612
0865 2720 3826 5216 6766 8447 9738
1044 2727 3833 5464 6774 8499 9784
1249 2816 4016 5591 6790 8525 9948
1264 2823 4086 5807 6812 8569 9971
1380 2857 4183 5814 6947 8585 9981
1465 2877 4227 5954 7391 8733
1610 2984 4327 6016 7614 8762
1679 2994 4351 6076 7747 8919
1809 3030 4525 6179 7779 8939
1860 3161 4668 6218 7802 8984

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 649705
2nd Prize Rs.7000/- 80992
3rd Prize Rs.3500/-
22364 28783 29017 41995 49490
67743 77312 77549 87981 96425
4th Prize Rs.200/-
0393 0505 4919 6593 7192 7494 7713
8195 8254 9605
5th Prize Rs.100/-
0237 0655 0872 1805 1882 2864 3835
6360 7034 9200
6th Prize Rs.50/-
0006 1265 3093 4445 5783 7459 8743
0067 1409 3131 4541 6112 7632 9167
0070 1473 3531 4843 6197 7807 9283
0307 1483 3740 4874 6211 7931 9411
0403 1499 3833 4890 6303 7960 9473
0611 1753 3952 4977 6356 7980 9474
0773 1831 4008 5017 6523 8182 9513
0860 1912 4084 5043 6609 8388 9764
0864 1991 4090 5045 7114 8453 9920
0910 2098 4096 5092 7159 8477 9932
1067 2342 4114 5354 7173 8541
1200 2616 4127 5456 7194 8567
1230 2875 4207 5523 7199 8594
1244 3021 4264 5709 7264 8665
1247 3075 4375 5769 7269 8724

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 494638
2nd Prize Rs.7000/- 06778
3rd Prize Rs.3500/-
16966 25909 33119 33811 43606
49068 64224 71896 71996 84504
4th Prize Rs.200/-
0909 1255 3731 4153 5196 5681 6050
6281 7201 8111
5th Prize Rs.100/-
2325 3947 4017 5867 6320 6779 6858
7597 9145 9350
6th Prize Rs.50/-
0141 1279 2582 4125 5949 7702 9092
0152 1467 3037 4163 6392 7740 9100
0155 1516 3055 4181 6451 7777 9155
0170 1640 3103 4305 6494 7827 9399
0216 1828 3397 4345 6531 7946 9502
0263 1831 3398 4500 6670 8039 9595
0305 2035 3728 4537 6700 8101 9761
0393 2104 3733 4774 7007 8287 9839
0843 2123 3747 4832 7009 8414 9935
0855 2209 3804 4979 7021 8668 9938
0943 2218 3875 5129 7123 8764
1145 2332 3908 5482 7171 8815
1203 2337 3921 5591 7291 8827
1241 2512 4045 5620 7331 8933
1272 2565 4102 5819 7493 9083

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 895921
2nd Prize Rs.7000/- 07176
3rd Prize Rs.3500/-
20277 36960 52367 53300 63270
68896 70801 78454 79503 85953
4th Prize Rs.200/-
1540 2023 5546 5617 5657 5817 6058
6202 7402 8213
5th Prize Rs.100/-
0595 0902 6154 6250 6508 6816 6971
7752 9901 9950
6th Prize Rs.50/-
0116 2032 3561 4410 6604 8298 9363
0234 2105 3614 4835 6624 8303 9378
0321 2138 3634 4999 6691 8547 9416
0340 2201 3715 5151 6809 8584 9485
0521 2308 3737 5417 6842 8591 9549
0714 2408 3746 5481 6957 8597 9555
0723 2413 3764 5565 6969 8634 9591
0779 2480 3840 5594 7025 8644 9614
1020 2803 3849 5672 7523 8651 9723
1077 2831 3870 5710 7693 8739 9888
1224 3234 3972 5751 7903 8773
1467 3353 4260 6168 7915 8950
1625 3502 4304 6295 7917 8999
1690 3517 4348 6322 7930 9144
1730 3532 4380 6423 8103 9222

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 494848
2nd Prize Rs.7000/- 17408
3rd Prize Rs.3500/-
00245 05203 27350 36412 36832
38603 43194 73472 84575 86328
4th Prize Rs.200/-
1574 2009 3121 3533 3990 4094 5696
7161 7687 8036
5th Prize Rs.100/-
0878 1124 1670 3184 5227 5597 5785
6785 8555 8842
6th Prize Rs.50/-
0047 1859 3220 4635 6118 7978 8946
0107 1886 3341 4722 6165 8005 9079
0117 1952 3424 4812 6211 8008 9109
0141 1966 3438 4823 6335 8028 9253
0361 2012 3477 5154 6521 8029 9401
0484 2106 3645 5259 6611 8042 9626
0500 2190 3769 5349 6856 8280 9629
0601 2252 3770 5355 6939 8435 9831
0626 2741 3920 5370 7270 8483 9882
0770 2745 3923 5394 7362 8568 9902
0984 2790 4026 5770 7491 8606
1016 2859 4205 5771 7517 8709
1273 2940 4341 5917 7625 8851
1534 2966 4403 5979 7836 8853
1714 3001 4620 6022 7847 8861

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 925371
2nd Prize Rs.7000/- 42528
3rd Prize Rs.3500/-
04592 07561 13405 16885 35277
71348 76139 90480 97842 98561
4th Prize Rs.200/-
0379 1227 2608 3696 5044 5180 7331
8288 8666 8914
5th Prize Rs.100/-
2555 5943 6082 6446 6680 6977 7067
8325 8465 9766
6th Prize Rs.50/-
0132 2569 3344 4890 6467 7532 9001
0246 2622 3379 4926 6496 7551 9081
0288 2632 3408 5004 6582 7588 9226
1177 2730 3522 5296 6606 7767 9316
1207 2811 3587 5346 6615 7877 9564
1544 2866 3632 5350 6662 8151 9690
1715 2870 3676 5488 6705 8155 9789
1745 3014 4027 5554 6805 8177 9823
1820 3042 4212 5565 6819 8197 9824
1881 3094 4246 5649 6983 8672 9992
1921 3106 4359 5656 7014 8690
2174 3205 4495 5704 7266 8787
2249 3247 4704 5748 7372 8815
2342 3313 4751 5764 7377 8861
2510 3315 4809 6281 7400 8969

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 945142
2nd Prize Rs.7000/- 38749
3rd Prize Rs.3500/-
17035 32391 35060 42142 50248
64397 65867 68061 71754 90840
4th Prize Rs.200/-
1505 1764 1868 2477 2779 3294 4311
5222 7111 9083
5th Prize Rs.100/-
0425 1423 1469 2537 3832 4986 5239
5570 6202 9051
6th Prize Rs.50/-
0160 1448 3442 5042 5997 7672 9481
0174 1504 3765 5129 6003 7726 9553
0213 1560 3863 5134 6030 7937 9563
0510 1728 3880 5194 6412 8263 9657
0532 2004 4003 5325 6581 8329 9681
0548 2086 4223 5430 6708 8332 9764
0731 2177 4402 5440 6739 8592 9820
0918 2196 4445 5478 6817 8640 9930
1033 2478 4521 5510 6942 8729 9983
1072 2920 4625 5526 6950 8762 9990
1101 3039 4638 5597 7227 8807
1155 3104 4676 5834 7349 8812
1160 3108 4683 5881 7470 8845
1301 3119 4789 5903 7522 8882
1337 3436 4871 5954 7644 9250

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:11/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 449545
2nd Prize Rs.7000/- 73342
3rd Prize Rs.3500/-
16292 16498 38918 49902 51854
62488 73969 84627 84784 95222
4th Prize Rs.200/-
0017 3684 4093 4279 4355 5504 6622
6745 7025 7214
5th Prize Rs.100/-
0192 1243 3140 3397 4798 6362 6710
6722 8293 8611
6th Prize Rs.50/-
0003 1507 2850 3928 5774 7905 9278
0031 1608 3005 3950 5898 7999 9335
0086 1743 3123 3998 6170 8038 9597
0230 1759 3187 4191 6278 8063 9612
0328 1822 3230 4224 6398 8169 9741
0515 1828 3244 4374 6534 8372 9778
0528 1930 3329 4392 6828 8534 9813
0545 1954 3344 4402 7078 8562 9818
0592 2035 3355 4672 7111 8739 9836
0606 2216 3381 4674 7232 8740 9891
0707 2268 3486 4694 7467 8851
0789 2468 3553 4737 7725 8861
0823 2497 3707 5371 7745 8927
1090 2762 3773 5439 7786 9113
1290 2847 3786 5583 7790 9147

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 315432
2nd Prize Rs.7000/- 59156
3rd Prize Rs.3500/-
15138 26657 37764 48661 59576
61664 72377 83164 94469 94882
4th Prize Rs.200/-
2074 2163 2840 3017 3390 3540 4874
6392 8628 9581
5th Prize Rs.100/-
1354 2099 3548 4229 5294 5621 6298
7697 8328 8630
6th Prize Rs.50/-
0188 2244 3247 4731 6599 8378 9494
0190 2294 3276 4855 6697 8389 9587
0244 2330 3513 4997 6721 8550 9665
0245 2376 3541 5021 6762 8596 9681
0289 2429 3545 5108 6975 8613 9775
0336 2509 3663 5256 7079 8660 9798
0510 2589 3673 5328 7321 8677 9811
0535 2757 3835 5544 7579 8682 9875
0637 2866 4217 5636 7583 8751 9932
0872 2892 4330 5817 7586 8996 9984
1213 2980 4343 5870 7649 9160
1356 3008 4355 6053 7681 9175
1517 3022 4429 6346 7758 9188
1772 3120 4625 6406 8087 9229
1817 3240 4657 6586 8353 9231

## 15కు 'ఇ-క్రాపింగ్' పూర్తి

≫ గర్భిణీలకు,బాలింతలకచు మూడు కేజీల పోషక బియ్యం ప్యాకెట్లును ఇంటికే రేషన్ పథకం కింద పంపిణీ చేస్తున్నామన్నారు. రాయలసీమ జిల్లాల్లో రేషన్ పంపిణీలో బియ్యంతో పాటు రాగులు,జొన్నలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే రాగులు, జొన్నలు పంపిణీ చేస్తామన్నారు.వచ్చే తరుణంలో 50లక్షల ధాన్యం సేకరిస్తామన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏప్రిల్‌లో 4225 సిహెచ్‌సీలకు యంత్ర పరిక రాలు, టార్పాలిన్లు, మూడువిడుతలుగా స్ప్రేయర్లు పంపిణీ చేసా్‌మన్నారు..రైతులు పండించే పంట లకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కె టింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తోందన్నారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాల న్నారు..గోదాములకు, శీతల గిడ్డంగులకు, శీతల గదుల నిర్మాణం,ఇతర సదుపాయాలకు మనం రూ.నాలుగువేలు కోట్లు కేటాయిస్తున్నందున ఆ మేరకు వెంటనే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేయాలన్నారు.చరిత్రలో ఒక విప్లవాత్మకమైన మార్పుకు ఇది నాంది రైతు భరోసా కేంద్రాల అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్‌తో పాటు,మార్కెటింగ్, గిట్టుబాటు ధర చెల్లింపు,ధరలస్థిరీకరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు వంటి సదు పాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కీలకంగా రైతులకు ఈకేంద్రాల్లో నాణ్యమైన విత్త నాలు, పురుగుమందులు, ఎరువులు, ఆక్వాఫీడ్, పశువుల దాణా సరఫరా లభిస్తాయన్నారు. ఇక్కడ, పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు. మార్కె టింగ్ ఇంటిలిజెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు ఈ కేంద్రాలకు ధరవరులపై సమగ్ర సమాచారం లభి స్తుందన్నారు.రైతులకు సాగు,సస్యరక్షణ చర్యలతో పాటు, ఆధునీక వ్యవసాయ విజ్ఞానానికి సంబం ధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు.

ఇంటి గ్రెటెడ్ కాల్ సెంటరు నెంబరు 155251 ద్వారా రైతులకు సలహాలు,సూచనలు లభిస్తాయని తెలిపారు. ప్రతి వైఎస్సాఆర్ రైతు భరోసా కేంద్రం లోను గోదాములు నిర్మించాలని స్పష్టం చేసారు. ఆర్‌బికెల్లో నిర్మించే గోదాములు, సార్టింగ్,గ్రేడింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వలన రూ.350 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేసి,ఆ వివరాలను సిఎం జగన్ తెలిపారు. రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అందివ్వ గానే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్ధను చూపించాల న్నారు.మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమా చారాన్ని అందించాలన్నారు.వ్యాపారుల వివరాలు కుడా రైతులకు వెంటనే తెలుగు భాషలో తెలియ జేసేలా సదు పాయం కల్పించాలన్నారు.వీటన్నింటి వల్ల రైతుల ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు,ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండ కూడదని సిఎం వైఎస్ జగన్ అన్నారు.

ఈ ఏడాది ఆర్బీకెల ద్వారా 2023-24లో 10.5 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు ఇవ్వాలని పెట్టుకున్నట్లు తెలిపారు.పొలంబడి కార్యక్రమాల ద్వారా వరి,వేరుశనగలో 15శాతం,పత్తిలో 12 శాతం, మొక్కజొన్నలో5శాతం పెట్టుబడి ఖర్చులు తగ్గాయని అధికారులు సమావేశంలో వివరించారు. 26 రైతు ఉత్పదాక సంస్థలకు, గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్‌కు సర్టిఫికేట్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. పత్తిలో 16శాతం, మొక్కజొన్నలో 15శాతం, వేరు శనగలో 12శాతం, వరితో 9శాతం దిగుబడులు పెరిగామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండ లానికి ఒక శీతలగిడ్డంగి(కోల్డుస్టోరేజీ) నిర్మించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా వీటిని ఏర్పాటు చేయనున్నది. రైతుల తమ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను లభించే వరకు గిడ్డంగుల్లో నిల్వ చేసుకునే వీలు కల్పిస్తోంది.ఉద్యాన పంటలతో అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. జాతీయ స్థాయిలో మన వ్యవసాయ రంగ సంస్కరణలకు మంచి గుర్తింపు లభించిందని స్పష్టం చేసారు. ప్రపంచ బ్యాంకు సైతం వ్యవసాయరంగంలో మనం అనుసరిస్తున్న విధానాలను అభినందించిం దన్నారు.ఈ అంశాలను సిఎం జగన్ సమీక్షా సమావేశంలో ప్రస్తావించారు.వ్యవసాయరంగానికి తమ ప్రభుత్వం చేయూతగా నిలుస్తున్న విషయం తెలిపారు. ఇప్పటికే వ్యవసాయ రంగానికి రూ.11,589 కోట్లు 2023-24 ఆర్థిక బడ్జెట్‌లో కేటాయించారు. వ్యవసాయానికి ప్రత్యేకించిన బడ్జెట్‌లో రూ.41,436 కోట్లు కేటాయించారు. రైతులకు కావాల్సిన అన్ని సేవలను గ్రామ స్థాయిలోనే అందిస్తున్నామన్నారు.రైతుల ఉత్పత్తు లలో స్థానిక మార్కెట్లు,జనతా బజార్లు ద్వారా కనీసం 30శాతం విక్రయాలు జరగాలని సిఎం జగన్ అన్నారు. మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషి చేయాల న్నారు.

ంతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకు రావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేసారు.దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు,అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు. ఆ మేరకు డేటా బేస్ రూపొం దించాలని సిఎం జగన్ సూచించారు,ఆర్బీబికేల పరిధిలో కిసాన్ డ్రోనుల వినియోగానికి గాను ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, తాడేపల్లిలోని డీఆర్‌ఓజీఓ ఆర్టీపీవో కేంద్రాల్లో 422మందికి కిసాన్‌డ్రోనులపై శిక్షణ ఇచ్చామ న్నారు. మంత్రులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, కారు మూరి నాగేశ్వరరావు,డాక్టర్ సిదిరి అప్పలరాజు, ఏపీ అగ్రిమిషన్ వైఎస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణ ద్వివేది, వ్యవసాయశాఖ ప్రత్యేక కమీషనర్ సి,హరికిరణ్, ఉద్యానశాఖ కమీషనర్ శ్రీధర్, విత్త నాభివృద్ధి సంస్థ ఎండి డాక్టర్ శేఖర్‌బాబు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ విజయసునీత ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 12-10-2023, గురువారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
త్రయోదశి రా.7.53
పుబ్బ ఉ.11.36, వ.రా.7.34-9.20,
దు.ఉ.9.56-10.43,
2) మ.2.39-3.26
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

### వార్తాఫలం

**మేషం:** శతృవర్గం బలహీనతలు తెలుసుకుని నేర్పుగా వ్యవహరిస్తారు. పనులు పూర్తి.

**వృషభం:** ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులు అవుతారు. నిదానమే ప్రధానమన్న సూక్తిని గుర్తుంచుకోండి.

**మిథునం:** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఇంటాబయటా మీదే పై చేయిగా ఉంటుంది.

**కర్కాటకం:** ఇరుగుపొరుగు వారితో వివాదాలు తప్పకపోవచ్చు. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

**సింహం:** గతంలో మీకు సానుకూల పడని వ్యవహారాలు నేడు సానుకూల పడతాయి. వస్తులాభం.

**కన్య:** రక్త సంబంధీకుల వలన సహాయం లభిస్తుంది. స్థిరాస్తుల వివాదాలు ఓ కొలిక్కి వస్తాయి.

**తుల:** జీవితభాగస్వామితో స్వల్ప విభేదాలు సూచిస్తున్నాయి. వాహన సౌఖ్యం పొందుతారు.

**వృశ్చికం:** గతంలో మీరిచ్చిన ఋణాలు వసూలు అవుతాయి. నిష్కారణ భయం వేధిస్తుంది.

**ధనుస్సు:** శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువగా ఉన్నట్లు తోస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అనుకూలం. కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు.

**కుంభం:** చెల్లించవలసిన డబ్బుకై వత్తిడి అధికమవుతుంది. నూతన విద్యావకాశాలు.

**మీనం:** మధ్యవర్తిగా ఉండి మాట్లాడేదానికన్నా మాట్లాడక పోవటం చెప్పదగిన సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రోహిత్ సెన్సేషనల్ సెంచరీ



## టీం ఇండియా వరుసగా రెండోవిజయం

### అఫ్ఘానిస్థాన్‌పై 8వికెట్ల తేడాతో గెలుపు

ఢిల్లీ: వన్డేవరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియా వరుసగా రెండో మ్యాచ్‌లో విజయం సాధించింది. బుధవారం ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 15ఓవర్లు మిగిలి ఉండగానే 8వికెట్ల తేడాతో గెలుపొందింది. 273 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారతజట్టు ..35ఓవర్లలోనే 2వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ రోహిత్ శర్మ (84బంతుల్లో 131 రన్స్) అద్భుతమైన సెంచరీ నమోదు చేసి సచిన్‌రికార్డు బ్రేక్ చేశాడు. ఇషాన్ కిషన్ 47బంతుల్లో 47పరుగులు చేసి హాఫ్ సెంచరీ చేరువగా వచ్చిఔట్ అయ్యాడు. ఆతర్వాత క్రీజ్‌లోకి వచ్చిన కోహ్లి (55),శ్రేయస్సు అయ్యర్ (25), కూడా స్కోర్ బోర్డును పరిగెత్తించారు. అఫ్గాన్ బౌలర్లలో రషీద్‌ఖాన్ వికెట్లు తీశాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఆఫ్గానిస్తాన్ నిర్ణీత 50ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 272 చేసింది. రెహ్మానుల్లా గుర్బాజ్ (21), ఇబ్రహీం జాద్రాన్ (22), రహమత్ షా (16), తక్కువ స్కోర్‌కే పెవిలియన్ చేరినా ..కెప్టెన్ హాస్మతుల్లా షాహిదీ (80: 80బంతుల్లో 8ఫోర్లు ,1సిక్స్ ), మిడిల్ అర్డర్ బ్యాటర్ అజ్మతుల్లా ఓమర్జాయ్ (62: 69బంతుల్లో 2ఫోర్లు ,4సిక్స్‌లు )కీలక ఇన్నింగ్స్ ఆడి స్కోరుబోర్డునుపరిగెత్తించారు. వీరిద్దరు కలిసి నాలుగో వికెట్‌కు 121 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. మహ్మద్ నబీ (19), రషీద్‌ఖాన్ (16), ముజీబుర్ రెహ్మాన్ (10), నవీనుల్ హాక్ (9), పరుగుల చేశారు. భారత్ బౌలర్లలో బుమ్రా 4వికెట్లు పడగొట్టగా ..హార్థిక్ పాండ్యా 2, శార్దూల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్‌తలో వికెట్ దక్కించుకున్నారు.

**14న పాకిస్థాన్‌తో మ్యాచ్ ..**

కాగా వరల్డ్‌కప్‌లో తన తొలి మ్యాచ్‌ను అసీస్‌తో ఆడిన భారత్ ఆమ్యాచ్‌లో గెలిచిన సంగతి తెలిసిందే. ఆఫ్గాన్‌తోమ్యాచ్ తర్వాత భారత్ పాకిస్తాన్‌తో తలపడనుంది. ఈనెల 14న అహ్మదాబాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఈరసవత్తర పోరుకు వేదిక కానుంది.

ఆట





## క్రీడాకుసుమాలు జ్యోతిరేఖ, కోనేరు హంపికి

# ఘనస్వాగతం

**గన్నవరం:** ఆసియా క్రీడల్లో బంగారు పతకాలు సాధించచిన జ్యోతిసురేఖ, స్వదేశానికి చేరుకున్నారు. కోనేరు హంపితో కలిసి బుధవారం గన్నవరం విమానాశ్రయానికి ఆమె చేరుకున్నారు. ఈసందర్భంగా వారికి అభిమానులు వారికి ఘన స్వాగతం పలికారు. చైనాలోని హౌంగ్‌జౌలో జరిగిని ఆసియా క్రీడల్లో అర్చరీలో ఒకేసారి మూడు స్వర్ణాలు సాధించడం గర్వంగా ఉందని జ్యోతిసురేఖ తెలిపారు. చెస్‌లో రజతం సాధించడం ఆనందంగా ఉందని కోనేరు హంపి పేర్కొన్నారు. ఆసియా క్రీడలు రెగ్యూలర్‌గా జరిగేవి కావని ..2006,2010 తర్వాత ఈఏడాదే జరిగాయని వెల్లడించారు.



# బాడ్మింటన్ ప్రోస్ మెంటర్‌గా సైనా నెహ్వాల్




**హైదరాబాద్:** దక్షిణభారత దేశంలో ప్రీమియర్ బాడ్మింటన్ కోచింగ్ అకాడమీ ,బ్యాడ్మింటన్ ప్రోస్ ఇప్పుడు బ్యాడ్మింటన్ లెజెండ్ సైనా నెహ్వాల్‌ను మెంటర్‌గా ఎంచుకున్నట్లు వెల్లడిచింది. ఈమేరరకు బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో అకాడమీ సిఈఓ థామస్ కప్పర్, ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ విజయ్‌లాన్సీతోపాటు అర్జున అవార్డు గ్రహీత ఒలింపియన్ అనూప్ శ్రీధర్‌తో కలిసి ప్రకటించారు.

ఈ సందర్భంగా సైనా నెహ్వాల్ మాట్లాడుతూ నాకు చాలా అందించిన బ్యాడ్మిటన్ క్రీడకు తిరిగి ఇవ్వాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాని బ్యాడ్మింటన్ పట్ల లోతైన అవగాహాన ,ఒకే తరహా అభిరుచులు కలిగిన ,అత్యున్నత వృత్తిపరమైన ప్రమాణాలు నిలబెట్టడానికి కట్టుబడిన వ్యక్తులతో పనిచేయాలని కోరుకున్నాని ఆవకావశం తనుకు ఇప్పుడు లభించిందన్నారు. కాగా మెంటర్‌గా సైనా వర్థమాన బ్యాడ్మింటన్ క్రీడాకారుల ప్రతిభను పెంపొందించడానికి, వారి శ్రేష్టతవైపు నడిపించడానికి తమ విజ్ఞానం, నైపుణ్యం, అనుభవం అదించనున్నారు. ఈఅకాడమీలు దక్షిణ భారతదేశంలో హైదరాబాద్,బెంగళూరుతోపాటు ముంబై వంటి ప్రముఖ ప్రదేశాల్లో ఉన్నాయి.

# స్విస్ బ్యాంకుల నుంచి భారత్‌కు కొత్త లిస్ట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** గతంలో స్విస్ బ్యాంకులు పన్ను ఎగవేతదారులకు స్వర్గధామంగా ఉండేవి. పలువురు బడా రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు తమ సంపదను అక్కడికి తరలించి పన్నుపోటు నుంచి తప్పించుకునే వారు. అయితే వారి అకౌంట్స్ వివరాలను ఇండియాతో పంచుకోవడానికి స్విట్జర్లాండ్ ప్రభుత్వం అంగీకరించడంతో పరిస్థితి పూర్తిగా మారి పోయింది. తాజాగా కొత్త లిస్ట్ భారత్ చేతికి వచ్చింది. స్విస్ బ్యాంకుల్లో నగదు దాచుకున్న భారతీయుల ఖాతా వివరాల కొత్త లిస్ట్ అందినట్లు కేంద్రం తెలిపింది. అయితే దీనిపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) చైర్మన్ నితిన్ గుప్తా స్పందించారు. ఆ వివరాలను ఆదాయపు పన్ను శాఖ విశ్లేషిస్తున్నట్లు చెప్పారు. ఏవైనా ఎగవేత, నల్లధనంకు సంబంధించిన మూలాలు దొరికితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




'వార్షిక ఆటోమేటిక్ ఇన్ఫర్మేషన్ ఎక్స్ఛేంజీలో భాగంగా స్విస్ బ్యాంకులోని భారతీయ పౌరుల, సంస్థల బ్యాంకు ఖాతాల సమాచారం అందింది. స్విట్జర్లాండ్ దాదాపు 36 లక్షల ఆర్థిక ఖాతాల వివరాలను 104 దేశాలతో పంచుకుంది' అని నితిన్ గుప్తా తెలిపారు. తొలిసారిగా 2019లో భారత్‌తో ఈ సమాచార మార్పిడి జరిగ్గా ఇది ఐదోసారి. 'నేను రెండేళ్లకు పైగా స్విస్ రాయబారిగా ఉన్నాను. నల్లధనం గురించి దాదాపు ఎటువంటి సమాచారం వినలేదు. స్విట్జర్లాండ్, భారత్ మధ్య బ్యాంకింగ్ సమాచార మార్పిడి గురించి 2018లో ద్వైపాక్షిక ఒప్పందం కుదిరింది. తద్వారా నల్లధనం సమస్య పరిష్కరించబడింది' అనిస్విస్‌రాయబారి తెలిపారు.

# వాణిజ్యం

## పారిశ్రామిక రుణాల్లో మందగమనం

**ముంబై, అక్టోబరు 11:** బ్యాంకులు ఎక్కువగా కార్పొరేట్ రుణాల ద్వారానే అధికంగా లాభాలు సంపాదిస్తుంటాయి. అయితే గత కొంతకాలంగా బ్యాంకు రుణాల సరళి మారుతోంది. కొన్నేళ్ల నుంచి ఇండస్ట్రీయల్ రంగానికి అధికంగా రుణాలు ఇస్తున్న బ్యాంకులు, ప్రసుత్తం వాటి వాటా తగ్గిస్తున్నాయి. అందుకు బదులుగా వ్యక్తిగత రుణాలు ఇవ్వడంతో మొగ్గుచూపుతున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. అయితే ఆర్‌బిఐ మానిటరీ పాలసీ నివేదిక ప్రకారం, బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో దాదాపు 32.1శాతం వ్యక్తిగత రుణాలు, సర్వీస్‌సెక్టార్‌కు 28.4 శాతం, ఇండస్ట్రీ రంగానికి 26.2 శాతం, 13.3 శాతం వ్యవసాయ రంగానికి ఇస్తున్నట్లు వెల్లడించింది. హౌసింగ్, వెహికిల్, క్రెడిట్ కార్డు రుణాలు తగ్గిపోయాయి. గత పదేళ్లలో ఇండస్ట్రీ రంగానికి వచ్చే రుణాలు 46శాతం నుంచి 26శాతం మేర క్షీణించాయి. అదే వ్యక్తిగత రుణాలు మాత్రం 18 శాతం నుంచి 32 శాతానికి పెరిగాయి. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు, ఇతర హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీల సంఖ్య పెరగడంతో అవి సర్వీస్ రంగంలో ఉన్న కంపెనీలకు ఎక్కువగా రుణాలు కల్పిస్తున్నాయి. ఇండస్ట్రీయల్ రంగానికి బ్యాంకులు రుణాలు ఇవ్వడం తగ్గించడంతో కార్పొరేట్‌కంపెనీలు ఇతరప్రత్యామ్నాయ మార్గాల వైపు చూస్తున్నాయి. అయితే కంపెనీలు రుణ సమీకరణతో పాటు సంస్థ ఆర్థికవృద్ధిపై దృష్టిసారిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని బ్యాంకింగ్ రంగ నిపుణులు అభిప్రాయపడ్డారు.

## ఆరేళ్ల కనిష్టానికి నిరుద్యోగిత రేటు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** భారత్‌లో జులై 2022 -జూన్ 2023 మధ్యకాలంలో 15యేళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు గల వ్యక్తుల నిరుద్యోగిత రేటు ఆరేళ్ల కనిష్ట స్థాయిలో 3.2 శాతంగా నమోదయ్యింది. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్‌ఎస్‌ఎస్‌ఒ) విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2022-23 వార్షిక నివేదిక ఈ విషయాన్ని తెలిపింది. ఎన్‌ఎస్‌ఎస్‌ఒ విడుదల చేసిన ఆరవ సర్వే నివేదిక ఇది. సర్వేకు ముందు 365 రోజుల కాలాన్ని 'నిరుద్యోగ రేటు'కు ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని నివేదిక వివరించింది. నివేదికలో ముఖ్యాంశాలు చూస్తే ఒక్క గ్రామీణ ప్రాంతాన్ని తీసుకుంటే, 2017-18లో 5.3 శాతం ఉన్న నిరుద్యోగితా రేటు 2022-23లో 2.4శాతానికి దిగివచ్చింది. పట్టణ ప్రాంతాల్లో ఈ రేటు 7.7 శాతం నుంచి 5.4 శాతానికి తగ్గింది. పురుషుల విషయంలో ఇదే కాలంలో నిరుద్యోగితా రేటు 6.1 శాతం నుంచి 3.3 శాతానికి దిగివస్తే, మహిళల విషయంలో 5.6 శాతం నుంచి 2.9శాతానికి తగ్గింది.



## లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఇజ్రాయెల్ యుద్ధ భయాలనే మంగళవారమే వీడిన సూచీలు బుధవారం ఆ ధోరణిని కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 393.69 పాయింట్లు పెరిగి 66,473.05 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 121.50 పాయింట్లు పెరిగి 19,811.35 పాయింట్ల వద్ద నిలిచింది. విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌యుఎల్, నెస్లే ఇండియా, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎస్‌బిఐ, టిసిఎస్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## వివో మొబైల్స్‌కు ఇడి షాక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** అక్రమాస్తులు,మనీ లాండరింగ్ వంటి తీవ్ర ఆర్థిక నేరాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరి అవలంభిస్తోంది. ముఖ్యంగా చైనాతో ఏర్పడిన ప్రతిష్ఠంభన నేపథ్యంలో చైనా దేశానికి సంబంధం ఉన్న ఏ సంస్థనూ వదలడం లేదు. మనీలాండరింగ్ ఆరోపణలపై చైనాకు చెందిన తయారీదారు వివో మొబైల్స్‌పై విచారణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా వివో ఇండియాకు చెందిన నలుగురు ఎగ్జిక్యూటివ్స్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్టు చేసింది. వారిలో ఒక చైనా సిటిజన్ కూడా ఉన్నారు. లావా ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు హారి ఓం రాయ్ కూడా ఇడి చర్యల్లో భాగంగా అరెస్టు అయ్యారు. అయితే ఆయన ప్రమేయంపై వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. గ్రాండ్ ప్రాస్పెక్ట్ ఇంటర్నేషనల్ కమ్యూనికేషన్స్ (జిపిఐసిపిఎల్) సహా ఇండియాలోని వివో మొబైల్స్‌కు చెందిన 23 అనుబంధ కంపెనీలపై గతేడాది దాడులు నిర్వహించిన అనంతరం ఇప్పుడు అరెస్టులకు ఈడీ అధికారులు తెర తీశారు.




జిపిఐసిపిఎల్ మోసం మరియు నేరపూరిత కుట్రకు పాల్పడిందని ఆరోపిస్తూ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చేసిన ఫిర్యాదు మేరకు గతేడాది ఈ కేసులో ఎఫ్‌ఐఆర్ నమోదైంది. అక్రమంగా చైనాకు నిధులు బదిలీ చేయడమే లక్ష్యంగా పలు కంపెనీలను విలీనం చేశారని ఇడి ఆరోపించింది. వివో మొబైల్స్ అమ్మకాల ఆదాయంలో దాదాపు సగం 1.25 లక్షల కోట్లను చైనాకు తరలించి, ఇండియాలో పన్నులు ఎగవేసినట్లు భావిస్తున్నారు.

## 2050 నాటికి భారత్ వృద్ధి 30 లక్షల కోట్ల డాలర్లు !

**ముంబై, అక్టోబరు 11:** దేశంలో మెరుగైన వినియోగం, ఎగుమతుల ద్వారా భారత ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 30 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు చైర్మన్, మాజీ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అతాను చక్రవర్తి ఓ ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ ఈ యేడాది భారత వృద్ధిని దాదాపు 6.3 శాతంగానూ, ద్రవ్యోల్బణం 6 శాతంగా అంచనా వేసిన నేపథ్యంలో నామమాత్రపు జిడిపి 10-12 శాతం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే ధోరణిలో వృద్ధి వేగం కొనసాగితే, 2045-50 నాటికి సుమారు రూ.17.50 లక్షల తలసరి ఆదాయంతో భారత్ 30 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారగలదని బుధవారం జరిగిన కెపిఎంజి కార్యక్రమంలో చక్రవర్తి చెప్పారు. ఇటీవలే అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) సంస్థ ప్రపంచ వృద్ధిని 3 శాతానికి తగ్గించినప్పటికీ, భారత జిడిపిని 0.2 శాతం పెంచి 6.3శాతానికి చేర్చింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతికూల పరిణామాలు ఉన్నప్పటికీ దేశీయంగా బలమైన సేవా రంగ కార్యకలాపాలు భారత వృద్ధికి మద్దతిస్తున్నాయని అతాను చక్రవర్తి పేర్కొన్నారు.



## అశోక్ లేలాండ్ నుంచి 'ఈకామెట్ స్టార్ 1915' ట్రక్కు

**చెన్నై, అక్టోబరు 11:** ప్రముఖ వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ 'ఇంటర్మీడియేట్ కమర్షియల్ వెహికల్' విభాగంలో మరో కొత్త ట్రక్కును విడుదల చేసింది. 'ఈకామెట్ స్టార్ 1915' పేరిట వస్తున్న ఈ ట్రక్కు 'గ్రాస్ వెహికల్ వెయిట్' 18.49 టన్నులు. ఈ సెగ్మెంట్‌లో అత్యుత్తమ పేలోడ్ సామర్థ్యాన్ని అందించే ట్రక్కు ఇదేనని కంపెనీ తెలిపింది. మొత్తం నాలుగు లోడింగ్ కాన్ఫిగరేషన్లలో ఇది అందుబాటులో ఉంది. సుదూర ప్రయాణాలకు అనుగుణంగా దీన్ని తీర్చిదిద్దినట్లు కంపెనీ పేర్కొంది. ఈ ట్రక్కు ధరను కంపెనీ ఇంకా వెల్లడించలేదు. ఈకామెట్ సిరీస్‌లో ఇప్పటికే అశోక్ లేలాండ్ 1615, 1815, 1815ప్లస్ ట్రక్కులను విడుదల చేసింది. తాజాగా విడుదల చేసిన



ఈకామెట్ స్టార్ 1915ను ఇ-కామర్స్, పార్శిల్ డెలివరీ, తాజా ఉత్పత్తుల రవాణా, వాహన విడిభాగాలు, ఎఫ్‌ఎంసిజి వంటి వస్తువులను సరఫరా చేసేందుకు అనుగుణంగా రూపొందించినట్లు తెలిసింది. 110కెడబ్ల్యూ హెచ్4 ఇంజిన్‌తో దీన్ని తీసుకొస్తున్నట్లు కంపెనీ ప్రతినిధి సంజీవ్ కుమార్ తెలిపారు. 350 లీటర్లు, 185 లీటర్ల ట్యాంక్ కెపాసిటీతో ఈ ట్రక్కు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. ఇంధన సామర్థ్యం, వేగవంతమైన 'టర్న్ ఎరౌండ్ టైమ్', మన్నికైన టైర్లు, నిర్వహణ ఖర్చుల తగ్గింపు విషయంలో ఈ ట్రక్కు పరిశ్రమలోనే అత్యుత్తమైనదన్నారు.

## పిఎల్‌ఐ స్కీముతో రూ.2,419కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహక (పిఎల్‌ఐ) పథకం కింద టెల్కోలు రూ.2,419 కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు కేంద్ర టెలికం శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. తద్వారా 17,753 మందికి ఉపాధి కల్పించినట్లు వివరించారు. ఇది దేశీయ టెలికం పరిశ్రమ చరిత్రలో కీలక మైలురాయిని తెలిపారు. అమెరికాకు చెందిన టెలిట్ సింటెరియోన్ కోసం దేశీయ సంస్థ వివిడిఎన్ 4జి, 5జి కనెక్టివిటీ మాడ్యూల్స్, డేటా కార్డులు తయారు చేయడానికి సంబంధించిన ప్రొడక్షన్ లైన్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఈ విషయాలు వివరించారు. సంక్లిష్టమైన మెషిన్లను నిర్వహించడంలో అమ్మాయిలకు కూడా శిక్షణ లభిస్తుండడమనేది మేకిన్ ఇండియా లక్ష్య విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పిఎల్‌ఐ స్కీమ్ కింద ఎంపికైన కంపెనీల్లో వివిడిఎన్ కూడా ఒకటి. 2022 అక్టోబరులో ఈ పథకం కోసం కేంద్రం 42 కంపెనీలను షార్ట్‌లిస్ట్ చేసింది. ఆయా సంస్థలు రూ.4,115 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు, 44 వేల పైచిలుకు ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకొచ్చాయి. మేకిన్ ఇండియా నినాదాన్ని విమర్శిస్తున్న వారు టెలికం, ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ సాధిస్తున్న సామర్థ్యాల గురించి తెలుసుకునేందుకు వివిడిఎన్ ప్లాంట్లను సందర్శించాలంటూ ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్‌కు వైష్ణవ్ పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. నేడు భారత్‌లో తయారు చేస్తున్న టెలికం పరికరాలు అమెరికా, యూరప్, జపాన్ మొదలైన ప్రాంతాలకు ఎగుమతవుతున్నాయన్నారు. అత్యంత నాణ్యమైనవిగా భారతీయ ఉత్పత్తులు ఆయా దేశాల ఆమోదయోగ్యత పొందడం గర్వకారణమని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ విషయంలో భారత్‌లో అదనంగా ఎంత విలువ జతవుతున్నది ప్రశ్నార్థకమేనంటూ రాజన్ కొన్నాళ్ల క్రితం సందేహాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో వైష్ణవ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.